ఆంధ్రజ్యోతి
5 ప్రకాశం
శనివారం 11 జనవరి 2025



మార్కాపురం చెన్నకేశవాలయంలో ఉత్సవమూర్తులు

ఒంగోలులోని శ్రీగిరి ఆలయంలో బారులు తీరిన భక్తులు

ముక్కోటి ఆశలతో..

ఆలయాల్లో ఉత్తర ద్వారదర్శనం

ముక్కోటి ఏకాదశి పండుగను జిల్లావ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామునే ఆలయాల్లో ప్రత్యేక వాహనంపై ఉత్తర ద్వారంలో ఉంచిన ఉత్సవమూర్తులను భక్తులు దర్శించుకున్నారు. ఒంగోలు నగరంలోని ప్రముఖ దేవాలయాలైన స్థానిక కేశవ స్వామి పేట ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం, శ్రీగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానం, మార్కాపురంలోని చెన్నకేశవాలయంలో స్వామివార్లను దర్శించుకున్నారు.

- ఒంగోలు (కల్చరల్)



మార్కాపురం చెన్నకేశవాలయంలో బారులు తీరిన భక్తులు

జగనన్న కాలనీలు.. ఇక ఎన్టీఆర్ నగర్‌లు

- పేరు మార్చిన రాష్ట్రప్రభుత్వం
- విడుదలైన ఉత్తర్వులు


ఒంగోలు నగరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు.. పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన జగనన్న కాలనీల పేరును ప్రస్తుత కూటమి ప్రభుత్వం మార్చేసింది. పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ పేరుతో ఇక ఈ కాలనీలను పిలవనున్నారు. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ జీవో నంబర్ 1ని శుక్రవారం విడుదల చేసింది. గత ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు పేరుతో అనేక గ్రామాల్లో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసింది. ఆ కాలనీలు నిర్మించేందుకు సేకరించిన భూముల విలువలను అమాంతం పెంచేసి స్థానిక వైసీపీ నేతలు జేబులు నింపుకొన్నట్లు నాడు ఆరోపణలు వెల్లువెత్తాయి.

పూర్తికాని పక్కా గృహ నిర్మాణాలు

జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పన పేరుతో కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేశారు. ఎంతో ఆర్భాటంగా ఏర్పాటుచేసినా జిల్లాలో ఎక్కడా కాలనీల్లో పక్కా గృహాల నిర్మాణాలు పూర్తికాలేదు. ఆయా స్థలాలు నిర్మాణాలకు పనికిరాకుండా పోవటంతో లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాలేదు. దీనికితోడు వైసీపీ ప్రభుత్వం పక్కాగృహాల నిర్మాణానికి ఇస్తున్న యూనిట్ విలువ రూ.1.50లక్షలే ఉండటంతో చాలావరకు వదిలేశారు. దీంతో నేడు అనేక గ్రామాల్లో జగనన్న కాలనీలు చిల్లచెట్లతో నిండిపోయి ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరాక యూనిట్ విలువను పెంచుతామంటూ ప్రకటించింది. ఫలితంగా పేదల్లో సొంత గూడు నిర్మించుకోవాలన్న ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జగనన్న కాలనీల పేరును తొలగిస్తూ పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్‌లుగా పేరు మార్చుతూ ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లాలో 500లకుపైగా ఉన్న జగనన్న కాలనీలను ఇక ఎన్టీఆర్ నగర్‌లుగా పిలవనున్నారు.



కొత్తపట్నంలో జరిగిన రెవెన్యూ సదస్సులో అర్జీ స్వీకరిస్తున్న కలెక్టర్ అన్సారియా (ఫైల్)



జిల్లాలో భూసంబంధ సమస్యలపై నెలరోజులకుపైగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిశాయి. ప్రజలు వేలాదిగా హాజరై తమ సమస్యలపై వినతులను అందజేశారు. మొత్తంగా అర్జీలు వెల్లువెత్తాయి. ఎక్కువగా ఆర్‌వోఆర్‌కు సంబంధించినవి, సర్వే సమస్యలపై అందాయి. అయితే ప్రస్తుతం రెవెన్యూ యంత్రాంగానికి ఆ అర్జీల పరిష్కారం సవాల్‌గా కనిపిస్తోంది. ప్రభుత్వం భూసంబంధ సమస్యల పరిష్కారం ప్రధాన కర్తవ్యంగా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పరిష్కారం సవాలే!

ముగిసిన రెవెన్యూ సదస్సులు

- సత్వర చర్యలతోనే ప్రజలకు ఉపశమనం
- 945 గ్రామసభలు నిర్వహణ... వినతులు 16,806
- భూక్కులపై పదివేలకుపైనే అర్జీలు
- తర్వాత సర్వే కోసం వచ్చినవే అధికం
- భూ ఆక్రమణలపైనా 203 రాక

ఒంగోలు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గ్రామస్థాయి రెవెన్యూ సదస్సులు ముగిశాయి. 38 మండలాల్లో 945 గ్రామాలు ఉన్నాయి. గ్రామం యూనిట్‌గా రెవెన్యూ సదస్సులను యంత్రాంగం నిర్వహించింది. గతనెల 6 నుంచి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ఈనెల 9తో ముగిశాయి. చీమకుర్తి మండలంలోని ఒక గ్రామంలో గురువారం నిర్వహించారు. అలా ఈనెల 9తో సదస్సులు ముగియగా రెవెన్యూ సదస్సుల్లో అధికారులకు వివిధ అంశాలపై ప్రజల నుంచి వినతులు అందాయి.

భూహక్కులపైనే అధికం

అధికారిక సమాచారం ప్రకారం జిల్లాలోని 945 గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో 42,769 మంది ప్రజలు హాజరై 16,806 వనతులు అందజేశారు. అందులో భూహక్కులకు సంబంధించి ప్రధానంగా పాసుపుస్తకాల కోసం, పాసుపుస్తకాలలో పేర్లు సవరణ, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు, పెద్దలు మరణిస్తే ఆ భూములపై వారసులకు హక్కు కల్పన తదితర రికార్డు ఆఫ్ రైట్స్(ఆర్‌వోఆర్) సంబంధించినవి అధికంగా ఉన్నాయి. మొత్తం అధికారులకు అందిన 16,806 అర్జీలలో ఇలాంటివి 10,126 ఉన్నాయి. రెండవ స్థానంలో భూమి కొలతలకు సంబంధించిన అర్జీలు అధికంగా ఉన్నాయి.



మార్కాపురంలో అర్జీ స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్

ఇతర అంశాలపైనా అర్జీలు

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం సదస్సులు నిర్వహించినప్పటికీ పలువర్గాల ప్రజలు ఇతర అంశాలకు సంబంధించిన వినతులు కూడా అధికారులకు ఇచ్చారు. అలా 653 అర్జీలు రాగా వాటిలో రేషన్ కార్డుల కోసం 338, పింఛన్ల కోసం 150 ఉన్నాయి. కాగా ఇంత పెద్ద సంఖ్యలో వినతులు అందిన గ్రామ సదస్సుల్లో నాల్గవవంతు కూడా అధికారులు పరిష్కారం చేయలేకపోయారు. కేవలం 3,543 (21.8శాతం) మాత్రమే పరిష్కారం చేశారు. పలు గ్రామాల్లో భూ రీసర్వే లోపాలతోపాటు అత్యధిక చోట్ల భూ వివాదాలు అధికంగా ఉండటంతో రికార్డుల పరిశీలన, కోర్టు వివాదాలు, సర్వే చేయాల్సిన అవసరం వంటి కారణాలతో అధికారులు సదస్సుల్లో వాటిని పరిష్కరించలేక అర్జీదారులకు రసీదులు ఇచ్చి పంపారు.

సర్వే చేయడం లేదు

చాలా గ్రామాల్లో భూమి హద్దులు చూపాలంటూ రైతులు సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు పెట్టుకున్నా సకాలంలో సర్వే నిర్వహించని వైనం ఈ సదస్సుల్లో బయటపడింది. తమ భూమికి కొలతలు వేసి హద్దులు నిర్ధారణ కోరుతూ రెవెన్యూ సదస్సులలో అధికారులకు ప్రజల నుంచి 2,518 వినతులు రాగా జిల్లాలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీసర్వేలో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయని, తప్పులతడకలగా సర్వే చేశారని ఆరోపిస్తూ ఆ గ్రామాల్లో రీసర్వే చేసిన భూములను మళ్లీ రీసర్వే చేయాలని కోరుతూ 701 దరఖాస్తులు, ఇళ్లపట్టాలు కోరుతూ 413 రాగా, భూఆక్రమణలపై 219 అర్జీలు, అసైన్‌మెంట్ భూములకు సంబంధించి 943 అర్జీలు వచ్చాయి.

అధికారులతో కలెక్టర్ సమీక్ష

అర్జీల పరిష్కారం ఇప్పుడు రెవెన్యూ శాఖకు సవాల్‌గా మారింది. రెవెన్యూ సంబంధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం ఆయా అర్జీలపై దృష్టి సారించింది. ఇందులో మండల స్థాయిలో తహసీల్దార్లు అత్యంత కీలకం. గురువారం జిల్లాస్థాయి రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. తదనుగుణంగా యంత్రాంగం చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది.

ఏకేయూకు రూ.4.39కోట్లు

సంతనూతలపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పేర్నమిట్ట కొండపై నూతనంగా నిర్మిస్తున్న ఆంధ్రకేసరి యూనివర్సిటీకి నిధులు మంజూరయ్యాయి. ఏకేయూకు కేటాయించిన స్థలంలో 60 మంది విద్యార్థుల వసతి గృహసముదాయాన్ని నిర్మించేందుకు శుక్రవారం రూ.4.39కోట్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా మంజూరు చేయించారు. ఈ నిధులను జిల్లా ఖనిజాభివృద్ధి సంస్థ నుంచి అందజేయనున్నట్లు ఆ శాఖ అధికారి తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమోదంతో ఈ నిధుల మంజూరుకు మార్గం సుగమమైందని తెలిపారు.

ఒంగోలు గిత్త తీవీనే వేరు

- దేశ ఖ్యాతి పెంపులో దానికదే సాటి
- గుండ్లకమ్మ చెంతనే ఈ పశువుల పుట్టుక
- చదలవాడ క్షేత్రం ద్వారా జాతి వృద్ధి



7



మద్దిపాడులో మినీ గోకులాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డోలా, పక్కన కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

మినీ గోకులాల పండుగ

- ఘనంగా ప్రారంభోత్సవాలు
- మద్దిపాడులో మంత్రి డాక్టర్ స్వామి
- దోర్నాలలో మంత్రి గొట్టిపాటి హాజరు

ఒంగోలు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మినీగోకులాల (పశువుల షెడ్లు) ప్రారంభోత్సవాలు శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగాయి. వివిధ ప్రాంతాలలో కీలక ప్రజాప్రతినిధులు ఆ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పశుపోషకులకు ఊతం ఇచ్చేలా కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధుల ద్వారా మినీ గోకులాల మిగతా 6లో...



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

గిరిజనుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

చెంచు గిరిజనులతో మంత్రి గొట్టిపాటి ఆత్మీయ సమావేశం

పెద్దదోర్నాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గిరిజనుల సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మొట్ల మల్లికార్జునపురం గిరిజన గ్రామంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అధ్యక్షతన చెంచు గిరిజనులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు స్థానిక టీడీపీ నాయకులు, చెంచు గిరిజనులు వారికి ఘన స్వాగతం పలికారు. మొట్ల మల్లికార్జునపురం గ్రామంలోని శ్రీ సిద్ధి మల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి పలు గూడేల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు మిగతా 6లో...

జ్వర ప్రకాశం

- జిల్లాలో పది రోజుల్లో 4వేలకుపైగా నమోదు
- 9 డెంగ్యూ, రెండు మలేరియా కేసులు



ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాను జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. గత మూడు నెలల నుంచి తీవ్రత పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ప్రస్తుత వాతావరణం తీవ్ర మంచుతో కూడా ఉండటంతో ప్రజానీకం జలుబు, దగ్గుతోపాటు జ్వరం బారిన పడుతున్నారు. ఇంకొకవైపు డెంగ్యూ, మలేరియా కేసులు నమోదవుతున్నాయి. జిల్లాలో గడిచిన పది రోజుల వ్యవధిలో జిల్లావాప్తంగా నాలుగువేలకుపైగా కేసులు నమోదు అయ్యాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని తేడా మిగతా 6లో...



ఇస్తిమా సమ్మేళనం ఒంగోలులోని ఉత్తర బైపాస్ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో గురువారం నుంచి ప్రారంభమైన నిజాముద్దీన్ తబ్లిక్ ఇస్తిమా సమ్మేళనం రెండవ రోజైన శుక్రవారం కూడా జరిగింది. వివిధ జిల్లాల నుంచి ముస్లింలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. 6

మినీ గోకులాల పండుగ

(5వ పేజీ తరువాయి)

నిర్మాణాలు చేపట్టింది. కనిష్ఠంగా రూ.1.15 లక్షలు, గరిష్ఠంగా రూ.2.30 లక్షలు యూనిట్ విలువ ఉండగా 10శాతం లబ్ధిదారులు భరిస్తే ఉపాధి ద్వారా మిగతావి సమకూర్చుతూ వీటి నిర్మాణాలను చేపట్టారు. జిల్లాకు మొత్తం 1,050 షెడ్లు కేటాయించగా ఆయా ప్రాంతాల నుంచి వచ్చిన డిమాండ్‌తో 1,131 యూనిట్లను అధికారులు మంజూరుచేశారు. అందులో 1,040 షెడ్ల నిర్మాణాలు ప్రారంభించగా రెండు నెలల వ్యవధిలో 474 పూర్తయ్యాయి. మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. కాగాపూర్తయిన వాటిని ఈనెల 9నుంచి 12 వరకు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. తదనుగుణంగా జిల్లాలో శుక్రవారం పలుచోట్ల మినీ గోకులాలను ప్రజాప్రతినిధులు, అధికారులు ప్రారంభించారు.

27 చోట్ల ప్రారంభోత్సవాలు

సంతనూతలపాడు నియోజకవర్గంలోని మద్దిపాడులో జిల్లా మంత్రి డాక్టర్ డీఎస్‌బీవీ స్వామి ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ కుమార్, కలెక్టర్ తమీమ్ అన్సారియాలతో కలిసి ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వైపాలెం నియోజకవర్గంలోని దోర్నాలలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మినీ గోకులాన్ని ప్రారంభించారు. అక్కడి టీడీపీ ఇన్‌చార్జీ గుడూరి ఎరిక్షన్‌బాబు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ కొత్తపట్నంలో ప్రారంభించారు. దర్శి టీడీపీ ఇన్‌చార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి బసిరెడ్డిపల్లిలో ప్రారంభించారు. అలా తొలిరోజైన శుక్రవారం 27 చోట్ల ప్రారంభోత్సవాలు జరగ్గా మిగిలిన వాటిని శని, ఆదివారాల్లో ప్రారంభించనున్నారు. ఇదిలా ఉండగా సంక్రాంతి నేపథ్యంలో పశువుల షెడ్లను పండుగ వాతావరణంలా ఉండేలా పలు చోట్ల అలంకరించి కార్యక్రమం నిర్వహించారు.

గిరిజనుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

(5వ పేజీ తరువాయి)

తరలి వచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీ సమస్యలు చెప్పాలని అడిగారు. గిరిజన సంఘం సమన్వయకర్త భూమని మంతన్న మాట్లాడుతూ అనాధిగా అడవిలో నివసిస్తున్న తమకు ప్రస్తుతానికి 13 గ్రామాల్లో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారన్నారు. ఇంకా 20 గ్రామాలకు చేయాల్సి ఉందన్నారు. అంతేగాక గ్రామాలకు రోడ్లు, వ్యవసాయానికి బోర్లు, కరంటు ఏర్పాటు చేయాలని, ఇంటి నిర్మాణాలు చేపట్టాలని, జీవనోపాధులు పెంచాలని ఆయన సభ దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ 75 ఏండ్ల స్వాతంత్ర పాలనలో టీడీపీ హయాంలోనే గూడేలకు విద్యుత్తు వెలుగులు ప్రసరించాయన్నారు. అత్యంత వెనుక బడిన చెంచు గిరిజనుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఇప్పటికి విద్యుత్తు సౌకర్యం లేని 1750 గృహలను గుర్తించామని, 956 గృహాలకు సరఫరా చేసినట్లు తెలిపారు. టైగర్ రిజర్వు జోనులోని 611 గృహాలకు సోలార్ బ్యాటరీతో విత్యుత్తును ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ఉపాధి హామీ పథకంలో గిరిజనులకు పనిదినాలు కల్పించడం, వ్యవసాయానికి బోరు, మోటారు సోలార్ ద్వారా విద్యుత్తు సరఫరా చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఎటువంటి ఇబ్బందులు లేని చోట అభివృద్ధి పనులు వేగవంతం చేస్తామన్నారు. మిగిలిన ప్రాంతాలలో వన్యప్రాణులకు విఘాతం కలుగకుండా అటవీ చట్టాన్ని గౌరవిస్తూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి పనులు చేపడతామన్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో కేవీ శివప్రసాద్, డీఎఫ్‌వో, విద్యుత్తు ఎస్ఈ వెంకటేశ్వర్లు, విజిలెన్స్ సీఐ బీటీ నాయక్, తహసీల్దారు కిన్నెర శాంతి, ఎంపీడీవో నాసర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఎంఈవో మస్తాన్‌నాయక్, ఏవో జవహర్ లాల్‌నాయక్, ఆయా శాఖల అధికారులు, టీడీపీ నాయకులు బట్టు సుధాకరరెడ్డి, షేక్ మాబు, దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, చల్లా వెంకటేశ్వర్లు, మంజూర్ భాష, వై చంచయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి

రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శుక్రవారం దోర్నాల పర్యటనలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. తొలుత గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి, ఎర్రగొండపాలెం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుతో కలిసి శ్రీశైలం రోడ్డులో నిర్మించిన గోకులాన్ని ప్రారంభించారు. అనంతరం ఐనముక్కలలో సిమెంటురోడ్డుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. ఇంకా చేయాల్సింది చాలానే ఉందని అధికారులు నాయకులు సమన్వయంతో అవినీతికి తావులేకుండా అభివృద్ధిలో పాలుపంచుకోవాలన్నారు.

అల్లాహ్ బోధనలు మంచి జీవన మార్గాలు



అశేషంగా హాజరైన ముస్లింలు



ముస్లిం సూత్రాలను బోధిస్తున్న మత పెద్దలు మౌలానాలు

- మత పెద్దలు బాబా సైపుల్లా మౌలానా
- భక్తిశ్రద్ధలతో కొనసాగిన తబ్లిక్ ఇస్తిమా
- రెండవ రోజు సభలు
- భారీగా హాజరైన ముస్లింలు

ఒంగోలు(కల్చరల్), జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఖురాన్‌లో అల్లాహ్ బోధించిన సూత్రాలు మంచి జీవన విధానానికి ఉత్తమ మార్గాలని ముస్లిం మతపెద్దలు బాబా సైపుల్లా మౌలానా, ఫారుక్ మౌలానాలు చెప్పారు. స్థానిక ఉత్తర బైపాస్ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో గురువారం నుంచి ప్రారంభమైన నిజాముద్దీన్ తబ్లిక్ ఇస్తిమా సమ్మేళనం రెండవ రోజైన శుక్రవారం కూడా వారు మత బోధనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ముస్లిం ఖురాన్‌లో చెప్పిన విధంగా సత్ప్రవర్తన, దానగుణం కలిగి ఉండాలని, మత సామరస్యాన్ని పాటించాలని చెప్పారు. అల్లాహ్ బోధనలు అనుసరించి జీవించిన వారికి ఏ లోటు రాదన్నారు. ఐదేళ్ల తర్వాత తబ్లిక్ ఇస్తిమాను ఇంత భారీ స్థాయిలో నిర్వహించటం అభినందనీయమని వారు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముష్తాక్ అహమ్మద్, జనసేన జిల్లా అధ్యక్షుడు షేక్ రియాజ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా, టీడీపీ జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ రసూల్ తదితరులు పాల్గొన్నారు. ఈ సభలకు ఉమ్మడి ప్రకాశంతోపాటు నెల్లూరు జిల్లాల నుంచి భారీ సంఖ్యలో ముస్లింలు వాహనాలలో తరలి రావటంతో స్థానిక ఉత్తర బైపాస్‌లోని మంగమ్మ కళాశాల దగ్గర నుంచి కొద్ది సేపు ట్రాఫిక్ జాం అయ్యింది. పోలీసులు జోక్యం చేసుకుని క్రమబద్ధీకరించారు. నిజాముద్దీన్ తబ్లిక్ ఇస్తిమా కమిటీ నిర్వాహకులు షేక్ జిలాని, షేక్ ముక్తియార్, సయ్యద్ హమీద్, షేక్ కఫిల్ బాషా, సయ్యద్ జమీల్‌లు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



ముస్లింలు

పేదలకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

- నగరంలో 22వేల మందికి పొజిషన్ చూపించాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణ డిమాండ్



మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణ, పాల్గొన్న సీపీఐ నేతలు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు నిరుపేదలకు వెంటనే ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్.నారాయణ డిమాండ్ చేశారు. సీపీఐ, వ్యవసాయకార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట జరిగిన ధర్నాకు నగర కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూగత ఎన్నికల ప్రచారంలో సీఎం చంద్రబాబు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడుసెంట్ల చొప్పున నివేశిత స్థలాలు ఇస్తామమని హామీ ఇచ్చారన్నారు. అదేవిధంగా ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షలు ఇస్తామని చెప్పారని, ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని అర్హులైన ప్రతి పేద కుటుంబానికి స్థలం ఇవ్వడంతో పాటు పెరిగిన ధరలకు అనుగుణంగా ఇంటి నివాసానికి రూ.5లక్షలు ఇవ్వాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వహయంలో ఒంగోలు నగర పరిధిలోని అగ్రహారం, వెంగముక్కలపాలెం వద్ద 430 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 22వేల మందికి ఇంటి స్థలాల అర్హత పత్రాలను అందజేశారన్నారు. వారందరికి వెంటనే పొజిషన్ చూపించాలని కోరారు. అనర్హులపేరుతో లబ్ధిదారుల జాబితాను రద్దు చేయాలని చూస్తే ఊరుకొనేది లేదని హెచ్చరించారు. లబ్ధిదారులతో కలిసి ఆందోళనలు చేపడతామన్నారు. గత 12 ఏళ్ళుగా కార్మికనగర్‌లో, గత 18 ఏళ్ళుగా నివాసం ఉంటున్న దత్తాత్రేయ కాలనీల్లోని పేదలకు వెంటనే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని చేసి నారాయణ డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ అన్సారియాను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి ఆర్.వెంకట్రావు, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కె.వీరారెడ్డి, కరవది సుబ్బారావు, అందే నాసరయ్య, ఆర్.రామకృష్ణ, సయ్యద్‌మౌలాలి, పి.ప్రభాకర్, ఎం.విజయ, ఎస్.రావమ్మ, ఆర్.లక్ష్మి, జీవీ.రామారావు, ఎస్‌కేవై.పెదమస్తాన్, బాలిరెడ్డి, ఎస్‌డీ.సర్దార్, గద్దల రవి, శ్రీరామ శ్రీనివాసరావు, ఎంఏ.సలార్, లక్ష్మయ్య, కైలా అజయ్ పాల్గొన్నారు.

ఒంగోలు జాతి గిత్తలు దేశానికే గర్వకారణం

- రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత వెంకటేశ్వరావు
- అన్నంబొట్లవారిపాలెంలో అట్టహాసంగా ఎడ్ల బలప్రదర్శన పోటీలు ప్రారంభం



బండ మీద ఉండి పోటీలను ప్రారంభిస్తున్న ఎడ్లపల్లి వెంకటేశ్వరరావు

అన్నబొట్లవారిపాలెం(పర్చూరు), జనవరి 10(ఆంధ్రజ్యోతి) : ఒంగోలు జాతి గిత్తలు దేశానికే గర్వకారణమని రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్, పద్మశ్రీ అవార్డు గ్రహీత యడ్లపల్లి వెంకటేశ్వరావు అన్నారు. బాపట్ల జిల్లా అన్నంబొట్లవారి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా గోరంట్ల రత్తయ్య చౌదరి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 37వ జాతీయ స్థాయి ఒంగోలు జాతి గిత్తల బల ప్రదర్శన పోటీలను శుక్రవారం అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటేశ్వరావు మాట్లాడుతూ పశుపోషకులను ప్రోత్సహించాలన్న సంకల్పంతో 37 సంవత్సరాల నుంచి వ్యయప్రయాసలకోర్చి జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శన పోటీలను నిర్వహించటం అభినందనీయం అన్నారు. నిర్వాహకులు కొనకంచి సుబ్బారావు మాట్లాడుతూ 9 క్వింటాళ్ళ బండను 15 నిమిషాల వ్యవధిలో అత్యధిక దూరం లాగిన ఎడ్ల జతను విజేతగా ప్రకటిస్తామన్నారు. మొదటి బహుమతి రూ.30,116, రెండవ బహుమతి రూ.20,116, మూడవ బహుమతి రూ.18,116, నాల్గవ బహుమతి రూ.15,116, ఐదవ బహుమతి రూ.12,116 చొప్పున విజేతలకు అందజేస్తామని తెలిపారు. తొలిరోజు నాలుగు పళ్ల విభాగానికి నిర్వహించిన పోటీల్లో మొత్తం 10 జతల ఎడ్లు పాల్గొన్నాయి. తొలుత బరిలోకి దిగిన పల్నాడు జిల్లా కొండపాత గ్రామానికి చెందిన చాగంటి శ్రీనివాసరావు ఎడ్లు నిర్ణీత సమయం ముగిసే సరికి 4,034.03 అడుగులు దూరం లాగాయి. తదుపరి బరిలోకి దిగిన గుంటూరు జిల్లా, చేబ్రోలు మండలం తోటపాడుకు చెందిన రామినేని రత్తయ్య చౌదరి ఎడ్లు సమయం ముగిసే సరికి 3,900 అడుగుల దూరం లాగాయి. మూడో జతగా బరిలోకి దిగిన కడప జిల్లా చెన్నూరు గ్రామానికి చెందిన సాయి కుమార్ రెడ్డి ఎడ్ల జత నిర్ణీత సమయం ముగిసే సరికి 3,900 అడుగుల దూరం లాగి పోటీలో రెండో జతతో సమానంగా నిలిచాయి. ఫ్లడ్ లైట్‌ల మధ్య పోటీలు హోరా హోరీగా జరుగుతున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు మర్రి నాగేశ్వరరావు, కొనకంచి సుబ్బారావు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

జ్వర ప్రకాశం

(5వ పేజీ తరువాయి)


లేకుండా అన్నిచోట్ల జ్వర పీడితులు ఉంటున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే అధికారికంగా డిసెంబరు 30వతేదీ నుంచి జనవరి 8వతేదీ వరకు 4వేల ఫీవర్ కేసులు నమోదయ్యాయి. గతనెలలో 20రోజులకు పైగా తుఫాన్ ప్రభావంతో వాతావరణంలో మార్పులు రావడం, వర్షాలు పడటం వంటి కారణాలతో ప్రజలు సీజనల్ వ్యాధుల బారినపడ్డారు. ప్రస్తుతం ఆ పరిస్థితే కొనసాగుతోంది.

వాతావరణ మార్పులతోనే..

ప్రస్తుతం సాయంత్రం ఏడు గంటల నుంచి చలితోపాటు మంచు అధికంగా ఉంటుంది. పది మందిలో ఇద్దరు, ముగ్గురు వ్యాధుల బారిన పడుతున్నారు. మరోవైపు దోమల తీవ్రత కూడా వ్యాధులకు కారణమవుతోంది. పొదిలి మండలంలో మూడు, ఒంగోలు నగరంలో రెండు, ముండ్లమూరు మండలంలో రెండు డెంగ్యూ కేసులు ఇటీవల నమోదయ్యాయి. అలాగే గుడ్లూరు, మార్టూరు మండలాలకు చెందిన ఒక్కొక్కరు ఒంగోలు వచ్చి వైద్య పరీక్షలు చేయించుకోగా డెంగ్యూ అని నిర్ధారణ అయ్యింది. చీమకుర్తి, ఒంగోలులో మూడు మలేరియా కేసులు కూడా బయటపడ్డాయి. ఇలా జిల్లావ్యాప్తంగా ఏదో ఒక ప్రాంతంలో ప్రజలు జ్వరాల బారిన పడి స్థానికంగా ఉండే వైద్యశాలలో చికిత్స చేయించుకుంటున్నారు. అక్కడ తగ్గకపోవడంతో పట్టణ ప్రాంతాల్లోని కార్పొరేట్ వైద్యశాలలకు పరుగులు తీస్తున్నారు. వైద్యశాఖ లెక్కల ప్రకారమే కేసులు ఇలా ఉన్నాయంటే ఇక లెక్కల్లోకి రాని కేసులు ఎన్ని ఉంటాయో కూడా తెలియని పరిస్థితి.

సమన్వయంతో అభివృద్ధికి బాటలు వేద్దాం

- ఎమ్మెల్యే దామచర్ల



మాట్లాడుతున్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

కొత్తపట్నం, జనవరి 10(ఆంధ్రజ్యోతి): అధికా రులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచే సి అభివృద్ధికి బాటలు వేయాలని ఎమ్మెల్యే దా మచర్ల జనార్దన్ పిలుపునిచ్చారు. కొత్తపట్నంలో శుక్రవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ లంకపోతు అంజిరెడ్డి అ ధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధి గా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో పనిచేస్తున్న అధికారుల్లో అధికశా తం కొత్తగా వచ్చినవారేనని, అందువల్ల ప్రజల సమస్యలపై అవగాహన పెంచుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో తాగు నీరు, పారిశుధ్య పనులు, వీధిలైట్లు సక్రమంగా ఉండేలా చూడాలన్నారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీ సుకుపోయారు. సమావేశంలో ఎంపీడీవో శ్రీకృ ష్ణ, తహసీల్దార్ మధుసూదనరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయం పరిశీలన

కొత్తపట్నంలో ప్రకృతి వ్యవసాయం ద్వారా గ్రామస్థుడు కోమట్ల నాంచారరెడ్డి సాగుచేస్తున్న పంటలను ఎమ్మెల్యే దామచర్ల పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వికాస్‌రెడ్డి, సురేష్, ప్రవీణ్ తదితరులు సాగు పద్ధతుల గురించి ఎ మ్మెల్యేకు వివరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించారు. కా ర్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు ద్వారబా కుల శ్రీనివాసరెడ్డి, గేనం సుబ్బారావు, రామచం ద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవీఇవీ

'వ్యవసాయశాఖ' సంఘం డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ అధికారుల సంఘం డైరీని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆవిష్కరించారు. స్థానిక కలెక్టరేట్‌లోని శుక్రవారం జరిగిన కార్యక్రమంలో డైరీని ఆవిష్కరించిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయశాఖ అధికారులు రైతులకు మేలైన సూచనలు, సలహాలు సమయానికి అందిస్తున్నారని అభినందించారు. కార్యక్రమంలో డీఏవో ఎన్.శ్రీనివాసరావు, డీడీఏ సుబ్రమణ్యేశ్వరరావు, అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కేఎన్.గోపీచంద్, కార్యదర్శి బి.శ్రీనివాసనాయక్, రాష్ట్ర కార్యనిర్వాహక సెక్రటరీ జి.కిషోర్‌బాబు, జాయింట్ సెక్రటరీ హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గణతంత్ర వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- కలెక్టర్ అన్సారియా ఆదేశం

ఒంగోలు కలెక్టరేట్, జనవరి10(ఆంధ్రజ్యోతి): గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఎలాంటి లోపాలు లేకుండా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని కలెక్టరేట్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం స్థానిక ప్రకాశంభవన్‌లో పలు శాఖల ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. శాఖల వారీగా బాధ్యతలను కేటాయించి తగుసూచనలు తెలిపారు. వీఐపీలకు ఆహ్వానం, ప్రోటోకాల్ నిర్వహించడంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని చెప్పారు. వివిధ పథకాలు, జిల్లా అమలు చేస్తున్న కార్యకలాపాలను తెలిపేలా శకటాలను ఏర్పాటు చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలకు ఎంపిక చేసే విద్యార్థులను, ప్రశంసాపత్రాలకు ఉత్తమ ఉద్యోగుల ఎంపికను ఈనెల 20వ తేదీనాటికి పూర్తిచేయాలన్నారు. మారుమూలప్రాంతాల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులకు సైతం గణతంత్ర వేడుకలకు ప్రదర్శన ఇచ్చే అవకాశం కల్పించాల్సి ఉంటుందన్నారు. వేడుకల ప్రారంభానికి ముందే విద్యార్థులను ప్రాంగణంలోకి తరలించే ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకలకు వచ్చిన అతిథులకు వీక్షకులకు స్నాక్స్, తాగునీరు, ఇతర సౌకర్యాల కల్పనలో అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో జేసీ గోపాలక్రిష్ణ, ఏఎస్పీ అశోక్‌బాబు, డీఆర్వో చినఓబులేసు, ఆర్డీవో లక్ష్మీప్రసన్న పాల్గొన్నారు.

'సహకార' ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



ధర్నా చేస్తున్న సహకార శాఖ ఉద్యోగులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పనిచేస్తున్న సహకారశాఖ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని పలువురు డిమాండ్ చేశారు. రాష్ట్ర సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులోని పీడీసీసీ బ్యాంకు వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెంట్యాల హనుమంతరావు, గౌరవాధ్యక్షుడు కాలం సుబ్బారావు, జిల్లా ప్రధానకార్యదర్శి గంగిరెడ్డి మల్లికార్జున, ఆర్‌సీ ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి అయ్యపరెడ్డి మాట్లాడారు. జీవో నెంబరు 36ప్రకారం వేతన సవరణ వెంటనే చేపట్టాలని, ఉద్యోగుల వయోపరిమితిని 62ఏళ్ళకు పెంచాలన్నారు. 2019 తర్వాత నియమించిన ఉద్యోగులను కొనసాగించడంతో పాటు వారికి మెడికల్ ఇన్సూరెన్స్‌ను వర్తింపజేయాలని కోరారు. గ్రాడ్యుటీ చట్ట ప్రకారం పెంచడంతో పాటు కంప్యూటరీకరణలో ఇబ్బందులు, పని వత్తిడిని తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆంజనేయులు, ఆర్.శంకర్, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కానిస్టేబుళ్ల దేహదారుఢ్య పరీక్షలు

రాత పరీక్షకు 2,174 మంది అర్హత

ఒంగోలు క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కానిస్టేబుళ్ల దేహదారుఢ్య పరీక్షలు శుక్రవారంతో ముగిశాయని ఎస్పీ ఏఆర్ దామోదర్ చెప్పారు. గత నెల 30న ప్రారంభమైన పరీక్షలు 10వ తేదీతో ముగిశాయన్నారు. దేహధారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగాయని చెప్పారు. మొత్తం ఈ పరీక్షలకు 5,345 మంది హాజరు కావాల్సి ఉండగా 3,256 మంది హాజరయ్యారన్నారు. వీరిలో 2,174 మంది రాత పరీక్షకు ఎంపిక అయినట్లు చెప్పారు. చివరి రోజు జరిగిన ఎంపిక ప్రక్రియలో 430 మంది హాజరు కాగా 226 మంది రాత పరీక్షకు ఎంపికయ్యారన్నారు. దేహధారుఢ్య పరీక్షలు ప్రశాంతంగా జరిగేందుకు కృషి చేసిన పోలీసు అధికారులు, అన్ని విభాగాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

యాదవసత్రం నూతన కమిటీ ఎన్నిక




నూతన అధ్యక్షుడిని సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

కొనకనమిట్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : వెలిగొండ వెంకటేశ్వర స్వామి సన్నిదిలో ఏర్పాటైన యాదవల అన్నదాన సత్రం నూతన కమిటీ ఎన్నిక శుక్రవారం నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పిన్నిక హరికుమార్ ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్రం అభివృద్ధికి తన కుటుంబంతో పాటు ఈ ప్రాంత వాసుల మద్దతుతో కృషి చేస్తానన్నారు. సత్రం అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించిన తరువాత మొట్టమొదటిగా కమిటీ సభ్యులతో చర్చించి వైకుంఠ ఏకాదశి పండుగను అత్యంత వైభవంగా నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా గంగిరెద్దుల ప్రదర్శన, పొట్టేళ్ల ప్రదర్శన, కోలాటం వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. అనంతరం నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన హరికుమార్‌కు జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి పిన్నిక లక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.

గిరిజన మహిళలు ఆర్థికాభివృద్ధి చెందాలి

- ఐటీడీఏ పీవో శివప్రసాద్



పెద్దదోర్నాల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ప్రోత్సాహన్ని వినియోగించుకుని గిరిజనులు ఆర్థికాభివృద్ధి చెందాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కేవీ.శివప్రసాద్ అన్నారు. స్థానిక ఐటీడీఏ ఉపకేంద్రంలో ఐటీడీఏ, వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ఐటీడీఏ పీవో శివప్రసాద్ శుక్రవారం పరిశీలించారు. ఈ తరగతుల్లో పాలగడ్డలను సేకరించి షర్బత్‌ను తయారుచేయడం, తదనంతరం మార్కెటింగు చేయడంపై శిక్షణ ఇస్తున్నారు. తరగతులను పరిశీలించిన పీవో శివ ప్రసాద్ మాట్లాడుతూ షర్బత్ తయారీలో మెళకువలు తెలుసుకుని నాణ్యతను పాటించాలన్నారు. ఎక్కువ మొత్తంలో అమ్మకాలు చేపట్టాలని తద్వారా జీవనోపాధులు పెంపొందించు కోవాలన్నారు.ఈకార్యక్రమంలో ఐకేపీ ఏపీడీ కేజీ నాయక్, కోఆర్డినేటర్ మోహన్‌రావు పాల్గొన్నారు.

ఒంగోలు గిత్త లీవీనే వేరు!





పశు ఉత్పత్తి క్షేత్రంలోని ఆవులు

- సత్తా చాటడంలో మేటి
- దేశ ఖ్యాతిని పెంచడంలో దానికదే సాటి
- గుండ్లకమ్మ చెంతనే ఈ జాతి పశువుల పుట్టుక
- చదలవాడ క్షేత్రం ద్వారా జాతి వృద్ధి

నాగులుప్పలపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు జాతి పశువులకు దేశంలోనే కాదు విదేశాల్లోనూ ప్రత్యేక గుర్తింపు ఉంది. అనేక రకాల జాతులున్నా ఒంగోలు జాతి సంతతికి ఉన్న ప్రాధాన్యత ఎనలేనిది. ఈ జాతి ఆవులు మంచి పాలసార కలిగి ఉంటాయి. ఇక కోడెలు (గిత్తలు) దుక్కిదున్నడంలో, బరువైన బండలాగడంలో ఎదురుండదు. వీటికి శరీరసౌష్టవం, మురిపించే అందచందాలు, రాజసం, ఠీవి, పౌరుషం ప్రత్యేక ఆకర్షణలు. ఈ జాతి పశువులు భారతదేశానికే కీర్తి ప్రతిష్ఠలను తీసుకొచ్చాయనడంలో సందేహం లేదు. బ్రెజిల్ దేశంలో ఆ జాతి ఆవుతో ఒంగోలు జాతి కోడె సంపర్కం చెంది జన్మించిన ఒంగోలు జాతి ఆవు రూ.30 లక్షలు పలికిందంటే వాటిని ఘనత ఏపాటిదో తేటతెల్లమవుతోంది.

చదలవాడ క్షేత్రంలో పరిరక్షణ

ఒంగోలు జాతి పశుసంపదను పరిరక్షించేందుకు నాగులుప్పలపాడు మండలంలోని చదలవాడ పశుఉత్పత్తి క్షేత్రం ఎంతగానో దోహదపడుతోంది. 1980 కాలంలో జిల్లాలోని రామతీర్థం వద్ద పశుక్షేత్రం ఉండగా అక్కడ గ్రానైట్ పరిశ్రమలు వృద్ధి చెందడంతో వేరొక ప్రాంతానికి తరలించాలని ప్రభుత్వం యోచించింది. ఆ మేరకు చదలవాడలో 200 ఎకరాలలో పశుక్షేత్రం ఏర్పాటు చేశారు.

సంరక్షణ చర్యలు

పశు క్షేత్రంలో ప్రస్తుతం 330 పశువులున్నాయి. పాడి ఆవులు 85, చూడివి 53, పెయ్యలు 40, కోడె దూడలు 10, పాలదూడలు 140 ఉన్నాయి. కేటగిరీల వారీగా షెడ్లు ఏర్పాటు చేశారు. వాటి ఆలనాపాలనా చూసేందుకు ఆపాస్కో ద్వారా 18 మంది, టైంస్కేల్ పనివారు 11 మంది పనిచేస్తుంటారు. క్షేత్రంలోని ఏ బ్లాక్‌లో 40 ఎకరాల్లో బహువార్షిక గడ్డిని సాగు చేసి అందిస్తుంటారు. బీ బ్లాక్‌లో సుమారు 100 ఎకరాల్లో జొన్న సాగు చేసి అందిస్తుంటారు. ఏటా టెండర్లు పిలిచి 100 టన్నుల ఎండుగడ్డిని దిగుమతి చేసుకుంటారు. అలాగే మార్క్‌ఫెడ్ ద్వారా దాణా తెప్పిస్తారు.

నిరంతరం వైద్యుల పర్యవేక్షణ

క్షేత్రంలోనే ఉన్న పశు వైద్యశాలలో నలుగురు వైద్యులు, ఇద్దరు సిబ్బంది నిరంతరం పశువులను పర్యవేక్షిస్తుంటారు. ఏటా విజయవాడకు చెందిన వీబీఆర్ ఇనిస్టిట్యూట్ వైద్యులు ఇక్కడి పశువుల రక్తనమూనాలను సేకరించి టీబీ జేడీ, తెప్లస్వార, బ్రూసెల్లా లాంటి వ్యాధులకు గురికాకుండా పర్యవేక్షణ. ప్రతి మంగళవారం పలు పరీక్షలు చేస్తారు. సరోగసి విధానం ద్వారా ఒంగోలు జాతి పశుసంతతి వృద్ధి చేస్తుండడం ఇక్కడ ప్రత్యేకత. ఈ విధానం ద్వారాగిరి, సాహివా జాతి పశువులను ఉత్పత్తి చేస్తుంటారు. గిరి జాతి మగ దూడలను నంద్యాలకు తరలిస్తారు.

గుండ్లకమ్మ చెంత జననం

ఒంగోలు జాతి పశుసంతతి గుండ్లకమ్మ పరివాహక ప్రాంతంలోనే వృద్ధి చెందినట్లు చారిత్రక ఆధారాలున్నాయి. కరవది, ఉలిచి ప్రాంతాలలో ప్రవహిస్తున్న గుండ్లకమ్మ నది చెంతనే వృద్ధి చెంది దేశీయ సంపదగా ఉన్నాయి. నాటి నుంచి వ్యవసాయ పనులకు చేదోడువాదోడుగా, కష్టతరమైన దుక్కి దున్నడంలో ఈ జాతి పశువులు ప్రత్యేకతను చాటుకొన్నాయి.

విశిష్టత...

ఒంగోలు జాతి పశువులు బలిష్ఠంగా ఉంటాయి. ఆకారం, కొమ్ములలో విలక్షణంగా ఉండి చూడగానే మనస్సును కట్టిపడేస్తాయి. మచ్చిక అయ్యే గుణం, విశాలమైన కాళ్లు, చిన్నమొహం, వెడల్పాటి నుదురు, పెద్ద చెవులు, గంగడోలు కలిగి ఉంటాయి. మరో ప్రత్యేకత ఏంటంటే వాటి మూపురం నడిచేటప్పుడు రెండువైపులా వయ్యారంగా ఒరిగిపోవడం పశుప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఇతర జాతి పశువుల కంటే 1500 నుంచి 2000 పౌండ్ల బరువును అవలీలగా లాగుతాయి ఈ జాతి ఆవులు రోజుకు 20 లీటర్లకు పైగా పాలు ఇస్తాయి. ఈతకు ఈతకు మధ్య సుమారు 3వేల లీటర్ల పాలు ఇస్తాయి. 1863లో మొదటిసారి ఒంగోలు జాతి పశువులు బ్రెజిల్ దేశానికి ఎగుమతి అయ్యాయి. అనంతరం అనేక దేశాలు సైతం దిగుమతి చేసుకొన్నాయి.



గడ్డికోత యంత్రాలు

ఒంగోలు జాతిని భావితరాలకు తెలియజేయాలి

బి.రవి కుమార్, డిప్యూటీ డైరెక్టర్, చదలవాడ పశుక్షేత్రం



ఒంగోలు జాతి పశువులను భావితరాలకు తెలిపేలా కృషి చేస్తున్నాం. ఈ జాతి అంతరించకుండా కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. క్షేత్రం మరింతగా అభివృద్ధి చెందడానికి నిధుల కొరత ఉంది. కేవలం ప్రభుత్వంపైనే ఆధారపడకుండా ఒంగోలు జాతి పశువులపై మక్కువ చూపించి సంరక్షించుకొనేందుకు పశుపోషకులు స్వచ్ఛందంగా ముందుకు రావాలి.

పాడి రైతులకు అండగా ప్రభుత్వం

- మంత్రి డాక్టర్ స్వామి

మద్దిపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పాడి రైతులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. మద్దిపాడు గ్రామంలో మద్దా శివరామకృష్ణ, మద్దా ఆంజనేయులు నిర్మించుకున్న మినీ గోకులం షెడ్లను శుక్రవారం మంత్రి స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఎమ్మెల్యేయ బీఎన్.విజయ్‌కుమార్ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పల్లె పండుగ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి హామీ నిధుల ద్వారా రోడ్లు, కాలువలు, చెక్‌డ్యాంలు, పశువుల షెడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. జిల్లాకు 11,031 షెడ్లు మంజూరయ్యాయని, అందులో 10,041 షెడ్లు ప్రారంభించినట్లు చెప్పారు. అవసరమైన వారికి మినీ గోకులం షెడ్లు మంజూరు చేస్తామని ప్రకటించారు. రెండు పశువులు ఉన్నవారి రూ.115 లక్షలు, నాలుగు పశువులు ఉంటే రూ.1.85 లక్షలు, ఆరు పశువులు ఉన్నవారికి రూ.2.30 లక్షల విలువైన మినీ గోకులం షెడ్లను 90 శాతం రాయితీతో అందజేస్తామని మంత్రి తెలిపారు. గొర్రెల సంఖ్య మేరకు పెంపకం దారులకు 70 శాతం సబ్సిడీతో గోకులం షెడ్లను మంజూరు చేస్తామన్నారు. 10,11,12 తేదీల్లో ప్రజాప్రతినిధుల సమక్షంలో రాష్ట్రవ్యాప్తంగా మినీ గోకులాల ప్రారంభోత్సవం చేపడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ మినీ గోకులం షెడ్లపై స్పష్టమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ట్రాక్టర్లు, కార్లు అందించేలా చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు. అనంతరం టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు, సీనియర్ నాయకులు ఉప్పుగుండూరి నాగేశ్వరరావు పలు సమస్యలపై మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి బేబీరాణి, పీడీ జోసఫ్‌కుమార్, డీపీవో వెంకటనాయుడు, జిల్లా సంక్షేమశాఖ అధికారి లక్ష్మణ్‌నాయక్, తహసీల్దార్ సృజన్ కుమార్, గోరంట్ల చిరంజీవి, ముల్పూరి మురళి, మండవ గోపీనాథ్, దేవబత్తిన ప్రసాద్, ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గాభవాని, డాక్టర్ తిరుమలరెడ్డి, శుద్ధపల్లి అనిల్ పాల్గొన్నారు.



గోకులం షెడ్డు ప్రారంభిస్తున్న మంత్రి స్వామి, ఎమ్మెల్యే విజయ్‌కుమార్, కలెక్టర్ అన్సారియా

విద్యార్థినులను వేధించిన కీచక ప్రిన్సిపాల్ అరెస్టు

వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ శ్రీకాంత్‌బాబు

ఒంగోలు క్రైం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థినులను కంటికి రెప్పలా కాపాడాల్సిన కళాశాల ప్రిన్సిపలే లైంగిక వేధింపులకు గురిచేశాడు. ఒంటరిగా కనిపించిన విద్యార్థినులను తన గదిలోకి పిలిచి "నువ్వు అంటే నాకిష్టం.. పర్సనల్‌గా నా వద్దకు వస్తే ఇంటర్నల్ మార్కులు ఎక్కువ వేస్తా..' అంటూ ప్రలోభపెట్టేవాడు. ఎవరైనా ఇదేమిటి అని ఎదురు ప్రశ్నిస్తే 'మీ సబ్జెక్టులో ఫెయిల్ చేయిస్తా'నంటూ భయపెడతాడు. ద్వందార్థాలతో మాట్లాడుతూ లైంగికంగా వేధింపులకు గురిచేస్తున్నాడు. ఆ వేధింపులను తట్టుకోలేని విద్యార్థినులు మద్దిపాడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కీచక ప్రిన్సిపాల్ భాగోతం బట్టబయలైంది. ఈ మేరకు నాగులుప్పలపాడు మండలం మద్దిరాలపాడుకు చెందిన స్వర్ణ రాజశేఖర్‌ను అరెస్టు చేసినట్లు ఒంగోలు రూరల్ సీఐ ఎన్.శ్రీకాంత్‌బాబు శుక్రవారం తెలిపారు. మద్దిపాడు మండలంలో ఉన్న ఓ ఫార్మసీ కళాశాలలో స్వర్ణ రాజశేఖర్ ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా వ్యవహరిస్తున్నాడు. విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నట్లు మద్దిపాడు పోలీసులకు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసి విచారించాలన్నారు. దీంతో కళాశాలలో విచారణ చేసిన అనంతరం రాజశేఖర్‌ను అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరచగా న్యాయాధికారి బెయిల్ ఇచ్చారని తెలిపారు.

కొత్త కళాశాలల ఏర్పాటుకు దరఖాస్తు చేసుకోవాలి : ఆర్ఐవో

ఒంగోలు విద్య, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్తగా జూనియర్ కళాశాలల ఏర్పాటు చేయాలనుకునే ప్రైవేటు యాజమాన్యాలు ఈనెల 31లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు సమర్పించాలని ఆర్ఐవో ఎ.సైమన్‌విక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని తాళ్ళూరు, కొత్తపట్నం, పుల్లలచెరువు, వెలిగండ్ల, కురిచేడు మండలాల్లో మాత్రమే కొత్త కళాశాలల ఏర్పాటుకు అనుమతిస్తారన్నారు. 2025-26 విద్యాసంవత్సరానికి ప్రస్తుతం నడుపుతున్న ప్రైవేటు జూనియర్ కళాశాలల ఆఫిలియేషన్, అదనపు సెక్షన్లు, అదనపు కోర్సులు, కళాశాలల షిఫ్టింగ్, మేనేజ్‌మెంట్ మార్పు, కోర్సుల కన్వర్షన్, మూతపడిన కళాశాలలు పునః ప్రారంభించేందుకు ఆన్‌లైన్‌లో ఫిబ్రవరి 28లోపు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు.

చోరీకి గురైన ట్రాక్టరు స్వాధీనం

కొండపి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గడచిన ఏడాది డిసెంబరు 1వ తేదీన కొండపిలోని చోరీకి గురైన ట్రాక్టర్‌ను కొండపి పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కందుకూరు కోర్టుకు శుక్రవారం అప్పగించారు. కొండపి ఎస్సై ప్రేమ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు గడచిన ఏడాది డిసెంబరు 1వ తేదీన కొండపిలోని కామేపల్లి రోడ్డులోని గుమ్మళ్ల రాంబాబు తన ఇంటికి సమీపంలో ట్రాక్టర్ ట్రక్కుతో సహా నిలిపి ఉంచారు. రాత్రి చీమకుర్తి మండలం బండ్లమూడి గ్రామానికి చెందిన సవిరిశెట్టి వెంకట్రావు ట్రాక్టరును తీసుకెళ్లి తన ఇంటి వద్ద చిల్లచెట్లలో ఉంచుకుని విక్రయించేందుకు బేరసారాలు సాగించాడు. కేసు దర్యాప్తులో భాగంగా కొండపి ఎస్సై ప్రేమ్‌కుమార్ ట్రాక్టరును గాలించారు. ఈ క్రమంలో వెంకట్రావు వద్ద ఉన్నట్లు గుర్తించి నిందితుడిని ట్రాక్టరుతో సహా అదుపులోకి తీసుకున్నారు. వెంకట్రావును కోర్టుకు శుక్రవారం అప్పగించామన్నారు. కోర్టు ఆదేశాల మేరకు తమ స్వాధీనంలో ఉన్న ట్రాక్టరును యజమానికి అప్పగిస్తామని ఎస్సై తెలిపారు.

మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

ఒంగోలు క్రైం, జనవరి10 (ఆంధ్రజ్యోతి): మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి సహ ఉద్యోగులు (2009బ్యాచ్ కానిస్టేబుళ్ళు) చేయూతనందించారు. శుక్రవారం ఒంగోలులోని ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విధి నిర్వహణలో వేముల మస్తాన్ మృతి చెందడంతో ఆయన తల్లి వీరమ్మకు ఎస్పీ ఏఆర్. దామోదర్ చేతుల మీదగా లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతు వీరయ్య కుటుంబ సభ్యులకు ప్రభుత్వ పరంగా రావాలిసన అన్ని రకాల సౌకర్యాలను వెంటనే అందేలా చర్యలు తీసుకుటామన్నారు. కార్యక్రమంలో 2009 బ్యాచ్ కానిస్టేబుళ్ల పాల్గొన్నారు

హోరాహోరీగా సాగుతున్న క్రికెట్ పోటీలు

గెలుపొందిన ఎంఆర్‌సీసీ చెన్నై, జీడీసీఏ గుంటూరు జట్లు

మేదరమెట్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రావినూతలలో జరుగుతున్న శ్రీ భ్రమర సంక్రాంతి కప్ 2025 క్రికెట్ పోటీలలో ఆటగాళ్లు అత్యుత్తమ ప్రతిభ చూపుతున్నారు. శుక్రవారం ఉదయం జీడీసీఏ లెవెన్ గుంటూరు, మస్తాన్ లెవెన్ మార్టూరు జట్ల మధ్య పోటీ జరిగింది. మస్తాన్ లెవెన్ టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన జీడీసీఏ లెవెన్ గుంటూరు జట్టు 18.2 ఓ వర్లలో 120 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన మస్తాన్ లెవెన్ మార్టూరు జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 116 పరుగులు మాత్రమే చేయగలిగింది. జీడీసీఏ లెవెన్ జట్టులోని ఆల్ రౌండర్ మహిత్ కుమార్ 47 బంతులలో 3 ఫోర్లు, 1 సిక్స్‌తో 53 పరుగులు సాధించాడు. 4 ఓవర్లు బౌల్‌చేసి 9 పరుగులు ఇచ్చి 2 వికెట్లు తిశాడు. మస్తాన్ లెవెన్ జట్టులోని బౌలర్ శేఖర్‌యాదవ్ 4 ఓవర్లు బౌల్‌చేసి 27 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తిశాడు. జీడీసీఏ లెవెన్ గుంటూరు జట్టు 4 పరుగుల తేడాతో మస్తాన్ లెవన్ మార్టూరు జట్టుపై విజయం సాధించింది.

సాయంత్రం ఎంఆర్‌సిసి లెవెన్ చెన్నై, ఎంఐఎస్ రాఖీ లెవెన్ చెన్నై జట్ల మధ్య పోటీ జరిగింది. ఎంఆర్‌సీసీ లెవెన్ చెన్నై జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకుంది. నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 154 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన ఎంఐఎస్ రాఖీ లెవెన్ చెన్నై జట్టు 14.1 ఓవర్లలో 72 పరుగులు చేసి ఆల్ అవుట్ అయింది. ఎంఆర్‌సీసీ జట్టులోని ఆల్ రౌండర్ శంకర్ గణేష్ 10 బంతులలో 1 ఫోరు, 2 సిక్స్‌లతో 20 పరుగులు సాధించాడు. 4 ఓవర్లు బౌల్‌చేసి 17 పరుగులు ఇచ్చి 4 వికెట్లు తీశాడు. అదే జట్టులోని సంజీవిని 39 బంతులలో 4 ఫోర్లు, 1 సిక్స్‌తో 40 పరుగులు సాధించాడు. ఎంఆర్‌సీసీ లెవెన్ చెన్నై జట్టు 82 పరుగులతో విజయం సాధించింది. ఈ పోటీలకు ఎంపైర్‌లుగా శ్రీనివాస్, రాజాలు, స్కోరర్‌గా సాయిరాజ్ వ్యహరించారు.

నేటి పోటీల వివరాలు

శనివారం ఉదయం ఇండియన్ బ్యాంక్ అండ్ ఆర్‌సీ చెన్నై, థండర్ బోల్ట్ లెవెన్ తిరుపతి జట్ల మధ్య పోటీ జరుగుతుంది. సాయంత్రం ఎస్‌సీ రైల్వే వి జయవాడ, ఎస్‌కెఎం సీసీ లెవెన్ చెన్నై జట్ల మధ్య పోటీ జరుగుతుందని అ సోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కారుసాల నాగేశ్వరరావు(బాబు), మోపర్తి శేషారావులు తెలిపారు.



ఎంఆర్‌సీసీ లెవెన్ చెన్నై, రాఖీ లెవెన్ చెన్నై జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీ

ఉపాధిలో డయాలసిస్ రోగులకు మస్టరు

- వెన్నూరు గ్రామసభలో వినిపించిన డీఆర్పీ
- రెండున్నర లక్షలకుపైగా నిధులు దుర్వినియోగం

కొండపి, జనవరి10 (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకంలో 2023-24 సంవత్సరంలో మండలంలోని అన్ని గ్రామాల్లో జరిగిన పనులపై సామాజిక తనిఖీ బృందాలు గ్రామాల్లో తనిఖీ చేసి ఆయా గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నాయి. అందులో భాగంగా శుక్రవారం మండలంలోని వెన్నూరు గ్రామంలో గ్రామసభ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగింది. ఈ సభలో గ్రామంలో తనిఖీ చేసిన డీఆర్పీ పి.ఓబులేసు నివేదికను గ్రామసభలో చదివి వినిపించారు. గ్రామంలో గడచిన ఏడాదిన్నర కాలంలో జరిగిన పనుల్లో గ్రామానికి చెందిన వృద్ధులు, డయాలసిస్ రోగులు, ఇతర నడవలేని మంచంలో ఉన్న వారు ఉపాధి పనుల్లో పాల్గొన్నట్లు హాజరు వేశారు. మస్టర్‌లు తీసుకెళ్లి ఆయా కూలీల ఇళ్లకు వెళ్లగా కూలీలు మంచంలో నడవలేని స్థితిలో ఉండటంతో డీఆర్పీ అవాక్కయారు. ఇదే విషయాలను నమోదు చేసుకుని గ్రామసభలో మంచంలో ఉన్నవారి ఫొటోలతో సహ ప్రదర్శించారు. దాదాపు రెండున్నర లక్షల రూపాయలకుపైగా పనికి వెళ్లని మంచంలోనే కదలలేని స్థితిలో ఉన్నవారికి క్షేత్ర సహాయకుడు, సంబంధిత బాధ్యులు హాజరు వేశారని డీఆర్పీ వివరించారు. గ్రామ సభలో ఎస్ఆర్పీ టి.వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గొర్రెపాటి సంధ్యారాణి, గ్రామ పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.



వెన్నూరు గ్రామసభలో అధికారులు

జిల్లా సబ్ జూనియర్ హాకీ జట్ల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులు

సంతనూతలపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే జిల్లా సబ్‌జూనియర్ బాల, బాలికల హాకీ జట్ల ఎంపికలు శుక్రవారం మైనంపాడు ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో నిర్వహించారు. జిల్లా కార్యదర్శి ఎ.సుందరరామిరెడ్డి ఆధ్వర్యంలో చంద్రశేఖర్, రవి, మాధవరావు, చంద్రశేఖర్, రవికుమార్‌లు పర్యవేక్షించారు. ఎంపికైన బాలుర జట్టు ఈనెల 17నుంచి 19 వరకు మదనపల్లిలో, బాలికల జట్టు ఈనెల 27 నుంచి 29వ తేదీ వరకు అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు చెప్పారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ఓబుల్, హాకీ మైనంపాడు అధ్యక్షుడు జి.కాలేషా, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి ప్రతిరోజు క్లాసిఫైడ్స్ — ప్రతి అవసరానికి వేగవంతమైన ఫలితం

HOUSE FOR SALE

కొండపి (మం), కె.ఉప్పలపాడు గ్రామంలోని 6 సెంట్లలో కన్‌స్ట్రక్షన్ జరిగిన డూప్లెక్స్ హౌస్ అమ్మబడును. Price : కోటి 10 లక్షలు, నెగోషబుల్ కలదు, సెల్: 99590 53803.
AJO-190389

మధువర్షిణి మ్యారేజెస్

మధువర్షిణి మ్యారేజెస్, గత 22 సం॥లుగా అన్ని కులముల వారికి 1వ / 2వ పెండ్లి సంబంధములు కుదుర్చుచున్న అగ్రగామి సంస్థ. సంప్ర॥ తోట రవి నాయుడు (టీచర్), అన్నవరప్పాడు, 4వ లైను, ఒంగోలు,సెల్: 9392192193.
AJO-211212

స్థలము అమ్మబడును

ఒంగోలు వెంకటేశ్వర కాలనీ, మంగమ్మ కాలేజి వద్ద, 15 గదుల స్థలము వెంటనే అమ్మబడును. (స్థలము తూర్పు ఫేస్) 24 వెడల్పు X 45 పొడవు సైట్ తూర్పు రోడ్డు 28 అ॥ వెనుక వైపు 20 అ॥ (నో బ్రోకర్స్) గది. 1.30 లక్షలు, ఫిక్స్‌డ్ ప్రైస్, సంప్ర॥ 9440140245
AJO-211188

WANTED

ప్రకాశం జిల్లాలో ప్రముఖ ఫైనాన్స్ కంపెనీ నందు కలెక్షన్ రికవరి చేయుటకు, కలెక్షన్ ఎగ్జిక్యూటీవ్స్, టెలికాలర్స్, కలెక్షన్ మేనేజర్, అకౌంటెంట్ కావలెను. Qua : 10th - డిగ్రీ, Ph: 7799111098, 6303849799
AJO-130396

PLOT FOR SALE

చీరాల - ఉడ్‌నగర్‌లో ఇండ్ల మధ్యలో తక్షణమే నిర్మాణానికి అనువైన 6 సెంట్లు ఖాళీ స్థలము మున్సిపల్ వాటర్ కనెక్షన్‌తో అమ్మకమునకు కలదు. సెల్ : 98489 11566
AJB-225579

WANTED

ఒంగోలులోని ప్రముఖ స్కూలు నందు పనిచేయుటకు ప్రిన్సిపాల్, అన్ని సబ్జెక్టులు బోధించుటకు టీచర్లు కావలెను. సంప్రదించండి. సెల్: 87121 64111
AJO-373

FLAT FOR SALE

లాయర్‌పేట రావిచెట్టు వీధిలో SBI ఎదురుగా నిర్మిస్తున్న అపార్టుమెంట్లో 2/3BHK (1 CAR Parking) అమ్మకానికి కలదు. ఫోన్: 9908859060
AJH-1365

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, బట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడీవిటి

ఆంధ్రజ్యోతి దినపత్రిక ద్వారా ఇప్పుడు మీ ఆత్మీయులకు ప్రకటనలతో మరింత చేరువకండి.

జన్మదిన శుభాకాంక్షలు | వివాహ/షష్టిపూర్తి శుభాకాంక్షలు
విదేశీయాన / స్వదేశాగమన శుభాకాంక్షలు | లీగల్ నోటీసులు బ్యాంకు ప్రకటనలు
ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు | మొదలగు అన్ని రకముల పత్రికా ప్రకటనలకు మీ ఏరియాలోని మా ప్రతినిధిని సంప్రదించండి. ప్రతి ప్రకటనపై GST 5% అదనం.

ఒంగోలు : 99854 11071, 97036 18694, 99854 11483
చీమకుర్తి : 96525 55752
చీరాల : 99859 21376
మార్కాపురం : 99859 21358
కందుకూరు : 97036 18697
కనిగిరి : 99854 11483
గిద్దలూరు : 99859 21358

ఆంధ్రజ్యోతి దినపత్రిక కొరకు సంప్ర॥ 9985411484



చెన్నకేశవస్వామిని దర్శించుకున్న ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి



శ్రీగిరిలో స్వామివారిని ఉత్తరద్వారం ద్వారా దర్శించుకుంటున్న భక్తులు



హరిహరక్షేత్రంలో స్వామివార్లను దర్శించుకున్న శిద్దా దంపతులు

భక్తిశ్రద్ధలతో ముక్కోటి

పలు దేవాలయాల్లో ఉత్తర ద్వారం ద్వారా స్వామివార్లను దర్శనం చేసుకున్న భక్తులు



కొప్పోలులో చెన్నకేశవ స్వామివారి ఊరేగింపు

ఒంగోలు(కల్చరల్), జనవరి 10(ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి పండుగను శుక్రవారం ప్రజలు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. నగరంలోని ప్రముఖ దేవాలయాలైన స్థానిక కేశవస్వామిపేట శ్రీప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానం, శ్రీగంగాపార్వతీ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం, విజయదుర్గా దేవి ఆలయం, సీతారంపురంలోని శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం, శ్రీవరాల నాగేంద్రస్వామి దేవస్థానం, అమలనాధుని వారి వీధిలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో హనుమాన్ సీతా లక్ష్మణ సమేత శ్రీరామచంద్రమూర్తి, శ్రీగిరి శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానం, కొత్తపట్నం బస్టాండ్ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానం మొదలైన పలు ఆలయాలలో భక్తులు మహాద్వారం దగ్గర స్వామివార్లను దర్శించుకున్నారు. కాగా ముక్కోటి సందర్భంగా స్థానిక కేశవస్వామిపేటలోని శ్రీప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థాన ఈవో ఆర్.శివశంకర్, అర్చకబృందం ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికి శేషవస్త్రాన్ని, తీర్థప్రసాదాలను అందజేశారు.

ఒంగోలు మండలంలో...

ఒంగోలు(రూరల్): మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. కరవది, ఉలిచి, దేవరంపాడు, బీవీ.లెం, వలేటివారిపాలెం, యరజర్ల, త్రోవగుంట, కొప్పోలు, ముక్తినూతలపాడు, పెళ్లూరు, చెరువుకొమ్ముపాలెం, వెంగముక్కపాలెం గ్రామాల్లో స్వామివార్లకు గ్రామోత్సవం నిర్వహించారు.

సంతనూతలపాడులో..



శ్రీవేంకటేశ్వరస్వామికి నమస్కరిస్తున్న భక్తులు

సంతనూతలపాడు: స్థానిక చెన్నకేశవస్వామి ఆలయం, త్రిపురాంతకస్వామి ఆలయం, శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి ఆలయాల్లో ముక్కోటి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామివార్లను దర్శించుకున్నారు.

వైభవంగా శ్రీవారి తెప్పోత్సవం

మద్దిపాడు: ముక్కోటి ఏకాదశి సందర్భంగా మద్దిపాడులోని శ్రీవేకంటేశ్వరస్వామి వారికి గ్రామంలోని చెరువులో తెప్పోత్సవం కనులపండువుగా నిర్వహించారు. తొలుత స్వామివారిని భక్తులు ఉత్తరద్వారం ద్వారా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు మద్దిపాటి వెంకటరమణ దీక్షితులు, గోపయ్యపంతులు, మారుతి నేతృత్వంలో ప్రత్యేక పూజలు చేశారు. పురగర క్షత్రియ సంఘం యువ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, సంఘ పెద్దలు ఆధ్వర్యంలో తెప్పోత్సవం జరిగింది.

నాగులుప్పలపాడు మండలంలో..

నాగులుప్పలపాడు: ముక్కోటి ఏకాదశి వేడుకలను మండలంలో ప్రజలు శుక్రవారం భక్తి శ్రద్ధలతో జరుపుకొన్నారు. చదలవాడలోని ప్రసిద్ధక్షేత్రం శ్రీరఘునాయకస్వామి దేవాలయంలో ఈవో అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో అద్దంకి కోర్టు న్యాయాధికారి సింగయ్య పాల్గొన్నారు. దేవదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ పానకాలరావు నాగులుప్పలపాడు, చదలవాడ ఆలయాలను సందర్శించి రికార్డులను పరిశీలించారు.

చీమకుర్తిలో..

చీమకుర్తి: ముక్కోటి పర్వదిన వేడుకలను చీమకుర్తిలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. స్థానిక హరిహరక్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీపద్మావతి దంపతులు ఉత్తరద్వార దర్శనం చేసుకొని విశేషపూజలు జరిపారు. వేణుగోపాలస్వామి దేవాలయం, వల్లపోతువారివీధిలో ఉన్న సీతారామస్వామి దేవాలయం, గాంధీనగర్‌లో కోదండరామస్వామి ఆలయం, రామనగర్‌లో రామాలయం తదితర ఆలయాల్లో ముక్కోటి వేడు కలు ఘనంగా జరిగాయి.

వైభవంగా ఏకాదశి వేడుకలు

సింగరాయకొండ: దక్షిణ సింహాచలంగా పేరుగాంచిన



స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



మద్దిపాడులో శ్రీవారికి తెప్పోత్సవం

మండలంలోని పాతసింగరాయకొండ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలను వైభవంగా నిర్వహించారు. దేవస్థానంలో మూలవిరాట్ వరాహ లక్ష్మీనరసింహస్వామి, ఉభయ దేవేరులైన శ్రీదేవి, భూదేవి, యోగానంద వరాహ లక్ష్మీనరసింహస్వామి, స్వయంభు ఆంజనేయుడిని ప్రత్యేకమైన పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అనంతరం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని ద్వార దర్శనం చేసుకున్నారు.

మల్లికార్జునస్వామి గ్రామోత్సవం

కొండపి: కె.ఉప్పలపాడు గ్రామంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామి గ్రామోత్సవ కార్యక్రమాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కొండపిలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం, శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, సంతాన గోపాలస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వారాలు ఏర్పాటు చేయగా భక్తులు దర్శించుకున్నారు.

ఆలయాల్లో పూజలు

టంగుటూరు: ముక్కోటి సందర్భంగా మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక విష్ణాలయంలో శివునికి పూజలు చేశారు. ఇక్కడ గుడి నిర్మాణమే ఉత్తర ద్వార దర్శనానికి అనుకూలంగా ఉంది. పోలేరమ్మ, గంగమ్మ గుడుల్లో భక్తులు అధికంగా హాజరై పూజలు చేశారు.

నిషేధిత జాబితాలో ఉన్న భూములు
రైతులకు చెందేలా చర్యలు : బీఎన్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): నిషేధిత జాబితాలో అన్యాయంగా ఉన్న భూములు రైతులకు చెందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కొలచనకోటలో జరిగిన గ్రామసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో రీసర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, నిషిద్ధ జాబితాలో ఉన్న వివాదాస్పద భూములపై ప్రభుత్వ న్యాయపరమైన సలహాలు తీసుకుని సంబంధిత రైతులకు అన్ని విధాల న్యాయం జరిగేలా చూడాలని చెప్పారు. వైసీపీ హయాంలో భూ యజమానులను ఇబ్బంది పెట్టి జగన్ బొమ్మలతో హద్దురాళ్లు వేశారని, వాటిని నిషిద్ధ జాబితాలో చేర్చారని ఆయన చెప్పారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఎంపిక చేసిన గ్రామంలో భూములు రీ సర్వే చేస్తారనాన్నరు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గాభవాని, క్లస్టర్ ఇన్‌చార్జి దేవబత్తిన ప్రసాద్, తహసీల్దార్ సృజనకుమార్, ఆర్ఐ రమణయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు రమణారావు, మోపర్తి లాల్‌బహదూర్ పాల్గొన్నారు.

దేవస్థాన విశ్రాంత భవనం ప్రారంభం

మల్లవరంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కుమార్ శుక్రవారం ప్రారంభించారు. ముక్కోటి ఏకాదశి రోజున ప్రారంభించటం ఆనందంగా ఉందన్నారు. అనంతరం స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండవ జయంత్‌బాబు, మార్నేని రాఘవరావు, వరహాలచౌదరి, వడ్డంపూడి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వీరాంజనేయులు, మార్నేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధ మహోత్సవం

ఒంగోలు(కల్చరల్), జనవరి 10(ఆంధ్రజ్యోతి): హజరత్ సయ్యద్ గొరె మస్తాన్ ఆవులియా 46వ గంధ మహోత్సవం శుక్రవారం రాత్రి ఒంగోలులోని మస్తాన్ దర్గా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హాజరయ్యారు. స్థానిక గోపాల్‌నగరం 1వ లైనులోని పూరిమిట్ల కృష్ణ ఇంటి నుంచి పూల పల్లకి మీద గంధ మహోత్సవం ఊరేగింపుగా దర్గా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గంధ మహోత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు అఖండ దీపారాధన, రాత్రి 10 గంటలకు మిలాదే షరీఫ్, 12వ తేదీన 8 గంటలకు తహలీల్ ఫాతెహా కార్యక్రమాలు జరుగుతాయని నిర్వాహకుడు పూరిమిట్ల హజరత్‌బాబా తెలిపారు.

శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఒంగోలు నగరం వీఐపీ రోడ్డులోని శ్రీచైతన్య ఒలంపియాడ్ స్కూలు విద్యార్థులు ఆలిండియా స్థాయిలో నిర్వహించిన ఐఎన్‌టీఎస్ఓ పరీక్షల్లో అత్యధికంగా ప్రథమదశలో ఉత్తీర్ణత సాధించినట్లు బ్రాంచ్ ప్రిన్సిపాల్ అపర్ణ శిరీష తెలిపారు. పరీక్షకు 400 మంది హాజరుకాగా 161మంది విద్యార్థులు రెండో దశకు అర్హత సాధించినట్లు చెప్పారు. శుక్రవారం స్థానిక స్కూలులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు. కార్యక్రమంలో ఆర్ఎం వై.అనిల్‌కుమార్, సమన్వయకర్త బి.శ్రీనివాసరావు, డీన్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

నాగులుప్పలపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మట్టిగుంట సమీపంలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఈదుమూడి గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, నీటి సంఘం డైరెక్టర్ లంబు శేషాద్రి గాయపడ్డారు. శుక్రవారం ఉప్పుగుండూరు నుంచి తన మోపెడ్‌పై వస్తుంగా గేదె అడు రావడంతో వాహనం అదుపు శేషాద్రి రోడ్డుపై పడి గాయపడంతో 108 లో ఒంగోలులోని ఓ ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

గోకులం షెడ్ ప్రారంభం

సంతనూతలపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మైనంపాడులో నిర్మించిన గోకులంషెడ్‌ను శుక్రవారం ఎంపీడీవో సురేష్, టీడీపీ మండల అధ్యక్షుడు హరిబాబు ప్రారంభించారు. సర్పంచ్ రమణమ్మ, వాసంతి పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



పోటీలను ప్రారంభిస్తున్న పీడీ జోసెఫ్‌కుమార్



బహుమతులను అందజేస్తున్న మేయర్ సుజాత



క్విస్ హైస్కూలులో భోగి సందడి

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముందస్తు సంక్రాంతి సంబరాలు ఒంగోలులోని పలు ప్రభుత్వ కార్యాలయాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక డ్వామాలో ఉద్యోగులు అందమైన రంగవల్లులు వేయడంతో పాటు వివిధ ఆటల పోటీలు పీడీ జోసఫ్‌కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం పలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ వండర్‌మెన్, ఏవో రూన్సీ శంకర్, ఎఫ్ఎం సంజీవరావు, ఏపీడీ వెంకటస్వామి డీటీ ఆశాజ్యోతి, ఎఫ్ఎం సంజీవరావు, సూపరింటెండెంట్‌లు కోటేశ్వరరావు, కామేశ్వరరావు, ప్రభాకర్‌రావు, హెచ్ఆర్ మేనేజర్ ప్రశాంత్, డీబీటీ మేనేజరు నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో..

నగరపాలక సంస్థ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకటేశ్వరరావు ఉద్యోగులకు పలు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీఈ పద్మజ, మేనేజర్ శ్రీహరి, శానిటరీ సూపర్‌వైజర్ బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

క్విస్ హైస్కూలులో..

ఒంగోలు విద్య : స్థానిక క్విస్‌హైస్కూలులో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఉత్సాహంగా జరిగాయి. విద్యార్థులు సంప్రదాయ దుస్తులు ధరించి మెరిసిపోయారు. ఉపాధ్యాయులు చిన్నారులకు బోగిపళ్ళు పోసి ఆశీర్వదించారు. ప్రిన్సిపాల్ కామలేశ్వరి పాల్గొన్నారు.

రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో..

రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించినట్లు కార్యదర్శి శిద్దా హనుమంతరావు తెలిపారు. గతమూడు రోజుల నుంచి రాగ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు శిద్దా సూర్యకుమారి బహుమతులు అందజేశారు. ఇక విద్యార్థులకు కబడ్డీ, టగ్‌ఆఫ్‌వార్ పోటీలు నిర్వహించినట్లు రాగ చీఫ్ అడ్వయిజర్ శిద్దా ప్రవల్లిక తెలిపారు. కోశాధికారి శిద్దా భరత్ పోటీల్లో గెలుపొందిన వారికి సర్టిఫికెట్లు, మెమోంటోలను అందజేశారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఏవీ.భాస్కరరావు, ప్రిన్సిపాల్ కేవీ.సుబ్రహ్మణ్యం, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ రమేష్, రాగ కోఆర్డినేటర్స్ సురేఖ, స్రవంతి, శాంతి, ఫిజికల్ డైరెక్టర్లు ఎస్.హిమచంద్ర బాబు, ఎన్.సుబ్బారావు, విజయసారా పాల్గొన్నారు.

పలు సంస్థల్లో..

ఒంగోలు(కల్చరల్): స్థానిక లాయర్‌పేట శ్రీచైతన్య స్కూల్ బ్రాంచ్‌లో సంక్రాంతి సందర్భంగా ముగ్గులపోటీలు నిర్వహించారు. మహిళా టీచర్లు ఉత్సాహంగా పాల్గొని రకరకాల రంగవల్లులను తీర్చిదిద్దారు. న్యాయనిర్ణేతగా డాక్టర్ కామేపల్లి సుబ్రహ్మణ్యేశ్వరి వ్యవహరించగా, ఆర్ఐ అనిల్, కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, కోఆర్డినేటర్స్ సువర్ణ, ఉమలు బహుమతులు అందజేశారు.

- ఐద్వా, సీఐటీయూ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో కేశవరాజుకుంటలో సంక్రాంతి ఆటల పోటీలు నిర్వహించగా ఐద్వా జిల్లా కార్యదర్శి కంకణాల రమాదేవి, సీఐటీయూ నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, భావన్నారాయణ, సరస్వతి, విజయలక్ష్మి, రాజేశ్వరి పాల్గొన్నారు.

- స్థానిక అంబేద్కర్‌భవన్‌లో ఎంఎస్.మెలోడీస్, శ్రావ్య సప్తస్వరాలు ఆధ్వర్యంలో ఒంగోలు కల్చరల్ మీడియా అసోసియేషన్ సహకారంతో ముందస్తు సంక్రాంతి సంబరాలు జరిగాయి. నిర్వాహకురాలిగా ప్రముఖ గాయని పి.శ్రావ్య వ్యవహరించారు. వివిధ ప్రాంతాలకు చెందిన మహిళా గాయకులు చేసిన ర్యాంప్‌వాక్, నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రోజాలక్ష్మి, సంగీత, సుహాసిని, భాగ్యలక్ష్మి, సునీత, నాగశ్రీ, ఉషారాణి, బషీరున్నీసా, మోహనలక్ష్మి, శైలాకుమారి, కనకరత్నం పాల్గొన్నారు.

పాట్లూరులో..

కొండపి: మండలంలోని పెట్లూరు సహజానంద స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీల్లో పాల్గొన్న బాలికలకు ప్రిన్సిపాల్ ప్రోత్సాహక బహుమతులు అందించారు. విజేతలకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు స్కూల్ కరస్పాండెంట్ అడ్డాల శ్రీనివాసరావు అందజేశారు.

గొర్రెలకు తక్షణమే టీకాలు వేయించాలి

గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తిరుపతిరావు



జీవాలను పరిశీలిస్తున్న తిరుపతిరావు

ఒంగోలు(రూరల్), జనవరి10(ఆంధ్రజ్యోతి): గొర్రెలకు వచ్చే బొబ్బవ్యాధి నివారణకు తక్షణమే టీకాలు వేయించాలని ఏపీ గొర్రెలు, మేకలు పెంపకందారుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి తోట తిరుపతిరావు కోరారు. ఒంగోలు మండలం కరవది గ్రామంలో శుక్రవారం గొర్రెలకు వచ్చిన బొబ్బవ్యాధిని సంఘ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా తిరుపతిరావు మాట్లాడుతూ జిల్లాలోని పలుచోట్ల గొర్రెలకు బొబ్బవ్యాధి బారిన పడి జీవాలు మృతి చెందే పరిస్థితి నెలకొందన్నారు. ముఖ్యంగా ఒంగోలు, నాగులుప్పలపాడు, చీమకుర్తి తదితర మండలాలలోని ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతుందని చెప్పారు. అయితే దీని నివారణ కోసం ప్రభుత్వం టీకాలను సరఫరా చేయడం లేదన్నారు. దీంతో కాపరలుఉ తెలంగాణ రాష్ట్రం నుంచి, పశుమందుల షాపుల నుంచి టీకాలు వైల్ రూ.1200లకు కొనుగోలు చేసి టీకాలు వేయిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో యజమానులు అంత డబ్బు ఖర్చు పెట్టలేక పోతున్నారని, పాలకులు, ఉన్నతాధికారులు స్పందించి వ్యాక్సిన్ తెప్పించి బొబ్బవ్యాధిని అరికట్టేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కుమ్మరి నరసింహారావు, గంగయ్య తదితరులుపాల్గొన్నారు.

అన్న క్యాంటీన్ల తనిఖీ

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పేదల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లలో నాణ్యమైన భోజనం అందించాలని కమిషనర్ వెంకటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం నగరంలోని పలు అన్న క్యాంటీన్లను ఆయన తనిఖీ చేశారు. స్వయంగా భోజనం చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. అంతకముందు పారిశుధ్య కార్మికుల మస్టర్ పాయింట్‌లను తనిఖీ చేశారు. నగర సుందరీకరణలో భాగంగా డివైడర్ల మధ్య నాటుతున్న మొక్కలు పరిశీలించారు. సంక్రాంతి నాటికి పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

భూములను రీసర్వే చేయించుకోవాలి

ఒంగోలు(రూరల్), జనవరి10(ఆంధ్రజ్యోతి): రైతులు తమ భూముల రీసర్వేను దగ్గర ఉండి చేయించుకోవాలని తహసీల్దార్ వాసు కోరారు. శుక్రవారం ఒంగోలు మండలం యరజర్ల గ్రామంలో భూములు రీసర్వేపై గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన రీసర్వేపై అవగాహన కల్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ విష్ణువర్ధన్‌కుమార్, వీఆర్వో ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల దీక్షలు

ఒంగోలు కార్పొరేషన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ ఏపీ మునిసిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం ప్రారంభం అయ్యాయి. ఈ మేరకు స్థానిక కార్పొరేషన్ కార్యాలయం ఎదుటు చేపట్టిన దీక్షలను యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు సీహెచ్.శ్రీనివాసరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సమ్మెకాలంలో ఒప్పందాల జీవోల కోసం దీక్షలు ప్రారంభించినట్లు చెప్పారు. అప్పటి ప్రభుత్వం చర్చలు జరిపి, హెల్త్ అలవెన్స్‌లు, వేతనంతో కలిపి ఇస్తామని కేవలం రూ.21వేల వేతనం జీవో జారీ చేశారన్నారు. కార్మికుల సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో పోకల కోటేశ్వరరావు, విజయమ్మ. కొర్నెపాటి శ్రీనివాసరావు, జాలయ్య, అరుణ పాల్గొన్నారు.

వేములపాడులో ర్యాలీ

సంతనూతలపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ఎమ్.వేములపాడు గ్రామంలో శుక్రవారం తహసీల్దార్ ఆదిలక్ష్మి ఆధ్వర్యంలో ఈనెల 20న నిర్వహించే గ్రామసభ, రీసర్వేపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామస్తులు, రైతులు భూసమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలని కోరారు.

ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి



ఎస్ఈకి బొకే అందజేస్తున్న నాయకులు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గత కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నపురెడ్డి కిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. ఈమేరకు శుక్రవారం సూపరిటెండెంట్ ఇంజనీర్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్ ఎస్.అబుతలామ్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగి దివ్యజ్యోతికి ఉద్యోగోన్నతి గత నాలుగు నెలల నుంచి పెండింగ్ లో ఉందన్నారు. అదేవిధంగా ఉద్యోగుల సమస్యలు కూడా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయనను కోరారు. అంతకుముందు ఎస్ఈకి బొకే అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్, కోశాధికారి ఈదర విజయభాను, ఈదర శ్రీనివాసరావు, ఎం.ఏసురత్నం, మన్నం చెంచారావు, సుమతి, ప్రసన్నకుమారి, శ్రీనివాసులు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫార్మాసిస్టుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం అసోసియేషన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లును అసోసియేషన్ నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.రవికిరణ్, కె.రత్నాకర్‌బాబు, పి.సూర్యప్రగతి, వెంకట్రావు పాల్గొన్నారు.

నేడు పరమేశ్వరరావు సంస్మరణ సభ

ఒంగోలు విద్య, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయ ఉద్యమనేత, ఏపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శినూతలపాటి పరమేశ్వరరావు సంస్మరణ సభ శనివారం ఒంగోలులోని హర్షిణి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్నట్లు ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి.జనార్దన్‌రెడ్డి, డి.శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

క్విస్‌లో రోడ్డు భద్రతపై అవగాహన



ప్రమాణస్వీకారం చేయిస్తున్న ఆర్టీవో అమీర్‌నాయక్

ఒంగోలు విద్య, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఒంగోలులోని క్విస్ ఫార్మసీ కళాశాలలో శుక్రవారం నేషనల్ యూత్ డే వేడుకలను పురస్కరించుకొని జిల్లా నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. మార్కాపురం ఆర్టీవో అమీర్‌నాయక్ విద్యార్థులకు పలు సూచనలు ఇచ్చారు. వాహనాలు నడిపేటప్పుడు లైసెన్సుతోపాటు హెల్మెట్ ధరించి, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చెప్పారు. అనంతరం విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో క్విస్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషోర్‌బాబు, నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి కమల్‌షా, ఎన్ఎస్ఎస్ ప్రోగామ్ అధికారి ధనమూర్తి పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి డీఈవో హామీ

ఒంగోలు విద్య, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి డీఈవో కిరణ్‌కుమార్ హామీ ఇచ్చారు. గతనెల 30వ తేదీన ఏపీటీఎఫ్ జిల్లా శాఖ తరుపున డీఈవోకు వినతిపత్రం అందజేయగా వారికి శుక్రవారం డీఈవో చర్చలు జరిపారు. ఆయా సమస్యల పరిష్కారానికి ఏడీ ఉదయ్‌భాస్కర్ రాతపూర్వకంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు వి.జనార్దన్‌రెడ్డి, డి.శ్రీనివాసులు, బి.రఘుబాబు, పి.రాజశేఖరరెడ్డి, శేషారావు, హనుమంతరావు, లేవి ప్రసాద్, జె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ నాయకుడు పున్నయ్యచౌదరి



పున్నయ్యచౌదరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్నా నాయకులు

మద్దిపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): నిస్వార్థ రాజకీయ నాయకుడు మోపర్తి పున్నయ్యచౌదరి అని వైసీపీ మండలాధ్యక్షుడు మండవ అప్పారావు పేర్కొన్నారు. శుక్రవారం మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయం సమీపంలో మోపర్తి పున్నయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ 30 సంవత్సరాలు మద్దిపాడు సమితి ప్రెసిడెంట్‌గా పున్నయ్యచౌదరి నిస్వార్థ సేవలు అందించారన్నారు. సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి మాట్లాడుతూ బడుగుల జీవనోపాధి కోసం పున్నయ్యచౌదరి ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించారన్నారు. కార్యక్రమంలో మోపర్తి సందీప్, సిద్ధార్థ, డొక్కా కాసిం, గంగిశెట్టి నరసింహారావు, పర్వతరెడ్డి సూరిబాబు, గంటా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కొండపి, జనవరి10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కె.ఉప్పలపాడు సబ్‌స్టేషన్ పరిధిలోని ముప్పవరం, చోడవరం, కె.ఉప్పలపాడు, దేవిరెడ్డిపాలెం, వెన్నూరు, చినవెంకన్నపాలెం గ్రామాల పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఇన్‌చార్జి ఏఈ హర్షిష్ ఒక ప్రకటనలో తెలిపారు. కె.ఉప్పలపాడు సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతు పనుల కారణంగా సరఫరాను నిలిపి వేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

- జరుగుమల్లి మండలం నర్సింగోలు సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా దాని పరిధిలోని నర్సింగోలు, చిర్రికూరపాడు, పైడిపాడు, రామచంద్రాపురం, రెడ్డిపాలెం, కట్టుబడివారిపాలెం, కమ్మవారిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు శనివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఏర్పడుతుందని ఏఈ తెలిపారు.

గాదంశెట్టి కవిత్వానికి అవార్డు ప్రదానం



శ్రీనివాసులు, సావిత్రి దంపతులను సత్కరిస్తున్న శరత్‌చౌదరి

నాగులుప్పలపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): 'సంకల్పం నీదైతే' పుస్తకం ద్వారా అద్భుతమైన కవితా సంపుటిని రచించిన ఉప్పుగుండూరు గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు గాదంశెట్టి శ్రీనివాసులు, సావిత్రి దంపతులను శుక్రవారం ఒంగోలులోని ఎన్టీఆర్ కళాక్షేత్రంగా ఘనంగా సత్కరించారు. రోటరీ క్లబ్ ఒకేషనల్ అవార్డును క్లబ్ గవర్నర్ కె.శరత్‌చౌదరి వారికి ప్రదానం చేశారు. వారి కవితా స్ఫూర్తిని అభినందించారు.

అవీ..ఇవీ

స్వయం ఉపాధిని కల్పించుకోవాలి


మాట్లాడుతున్న కమిషనర్ నారాయణ

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం అందిస్తున్న వివిధ స్వయం ఉపాధి అవకాశాలు ఉపయోగించుకోవాలని మున్సిపల్ కమిషనర్ డీవీఎస్ నారాయణ అన్నారు. మున్సిపాలిటీలోని మెప్మా విభాగంలో సర్వీస్ ప్రొవైడర్లకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు గుర్తింపు మేళా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ నారాయణరావు మాట్లాడుతూ.., మున్సిపాలిటీలో ఎలక్ట్రీషియన్, ప్లంబింగ్, బ్యూటీషియన్, సెలూన్, కార్పెంటర్, ఫ్రిజ్ మెకానిక్, కూలర్, ఏసీ, టీవీ మెకానిక్ కోర్సులలో ప్రవేశం ఉన్న 120 మంది హాజరయ్యారు. తదుపరి నైపుణ్యం పెంపుదల కోసం దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా రన్నారు. వీరికి 3 నెలల శిక్షణ ఇచ్చి గుర్తింపు కార్డు, సర్టిఫికెట్, డ్రస్ కోడ్ ఇచ్చి హోమ్ ట్రయాంగిల్ యాప్‌లో నమోదు చేసి ఆన్‌లైన్ ద్వారా సర్వీసెస్ కోసం ఫోన్ చేసిన వారికి సర్వీస్ అందించి సర్వీస్ చార్జ్ పనిని బట్టి అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సీఎంఎం ఎలిశా, టీఎల్‌ఎఫ్, సీఓ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ


పేదలకు దుప్పట్లు అందజేస్తున్న రీడింగ్ రూమ్ సభ్యులు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 10 ఆంధ్రజ్యోతి: మార్కాపురంలోని ఎస్‌సీవీకే నిలయం రీడింగ్ రూమ్ వెల్ఫేర్ సొసైటీ సంస్థ తరఫున స్థానిక రీడింగ్ రూమ్‌లో శుక్రవారం పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీడింగ్ రూమ్ అధ్యక్షుడు డా. బాలసుబ్బారావు, కార్యదర్శి జి.సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులు ఎస్.వీరబ్రహ్మం, కోశాధికారి పి.మల్లికార్జున రావు, సహాయకార్యదర్శి ఎమ్.మోహన్‌రెడ్డి, యక్కల రమేష్, జి.వెంకటరెడ్డి, ఎమ్.కృష్ణారావు, హుస్సేన్ ఖాన్, డి.వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వడ్డే ఓబన్న జయంతిని జయప్రదం చేయండి

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య సమర యోధుడు వడ్డే ఓబన్న 218వ జయంతిని జయప్రదం చేయాలని వడ్డెర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డి.శ్రీనివాస్, డి.బాలయ్యలు పిలుపు నిచ్చారు. స్థానిక పూలసుబ్బయ్య భవన్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శనివారం స్థానిక పూల సుబ్బయ్య భవన్‌లో వడ్డె ఓబన్న జయంతి నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఎం.కృష్ణ, శ్రీనివాస్, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

బెల్లం ఊట ధ్వంసం


బెల్లంఊటను ధ్వంసం చేస్తున్న అధికారులు

గిద్దలూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లంఊటను ఎక్సైజ్ అధికారులు శుక్రవారం ధ్వంసం చేశారు. మండలంలోని బురుజుపల్లెతాండా అటవీ ప్రాంతంలో నాటుసారా తయారు చేస్తున్నట్లు సమాచారం రావడంతో ఎక్సైజ్ సీఐ ఎన్.జయరావ్ ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేయగా అక్కడ నాటుసారా తయారీకి ఉపయోగించే 100 లీటర్ల బెల్లంఊట కనిపించడంతో దానిని ధ్వంసం చేశారు. నాటుసారా తయారు చేసినా, అమ్మినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

కోతుల పట్టివేత



అడవికి తరలిస్తున్న కోతులు

గిద్దలూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో కోతుల బెడద తీవ్రంగా ఉండడంతో పలు సందర్భాలలో ప్రజలు, ప్రజాప్రతినిధుల విజ్ఞప్తితో స్థానిక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సూచనల మేరకు రెండు రోజులుగా కోతులను బంధిస్తున్నారు. శుక్రవారం వాటిని నల్లమల అటవీ ప్రాంతంలో వదిలి పెడుతున్నట్లు తెలిపారు. కోతులు పట్టణంలోని పలు ప్రాంతాలలో ఇళ్లలోనికి చొరబడి కనిపించిన వస్తువులు తీసుకొని వెళ్ళడమే కాకుండా ప్రజలను గాయపరుస్తున్నాయి. ఈ సమస్యను పలు సందర్భాలలో సర్వసభ్య సమావేశంలో సైతం కౌన్సిలర్లు లేవనెత్తారు. ఇటీవల ఈ అంశం ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన స్పందించి చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులకు సూచించారు. రెండు రోజులుగా కోతులను పట్టుకుని శుక్రవారం అటవీ ప్రాంతంలో వదిలిపెట్టేందుకు తరలించారు.

అర్ధంతరంగా ముగిసిన సమావేశం

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) :స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ దొంతా కిరణ్ గౌడ్ అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొని సమస్యలపై చర్చించారు. మండల స్థాయి అధికారులు అందుబాటులో లేకపోవడంతో కిందిస్థాయి అధికారులు పాల్గొన్నారు. దీంతో సర్వసభ్య సమావేశం అర్థాంతంగా ముగిసింది.

కోడి పందెం నిర్వహిస్తే జైలుకే

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ సందర్భంగా ఎక్కడైన కోడి పందేలు నిర్వహిస్తే కేసులు నమోదు చేసి జైలుకు పంపుతామని ఎర్రగొండపాలెం ఎస్సై పి.చౌడయ్య అన్నారు. శుక్రవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. మండల పరిధిలో కోడి పందేలకు ఎటువంటి అనుమతులు లేవన్నారు. అలాగే పేకాట, బెట్టింగ్‌లు నిర్వహించడం నేరమన్నారు. సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులతో కలసి సంతోషాల మధ్య జరుపుకోవాలన్నారు. ఎక్కడైన కోడి పందేలు, పేకాట, బెట్టింగులు నిర్వహిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఎర్రగొండపాలెం రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఎర్రగొండపాలెం సబ్‌స్టేషన్ పరిధిలోని త్రిపురాంతకం, పుల్లలచెరువు, ఎర్రగొండపాలెం మండలాల్లోని పలు గ్రామాలలో శనివారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏఈ అల్లూరయ్య తెలిపారు. సబ్‌స్టేషన్ మరమ్మతులు (మెయింటెన్స్) కారణంగా సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున ఆయా మండలాల ప్రజలు విద్యుత్ శాఖ అధికారులకు సహకరించాలని కోరారు.





మార్కాపురంలో చెన్నకేశవ స్వామివారికి పూజలు చేస్తున్న నారాయణరెడ్డి, హాజరైన భక్తులు, కంభంలో వేంకటేశ్వరస్వామి గ్రామోత్సవం, రాజంపల్లిలో తిరుమలనాథుడి అలంకరణ

ఘనంగా ముక్కోటి ఏకాదశి

- వేకువ నుంచే ఆలయాలకు భక్తుల బారులు
- చెన్నకేశవస్వామికి ఎమ్మెల్యే విశేష పూజలు
- వైష్ణవాలయాల్లో ఉత్తర ద్వార దర్శనం
- పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు

మార్కాపురం వన్‌టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశిని పట్టణంలోని పలు ఆలయాల్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక శ్రీ లక్ష్మీచెన్నకేశవ స్వామి ముక్కోటి పురస్కరించుకుని ఉత్తరద్వార దర్శనం ఇచ్చారు. ప్రధాన అర్చకులు శ్రీపతి అప్పనాచార్యుల ఆధ్వర్యంలో చెన్నకేశవస్వామి మూలవిరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు, అలంకరణ చేశారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేతుడై శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామి శ్రీమహావిష్ణువు అలంకారంలో శేష తల్పంపై భక్తులకు ఉత్తర ద్వారంలో దర్శనమిచ్చారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వామిని దర్శించుకుని పూజలు చేశారు. తెల్లవారుజామున 3గంటల నుంచే భక్తులు బారులుతీరారు. క్యూలైన్‌లు నిండి పోయాయి. ఎటువంటి అసౌకర్యాలు లేకుండా ఈవో గొలమారి శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేపట్టారు. రథసప్తమి కమిటీ ఛైర్మన్ యక్కలి కాశీ విశ్వనాథం, సలహాదారు వక్కలగడ్డ మల్లికార్జున్, అలంపల్లి శ్రీనివాసరావు, బొంతల సుధీర్, సముద్రాల రమేష్ తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. అనంతరం లక్ష్మీచెన్నకేశవ స్వామి తూర్పు ద్వారంలో భక్తులకు దర్శనం ఇచ్చి నగరోత్సవంలో విహరించారు. పట్టణంలోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి, ప్రసన్న వేంకటేశ్వర స్వామి, ప్రసన్న రామ స్వామి ఆలయాలలో భక్తులు తూర్పు ద్వారంలో స్వాములను దర్శించుకున్నారు. టీడీపీ నాయకులు మాలపాటి వెంకటరెడ్డి, కాశీరావు తదితరులు పాల్గొన్నారు. పట్టణ ఎస్‌ఐలు సైదుబాబు, రాజమోహన్‌రావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్‌ఐ అహరోన్, పోలీసు సిబ్బంది భక్తులను క్యూలైన్‌లో పంపేందుకు సహకరించారు.

కంభం : కంభం వేంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు శ్రీదేవి, భూదేవి సమేత వేంకటేశ్వరస్వామి వారిని ఉత్తర ద్వార దర్శనం చేసుకునేందుకు బారులు తీరారు. తెల్లవారుజామున 3.40 గంటల నుంచి ఆలయ ద్వారాలు తెరువగా భక్తులు సుమారు కిలోమీటరు క్యూలో వేచియుండి దర్శించుకున్నారు. ఆలయ పరిసరసరాలు గోవింద నామస్మరణలతో మారుమోగాయి. భక్తులకు కమిటీ వారు అల్పాహారం, భోజనం సదుపాయాలు ఏర్పాటు చేశారు. సాయంత్రం స్వామి వారి గ్రామోత్సవం నిర్వహించారు.

పెద్దారవీడు : ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకను శుక్రవారం మండలంలోని వైష్ణవ దేవాలయాలలో ఘనంగా నిర్వహించారు. రాజంపల్లి గొట్రాలికొండ తిరుమలనాథస్వామి దేవాలయంలో శ్రీదేవీ భూదేవీ సమేత తిరుమలనాథస్వామిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధానార్చకులు భవానీ ప్రసాద్ దేవేరులతో కూడిన స్వామివారి ఉత్సవ విగ్రహాలను తెల్లవారుజామున ఉత్తర ద్వారాన ప్రతిష్ఠించారు. సూర్యోదయ అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

ఎర్రగొండపాలెం రూరల్ : ముక్కోటి ఏకాదశి సందర్భంగా మిల్లంపల్లి వేణుగోపాలస్వామి దేవాలయం శ్రీదేవి భూదేవి సమేత కొప్పుకొండ వెంకటేశ్వరస్వామి దేవాలయం, వెంకటాద్రిపాలెం లక్ష్మీచెన్నకేశవస్వామి దేవాలయాలకు భక్తులు బారులుతీరారు. ఆయా దేవాలయాల్లో గణపతి పూజ, పుణ్యాహవనము, నవగ్రహ మండపారాధనతో పాటు 108 మంది దంపతులతో శ్రీలక్ష్మి అమ్మవారికి విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. రాత్రి 7 కిలోల కర్పూర జ్యోతి వెలిగించారు. ఆయా దేవాలయాల కమిటి ఆధ్వర్యంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

త్రిపురాంతకం : వైకుంఠ ఏకాదశి పూజలను మండలంలోని అన్ని వైష్ణవాలయాలలో భక్తులు శుక్రవారం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా మండల కేంద్రంలోని ఎస్సెస్సీ కాలనీలోని వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం నుంచే భక్తులు పాల్గొని ఉత్తర ద్వారం నుంచి ఆలయంలోకి ప్రవేశించి స్వామిని దర్శించుకున్నారు. అర్చకులు రామశ్రీనివాసరావు స్వామివారిని ప్రత్యేకంగా అంకరించారు. గ్రామంలోని కోదండరామస్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం అనంతరం స్వామివారికి పూజలు నిర్వహించారు. పాతరామాలయం వద్ద సీతారామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వాసవీ భజన బృందం భక్తులు నగర సంకీర్తన చేశారు.

గిద్దలూరు : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే భక్తులరాకతో ఆలయాలు కిటకిటలాడాయి. శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఉత్తర ద్వారం ద్వారా భక్తుల దర్శనానికి అనుమతించారు. దేవస్థాన కమిటీ అధ్యక్షులు వాడకట్టు సత్యనారాయణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. షరాఫ్ బజారులోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామి వారు ఉత్తర ద్వారం నుంచి భక్తులకు దర్శనమిచ్చారు. కమిటీ అధ్యక్షులు గంజి వీరయ్య, కమిటీ సభ్యులు, మాజీ సర్పంచ్ పెద్దన్న, తదితరులు పూజల్లో పాల్గొన్నారు. వరసిద్ధి వినాయకస్వామి, షిర్డి సాయిబాబా, అభయాంజనేయస్వామి, రాచర్ల రోడ్డులోని వేంకటేశ్వరస్వామి పలు ఆలయాలలో, గ్రామీణ ప్రాంతాలలోని ఆలయాల్లో ముక్కోటి ఏకాదశి వేడుకలు వైభవంగా నిర్వహించారు.

పొదిలి : వైకుంఠ ఏకాదశి సందర్భంగా లక్ష్మీపద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయం, శ్రీవేణుగోపాలస్వామి దేవాలయం, శ్రీఆంజనేయస్వామి దేవాలయాల వద్ద స్వామివారి దర్శనం కోసం బారులు తీరారు. శ్రీలక్ష్మీ పద్మావతి సమేత వెంకటేశ్వరస్వామి దేవాలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అర్చకస్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఉభయదాత వరికుంట్ల అనీల్ స్వామివారిని పలురకాల స్వీట్‌లు, కాయలు, పూలు, పులిహోరతో స్వామివారి ఆకారాన్ని ఏర్పాటు చేసి భక్తులకు దర్శనం కల్పించారు. అదే విధంగా అమ్మవారిశాల సమీపంలో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారిని గ్రామంలో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు.

తర్లుపాడు: తర్లుపాడులో వెలసిన శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కారంపూడి వెంకట రమణాచార్యులు, పవన్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో స్వామి వారికి వివిధ రకాల అభిషేకాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తెల్లవారు జామున 4 గంటల నుంచి భక్తులు బారులు తీరి 7 గంటల వరకు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. అనంతరం స్వామివారిని గరుడ వాహనంపై తర్లుపాడు పురవీధుల్లో అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. భక్తులు వార్లుపోసి కాయా కర్పూరాలు సమర్పించి మొక్కుబడులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త జవ్వాజి విజయ భాస్కర్‌రావు, కార్యనిర్వాహణాధికారి ఈదుల చెన్నకేశవరెడ్డి, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





వై.పాలెంలో వేణుగోపాలునికి పూజలు, త్రిపురాంతకంలో వేంకటేశ్వరుడి ఉత్తర ద్వారదర్శనం, తర్లుపాడులో గరుడవాహనంపై వేణుగోపాలుడు, గిద్దలూరులో అమ్మవారిశాల వద్ద భక్తుల పూజలు

అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధి

మండల సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే నారాయణరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న నారాయణరెడ్డి

మార్కాపురం రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి). అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ మండలాభివృద్ధి చేసుకుందామని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ బండి లక్ష్మీదేవి అధ్యక్షతన ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే కందుల నారాణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామ సమస్యలను పరిష్కరించుకోవడంలో ప్రజాప్రతినిధులు రాగద్వేశాలకు పోవద్దన్నారు. రాజకీయాలకు, కులాలకు అతీతంగా గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మండలంలోని కొన్ని గ్రామాలలో గతంలో వర్షాలు పడినప్పటికీ భూగర్భ జలాలు పెరగక పోవడంతో తాగునీటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఆ సమస్యను దృష్టిలో ఉంచుకుని నీటిఎద్దడి ఉన్న గ్రామాలలో సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గ్రామాలలో ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, రోడ్లపై పిచ్చిచెట్ల తొలగింపు వంటి పనులకు ప్రాధాన్యతను ఇవ్వాలని అధికారులకు సూచించారు. గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల నిధులు ఎలా దుర్వినియోగం చేశారో మీరే చూశారని ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీల ఖాతాలలోనే నిధులు జమవుతున్నాయన్నారు. మండలంలో ప్రతి గ్రామాన్ని మోడల్ గ్రామం గా తీర్చి దిద్దడమే తమ ధ్యేయమని తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసి మన ప్రాంతాన్ని సస్య శ్యామలం చేసుకుంటామ న్నారు. రానున్న మార్చి బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టుకు అధిక నిధులు కేటాయించి త్వరగా పూర్తి చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సమావేశంలో మండల స్థాయి అధికారులు వారి శాఖల ఆధ్వర్యంలో ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. గ్రామ సమస్యలపై పలు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు సభ దృష్టికి తీసుకువచ్చారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు నారు బాపన్‌రెడ్డి, డీఎల్‌డీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, మండలంలోని వివిధ శాఖల అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉల్లాస్ పుస్తకాల ఆవిష్కరణ

ఉల్లాస్ కార్యక్రమం ద్వారా స్వయం సహాయక సభ్యులకు అక్షరాస్యతను అందించేందుకు ప్రభుత్వం రూపొందించిన పుస్తకాలను ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఏ వెలుగు ఏపీఎం పిచ్చయ్య మాట్లాడుతూ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మొదటి విడతగా మండలంలోని 952 మంది స్వయం సహాయక సంఘాల సభ్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దినట్లు తెలిపారు.

పథకం ప్రకారమే స్కూటీని టిప్పర్ లారీ ఢీ

- ట్రిప్పర్‌తో ఢీకొట్టి ఈడ్చుకెళ్లారు
- బాధితురాలి ఫిర్యాదు

మార్కాపురం రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పథకం ప్రకారమే స్కూటీని టిప్పర్ లారీ ఢీ కొట్టినట్లు రోడ్డు ప్రమాద క్షతగాత్రురాలు సుబ్బలక్ష్మి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం టిప్పర్ ఢీకొట్టడంతో ఈర్లపాటి సుబ్బలక్ష్మి అనే మహిళ గాయపడగా, ఆమె సోదరి మనువరాలు ఏడుమళ్ల రాధ మృతిచెందిన సంగతి తెలిసిందే. ఈ ఘటనకు కారణమైన టిప్పర్ సుబ్బలక్ష్మి మరిదిగా తెలిసింది. వారి కుటుంబంలో మనస్పర్థలు ఉండడంతో ఉద్దేశ్య పూర్వకంగా టిప్పర్‌తో ఢీకొట్టినట్లు బాధితురాలు ఆరోపించారు. టిప్పర్‌తో ఢీకొట్టిన అనంతరం ఉద్దేశ్యపూర్వకంగా ఈడ్చుకుపోయరాని ఆమె పేర్కొన్నారు. ఆ మేరకు పోలీసులకు సుబ్బలక్ష్మి ఫిర్యాదు చేశారు. ఈ ప్రమాదంపై హత్యకోణంలో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం కలకలం

త్రిపురాంతకం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సత్సంగం సమీపంలో పొదల మధ్య గుర్తు తెలియని యువకుడి మృతదేహం శుక్రవారం కలకలం రేపింది. సత్సంగం సమీపంలోని కొన్ని దుకాణాలు నిర్వహించే వారికి దుర్వాసన రావడంతో వారు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సీఐ జి.అస్సాన్, ఎస్సై సీహెచ్.శివబవరాజు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడికి 35 నుండి 40 ఏళ్ల వయస్సు ఉండవచ్చని, వారం రోజుల క్రితం చనిపోయి ఉండవచ్చని భావిస్తున్నారు. అనుమానాస్పద మృతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మొబైల్ నుంచి నగదు చోరీ కేసులో వ్యక్తి అరెస్టు

మార్కాపురం రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి). మొబైల్ ఫోన్ నుంచి వ్యక్తిని మోసం చేసి ఆన్‌లైన్ యాప్ ద్వారా నగదు దొంగిలించిన కేసులో వ్యక్తిని శుక్రవారం అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరు పరిచినట్లు రూరల్ ఎస్‌ఐ అంకమ్మరావు తెలిపారు. ధర్మవరం నుండి మచిలీపట్నం వెళ్లే రైలులో మార్కాపురం రైల్వేస్టేషన్‌లో జానకొండ దామోదర్ అనే వ్యక్తి వద్ద నుండి మల్లే పద్మరాజు అనే వ్యక్తి సెల్ ఫోన్ తీసుకున్నారు. ఆయన మొబైల్ నుంచి ఫోన్ చేసి బంధువుల వద్ద నుండి రూ.50 వేలు దోచుకున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు. 2023వ సంవత్సరం ఆగస్టు 21న ఘటన చోటుచేసుకున్నట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దర్యాప్తు చేసి నిందితుడు పద్మరాజును అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు తెలిపారు.

చిన్నపిల్లలకు ఆధార్ నమోదు


ఆధార్ నమోదును పరిశీలిస్తున్న కమిషనర్

గిద్దలూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గిద్దలూరులో ఆరేళ్ల లోపు వయస్సు ఉన్న చిన్నారులకు ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ డి.వెంకటదాస్ ప్రారంభించారు. పుట్టిన పిల్లల నుంచి ఆరేళ్ల వయస్సు ఉన్న పిల్లలకు ఆధార్ నమోదు చేయించుకోవచ్చని, ఈ అవకాశాన్ని తల్లిదండ్రులు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఈవోఆర్‌డీ చెన్నారెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మానిటరింగ్ కమిటీలు ఏర్పడాలి

సచివాలయ ఉద్యోగులతో మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్ సమావేశమయ్యారు. సచివాలయ ఉద్యోగులు బృందాలుగా ఏర్పడాలని, సచివాలయ పర్యవేక్షణలో వారు కీలక బాధ్యతలు నిర్వహించాలని కోరారు. ప్రతి సచివాలయం నుండి ఇరువురు ఉద్యోగులు సచివాలయ మానిటరింగ్ కమిటీగా ఏర్పడి సచివాలయ పర్యవేక్షణలో కీలక బాధ్యతలు నిర్వహించి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

మోటార్లు వెంటనే రిపేరు చేయాలి

మున్సిపాలిటీ ఇంజనీరింగ్ విభాగం, సిబ్బందితో కమిషనర్ వెంకటదాస్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. గుండ్లమోటులో తాగునీటి ప్రాజెక్టుకు సంబంధించిన డీప్‌బోర్లలో 3 డీప్‌బోర్లకు సంబంధించిన మోటార్లు, ఓఎచ్‌సీలలో ఒక డీప్ మోటారు రిపేరులో ఉన్నాయని, వాటిని రిపేరు చేయించి ఆ బోర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. మోటార్లు మరమత్తులకు గురైతే వాటిని యుద్ధ ప్రాతిపదికన మార్చేందుకు వీలుగా అవసరమైన విడిభాగాలను సిద్ధం చేసుకోవాలని, ప్రజలకు నీటి సమస్య ఎదురు కాకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు.

సుభానికి ఆర్థిక సాయం

కంభం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో మంచంపట్టిన టీడీపీ సీనియర్ నాయకులు సుభానిని శుక్రవారం ఎన్‌ఆర్‌ఐ టీడీపీ ప్రచార సభ్యులు సయ్యద్ రఫి పరామర్శించి 5వేల ఆర్థిక సాయం అందించారు. కంభం పట్టణంలోని నాయక్‌వీధిలో ఉంటున్న టీడీపీ సీనియర్ నాయకులు సుభాని అనారోగ్యంతో కదలలేని పరిస్థితిలో ఉండడాన్ని తెలుసుకున్న రఫి పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. సుభాని పరిస్థితిపై గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అండగా ఉంటానని, ప్రభుత్వం నుంచి సాయం అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఖాదర్‌హుస్సేన్ పాల్గొన్నారు.

సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రోడ్డు పనులను ప్రారంభిస్తున్న టీడీపీ నాయకులు

కంభం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కంభం అర్బన్‌కాలనీలోని మూడు వీధుల్లో రూ.30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి కంభం మండల టీడీపీ నాయకులు ప్రారంభించారు. టీడీపీ మైనారిటీ నాయకులు అత్తర్‌హుస్సేన్ (దాదా) మాట్లాడుతూ సిమెంట్ రోడ్ల నిర్మాణాలు పట్టణంలో వేగంగా జరుగుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నూరుల్లాఖాద్రి, గుర్రం వెంకటరాజు, జె.డి.బాబు, ఖాదర్‌హుస్సేన్, చమన్, గౌస్, కాకర్ల పిచ్చయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

గిద్దలూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని నల్లబండ బజారులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం మున్సిపల్ కమిషనర్ వెంకటదాస్, ఈవోఆర్‌డీ చెన్నారావు తనిఖీ చేశారు. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల హాజరు, వారికి అందుతున్న సౌకర్యాల గురించి అంగన్‌వాడి టీచర్‌ను అడిగి తెలుసుకున్నారు.

శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న మంత్రి రవికుమార్


పూజల అనంతరం మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

గిద్దలూరు టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్‌తో కలిసి ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి శ్రీశైలంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లికార్జునస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

బీఎం డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

పెద్ద దోర్నాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్థానిక బీఎం డిగ్రీ కళాశాల, వసంత జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ క్రమంలో నిర్వహించిన ముగ్గుల పోటీలను వై.పాలెం నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు తిలకించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఛైర్మన్ బట్టు రమణారెడ్డి, కరస్పాండెంటు బట్టు సుధాకర్ రెడ్డి, అధ్యాపక సిబ్బంది పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

పెద్దదోర్నాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి):మండలంలో ముక్కోటి ఏకాదశి పర్వదిన వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఏకాదశిని పురష్కరించుకుని భక్తులు వేకువజామునే దైవదర్శనం కోసం దేవాలయం ఉత్తర ద్వారం వద్ద క్యూ కట్టారు. ముఖ్యంగా స్థానిక శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవాలయం, ఐనముక్కలలోని శ్రీ పట్టాభి సీతారామాలయం, మోట్ల మల్లికార్జున దేవాలయం, యడవల్లి శ్రీ తిరుమలనాథస్వామి దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఆయా ఆలయాల ప్రధాన అర్చకులు స్వామి వారికి ప్రత్యేక అలంకారం చేశారు. భక్తులు స్వామి వార్లను దర్శించుకుని సేవించారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): క్రీడాకారులు గెలుపు, ఓటములను సమానంగా స్వీకరించాలని మాజీ ఎంపీపీ కోడెల మస్తాన్‌రావు అన్నారు. మండలంలోని పూరిమెట్ల గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన క్రికెట్ పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహద పడతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలు నిర్వహించటం వల్ల ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీయవచ్చునని చెప్పారు. ప్రస్తుతం అంతరించిపోతున్న క్రీడలను సంక్రాంతి సంబరాల్లో వెలుగులోకి రావటం శుభపరిణామమన్నారు. మొదటి బహుమతిగా రూ.25,116, ద్వితీయ బహుమతిగా రూ.15,116 అందజేయనున్నట్టు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నిడిగంటి నారాయణ, సర్రెబోయిన సురేష్, రమణాల ఏడుకొండలు, చొప్పరపు నాగేశ్వరరావు, ఒగురూరి రమణయ్య, రమణాల ఏడుకొండలు, విద్యా కమిటీ చైర్మన్ నడిగంటి వెంకటేశ్వర్లు, మైలా వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టాలి

కురిచేడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): బంగారు బాల్యాన్ని బాలికలు ఆనందంగా అనుభవించాలంటే బాల్య వివాహాలను అరికట్టాలని తహసీల్దార్ రజనీకుమారి సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో బంగారు బాల్యం అనే అంశంపై మండలస్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. రజనీకుమారి మాట్లాడుతూ ఆరు సంవత్సరాలలోపు పిల్లలందరికి ఆధార్ అథెంటిఫికేషన్ తప్పనిసరి అన్నారు. బాలికల అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో సతీష్‌బాబు, ఎస్‌ఐ శివ, తదితరులు పాల్గొన్నారు.

ఖోఖో పోటీలకు న్యాయ నిర్ణేతగా శ్రీనివాసరెడ్డి

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఢిల్లీలో ఈనెల 11 నుంచి 19 వరకు జరగనున్న ఖోఖో పోటీలకు రాష్ట్రం తరుపున టెక్నికల్ అఫిషియల్ న్యాయ నిర్ణేతగా మండలంలోని ఈదర గ్రామానికి చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు యరబోలు శ్రీనివాసరెడ్డి ఎంపికయ్యారు. ఇందుకుసంబంధించిన నియామక పత్రాన్ని శుక్రవారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి చేతుల మీదుగా అందుకున్నారు. ఈసందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలో జరిగే ఖోఖో పోటీలకు శ్రీనివాసరెడ్డి న్యాయ నిర్ణేతగా ఎంపిక కావటం అభినందనీయమన్నారు. అలాగే, శాప్ చైర్మన్ రవినాయుడు, రాష్ట్ర వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, యరబోలు చంద్రశేఖరరెడ్డి, ఈదర గ్రామస్థులు ఆయనను అభినందించారు.

భూముల రీసర్వేతో ప్రయోజనం

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): భూముల రీసర్వేతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ అన్నారు. రైతులందరూ రీ సర్వేపై అవగాహన కలిగి ఉండాలన్నారు. శుక్రవారం మండలంలోని వేంపాడులో రీ సర్వేపై రైతులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రీసర్వేతో రైతుల మధ్య అపోహలు తొలగిపోతాయన్నారు. ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న భూముల సరిహద్దులు, అడంగ్‌లు, తదితర రికార్డుల్లో తప్పులు సవరణ చేయటం జరుగుతుందన్నారు. రీసర్వే చేసి హద్దు రాళ్ళను ఏర్పాటుచేస్తారన్నారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ కోటం రాజు, ఆర్‌ఐ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు, వీఆర్‌వో కె.దయానందం తదితరులు పాల్గొన్నారు.

బంగారు బాల్యంపై అవగాహన సదస్సు

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బంగారు బాల్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో ఆర్.జనార్దన్ మాట్లాడుతూ ప్రతి చిన్నారి ఎదుగుదలకు అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది ప్రత్యేకంగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఐసీడీఎస్ పథకాలు సక్రమంగా అందేవిధంగా ఆ శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బంగారు బాల్యం పథకాన్ని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు సునీత, యశోద, ఏఎస్‌ఐ వెంకటేశ్వరరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

అదుపుతప్పి పాల ట్యాంకర్ బోల్తా

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వేంపాడు - పోలవరం మధ్య శుక్రవారం ఉదయం సంగం డెయిరీకి చెందిన పాల లారీ అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో పది వేల లీటర్ల పాలు నేల పాలయ్యాయి. కనిగిరి నుంచి సంగం జాగర్లమూడి పాల శీతలీకరణ కేంద్రానికి వెళ్తుండగా వేంపాడు సమీపంలో అదుపు తప్పి పొలాలకు వెళ్లే నీటి కాలువలో పడిపోయింది. దీంతో ట్యాంకర్‌లో ఉన్న పది వేల లీటర్ల పాలు నేల పాలయ్యాయి. దాదాపు రూ.7.50 లక్షల మేర నష్టం వాటిల్లింది. డ్రైవర్ సురక్షితంగా బయటపడ్డాడు. డెయిరీ సిబ్బంది విషయం తెలుసుకొని హుటాహుటీన ఘటనాస్థలానికి వచ్చి లారీని క్రేన్ సాయంతో బయటకు తీశారు.

రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

» టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి: బసిరెడ్డిపల్లిలో మినీ గోకులంను ప్రారంభిస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

దర్శి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శుక్రవారం దర్శి మండలం బసిరెడ్డిపల్లిలో నూతనంగా ఏర్పాటుచేసిన మినీ గోకులంను ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రైతుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని చెప్పారు. రైతులు ఆర్థికంగా పురోభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో వ్యవసాయంతోపాటు పాడిపరిశ్రమ అభివృద్ధికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌ల ఆధ్వర్యంలో ఎంతో కృషి చేస్తున్నట్టు చెప్పారు. సన్న, చిన్నకారు రైతులు ఆవులను పెంచుకునేందుకు సబ్సిడీపై గోకులాలు ఏర్పాటుచేస్తున్నట్టు చెప్పారు. దర్శి నియోజకవర్గంలో 150 షెడ్లు మంజూరయ్యాయన్నారు. ఇప్పటికే అనేక చోట్ల మినీ గోకులం నిర్మాణాలు పూర్తయ్యాయని చెప్పారు. కూటమి ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను అన్నివర్గాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యం

పామూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని టీడీపీ మండల అధ్యక్షుడు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మండలంలోని బుక్కాపురం, వగ్గంపల్లి గ్రామాల్లో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన గోకులం షెడ్లను ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గోకులం షెడ్లు పశువులకు ఎంతో రక్షణగా ఉంటాయన్నారు.

కార్యక్రమంలో ఏపీవో బి.మాల్యాద్రి, టీడీపీ నాయకులు అడుసుమల్లి ప్రభాకర్‌చౌదరి, యారవ శ్రీను, బొల్లా నరసింహారావు, సర్పంచ్ డి.సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ముక్కోటి ఏకాదశి

» భక్తులతో కిటకిటలాడిన దేవాలయాలు

దర్శి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ముక్కోటి ఏకాదశి రోజున ఆయా దేవాలయాల్లో స్వామివారి ఉత్సవమూర్తులను ఉత్తర ద్వారంలో ఉంచి



కనిగిరి: బాబా ఆలయంలో ఉత్తరద్వార దర్శనమిస్తున్న స్వామి వారు, బారులుతీరిన భక్తులు

భక్తులకు దర్శనం కల్పించటం ఆనవాయితీ. శుక్రవారం తెల్లవారుజామునే దేవాలయాల నిర్వాహకులు, అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తులను సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక వాహనంపై ఉత్తరద్వారంలో భక్తులకు దర్శనమిచ్చే విధంగా ఏర్పాట్లుచేశారు. పలు ఆలయాల్లో భక్తులు మహాద్వారం దగ్గర స్వామి వార్లను దర్శించుకున్నారు.

దర్శి మండలంలో ఈ వేడుకలు వైభవంగా జరిగాయి. వైష్ణవ ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. దర్శి పట్టణంలోని రామాలయాలు, వేంకటేశ్వరస్వామి



దర్శి: వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు

ఆలయంలో భక్తులు ఉత్తర ద్వారం ద్వారా స్వామి వార్లను దర్శనం చేసుకొని పూజలు చేశారు. ఆలయాల్లో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. మండలంలోని చలివేంద్ర కొండపై నెలకొన్న వెంకటేశ్వరస్వామి ఆలయంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు.

కనిగిరిలో..

కనిగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ఏకాదశి వేడుకలు శుక్రవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈరోజున దేవదేవుడు ఉత్తర అభిముఖంగా దర్శనమిస్తారు. ముక్కోటి దేవతలకు పూజలు చేస్తే వచ్చే పుణ్యం, ఒక్క వైకుంఠ ఏకాదశి రోజున స్వామివారికి పూజలు చేస్తే లభిస్తుందని భక్తులు నమ్మకం. వేకువజామునే స్వామి వారిని దర్శించుకునేందుకు ఆలయాలకు భక్తులు రావటంతో కిటకిటలాడాయి. పట్టణంలోని బొడ్డుచావిడిలో స్వామి వారు ఉత్తర దర్శనమిచ్చారు. భక్తులు అశేషంగా పాల్గొని పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు సాయిబాబా మందిరంలో వేంకటేశ్వరుడు భక్తులకు వైకుంఠ దర్శనమిచ్చారు. గార్లపేట రోడ్డులోని శ్రీవెంకటేశ్వర్వస్వామి ఆలయం భక్తులతో తిరునాళ్ళను తలపించింది. నియోజకవర్గంలోని నలుమూలల నుంచి పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.



పామూరు: మిట్టపాలెంలో స్వామివారి రథాన్ని లాగుతున్న దేవస్థాన అధికారులు

పామూరులో..

పామూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ బైరెడ్డి జయరామిరెడ్డిలు స్వామివారి 18 మెట్లపై పడిని వెలిగించారు. మదనవేణుగోపాలస్వామి దేవస్థానంలో ఈవో నరసింహాబాబు ఆధ్వర్యంలో వైకుంఠ రాజగోపుర ద్వారా స్వామివారిని దర్శనానికి ఏర్పాట్లు చేయగా భక్తులు తమ కుటుంబసభ్యులతో కలిసి దర్శించుకున్నారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అలాగే, అయ్యప్పస్వామి, సత్యదేవుని స్వామివార్లను ప్రత్యేక వాహనంలో గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాల్లో దేవస్థాన నిర్వాహకులు కావిటి సుబ్బయ్య, గుత్తిరాజా, కేవీ రమణయ్య, గుర్రం వెంకటేశ్వర్లు, ఓగూరి నరసింహారావు, మన్నం రమణయ్య, రాచూరి సురేష్, ఏడుకొండలు, వి.రఘునాథరెడ్డి, గుత్తిసాయి, తదితరులు పాల్గొన్నారు.

పీసీపల్లిలో..

పీసీపల్లి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా మండలంలోని పెదయిర్లపాడు మహారుద్ర పీఠంలోని సహస్ర లింగేశ్వరస్వామిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. శివలింగాలు, నవనాగులు, వినాయకుడు, సుబ్రహ్మణ్యా స్వాముల విగ్రహాలకు పాలభిషేకం చేశారు. అర్చకులు పలుకూరి సుబ్బారావు స్వామివారికి నైవేద్యం సమర్పించి హారతులిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

సీఎస్‌పురంలో..

సీఎస్‌పురం(పామూరు), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సీఎస్‌పురం మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో ఈవో నరసింహాబాబు ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. భక్తులకు ఉత్తర ద్వార దర్శనం ఏర్పాటు చేశారు. ఆలయంలో రథోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కొమ్మినేని వెంకట్రావు, బి.మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

తాళ్లూరులో..

తాళ్లూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం మండలంలోని దేవాలయాలు భక్తులతో పోటెత్తాయి. ప్రసిద్ధిగాంచిన శ్రీదేవి, భూదేవిసమేత మాదవస్వామి ఆలయంలో అధికసంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు చేశారు. సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు. తూర్పుగంగవరం కోదండ రామస్వామి దేవాలయంలో ప్రధాన అర్చకులు సీతారామదీక్షులు, శ్రీనివాసదీక్షితులు, హనుమత్ ప్రసాద్‌దీక్షితుల ఆధ్వర్యంలో స్వామి వారికి పూజలు జరిపారు. మండలంలోని బొద్దికూరపాడు, లక్కవరం, సోమవర్పాడు, విఠలాపురం, తదితర గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు స్వామివార్లను ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. గ్రామోత్సవం నిర్వహించారు.



ముండ్లమూరు: పెదఉల్లగల్లులో ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వర స్వామి

దొనకొండలో..

దొనకొండ, జనవరి 10(ఆంధ్రజ్యోతి): స్థానిక ఆనంద ఆశ్రమంలో వైకుంఠ ఏకాదశి మహోత్సవ, శ్రీ గోవింద మాంబ మహాదేవి అవతరణ దినోత్సవ వేడుకలు ధర్మకర్త కాకర్ల భైరవానందస్వామి పర్యవేక్షణలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి శ్రీగోవిందమాంబ, శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వార్లకు పంచామృత అభిషేకాలు, అష్టోత్తర శతనామావళి పూజలు, అన్నపూర్ణ సహిత విశ్వేశ్వర స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

కురిచేడులో..

కురిచేడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): కురిచేడు మండలంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైష్ణవ ఆలయాల్లో తెల్లవారు జామునుంచే ఉత్తర ద్వారం ద్వారా స్వామివారి దర్శనాలు ఏర్పాటు చేశారు. కురిచేడు కొండమీద వెలసిన రాజ్యలక్ష్మీ సమేత కోనవల్లభరాయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. కోదండరాముడికి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



పీసీపల్లి: పూజలు చేస్తున్న మహిళలు

ముండ్లమూరులో..

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముక్కోటి ఏకాదశి వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. తెల్లవారు జామునుంచే భక్తులు ఆలయాలకు వెళ్ళి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పెదఉల్లగల్లులో ప్రసిద్ధిచెందిన వేంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉత్తర ద్వారం ద్వారా ఆలయంలోకి ప్రవేశించి పూజలు నిర్వహించారు. స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేశారు. ముండ్లమూరు, పులిపాడు, ఈదర, మారెళ్ళ, శంకరాపురం గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు పూజలు చేశారు.

సేంద్రియ పద్ధతుల్లో ఆకుకూరల సాగు లాభదాయకం

» డీపీఎం సుభాషిణి



కూరగాయల తోటలను పరిశీలిస్తున్న డీపీఎం సుభాషిణి

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రకృతి వ్యవసాయం ద్వారా పండ్ల తోటలు, కూరగాయల సాగు లాభదాయకమని డీపీఎం సుభాషిణి అన్నారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని చెప్పారు. శుక్రవారం ముండ్లమూరులో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పండ్ల తోటలు, ఆకుకూరల తోటలను పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో ఉన్న రైతులు పంటలు ఏవిధంగా సాగుచేస్తే దిగుబడి వస్తుందో తెలుసుకొని ప్రకృతి సేద్యం వైపు దృష్టి పెట్టాలన్నారు. రసాయన, పురుగు మందులు వాడకుండా పూర్తిగా తగ్గించి సేంద్రియ ఎరువులతో పంటలు సాగు చేయాలన్నారు. ప్రభుత్వం కూడా ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తుందని చెప్పారు. మండలంలో ఎక్కువ మంది రైతులు ప్రకృతి వ్యవసాయం ద్వారానే పంటలు సాగు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎన్‌ఎఫ్‌ఏ మహేష్‌రెడ్డి, డీఏవో సత్య, ప్రభాకర్, మేదరమెట్ల వేణుగోపాల్, మాలెంపాటి కోటయ్య, దద్దాల యేగేశ్వరమ్మ, సుభాషిణి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తూర్పుగంగవరం సర్పంచ్ భర్త మృతి

తాళ్లూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుగంగవరం సర్పంచ్ చాట్ల నాగమణి భర్త సుధాకర్(34) గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందాడు. మృతుడు చీమకుర్తిలోని ఓ ప్రైవేట్ కంపెనీలో పని చేస్తున్నాడు. రోజూ విధులకు వెళ్లి మోటార్ సైకిల్‌పై తిరిగి స్వగ్రామానికి వస్తుంటాడు. గురువారం రాత్రి పది గంటల సమయంలో విధులు ముగించుకుని వస్తున్నాడు. ఈక్రమంలో పల్లామల్లి కంకర్‌మిల్లు మలుపు వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి పొలాల్లోని గుంటలో పడింది. ఈప్రమాదంలో సుధాకర్‌కు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. వెనుకవస్తున్న తోటి స్నేహితులు గమనించి వెళ్లిచూడగా విగతజీవిగా పడి ఉన్నాడు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి.



మృతి చెందిన సుధాకర్(ఫైల్)

టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్టీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డిలు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. భర్త మృతితో సర్పంచ్ చాట్ల నాగమణి కన్నీరు మున్నీరుగా విలపిస్తుండగా డాక్టర్ లక్ష్మి ఆమెను ఓదార్చారు. పార్టీ అండగా ఉంటుందని భరోసాఇచ్చారు. నివాళులర్పించినవారిలో టీడీపీ నేతలు గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, శాగం కొండారెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, మన్నేపల్లి సమర, రాచకొండ వెంకట్రావు, పిన్నికరమేష్, కనిశెట్టి రామలక్ష్మయ్య, చాట్ల డానీ, నుసుం ఆదినారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 8 మందిపై కేసులు నమోదు



వివరాలు వెల్లడిస్తున్న విజిలెన్స్ ఈఈ హైమావతి

పామూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఈఈ హైమావతి తెలిపారు. హైమావతి, కనిగిరి విద్యుత్ శాఖ ఈఈ వీరయ్య ఆధ్వర్యంలో మండలంలో 23 బృందాలుగా ఏర్పడి 720 సర్వీసులను తనిఖీ చేశారు. 62 మంది అధిక లోడ్ వాడుతున్నట్లు గుర్తించి నోటీసులు ఇచ్చారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న 8 మందిని గుర్తించి కేసులు నమోదు చేశారు. ఈసందర్భంగా ఈఈ హైమావతి మాట్లాడుతూ అక్రమంగా విద్యుత్ వాడకం చట్టపరంగా నేరమన్నారు. బిల్లులు సకాలంలో చెల్లించి సంస్థ అభివృద్ధికి సహకరించాలని కోరారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు ఉమాకాంత్, డీఈ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా నాగూర్ మీరావలి గంధోత్సవం

తాళ్లూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని తూర్పుగంగవరం గ్రామంలో శుక్రవారం నాగూర్‌వలి షరీఫ్ గంధం జండా మహోత్సవ కార్యక్రమం శుక్రవారం వైభవంగా జరిగింది. నాగూర్‌వలి జండా చెట్టు వద్ద నిర్మించిన కట్టడం శిథిలం కావటంతో ముస్లింలు నిధులు సమకూర్చి పునర్నిర్మాణ పనులు చేపట్టారు. ఈసందర్భంగా ముస్లింలు ఐకమత్యంగా గంధం మహోత్సవాన్ని నిర్వహించారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ లలిత్‌సాగర్ దంపతులు, దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షుడు బి.ఓబుల్‌రెడ్డిలు పాల్గొని ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో శాగం కొండారెడ్డి, మేడగం వెంకటేశ్వరరెడ్డి, మన్నేపల్లి సమర, వల్లభనేని సుబ్బయ్య, మొహిద్దీన్, జిలాలుద్దీన్, అన్వర్, రాచకొండ వెంకట్రావు, నుసుం ఆదినారాయణరెడ్డి, ఎం.సుజాత తదితరులు పాల్గొన్నారు.

అలాగే, ప్రత్యేక ప్రార్థనల్లో జడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, సర్పంచ్‌లు పీఎస్ శ్రీకాంత్‌రెడ్డి, కాలేషావలి, మండల కోఆప్షన్ సభ్యుడు కరిముల్లా తదితరులు పాల్గొన్నారు. గంధోత్సవ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, కె.శ్రీనివాసరావు, తిరుపతిరెడ్డి, సయ్యద్‌లతీప్, గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో హుండీల చోరీ

పామూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఇటీవలకాలంలో వరుసగా దొంగతనాలు జరుగుతున్నాయి శుక్రవారం రాత్రి ఒకేసారి మూడు ఆలయాల్లో హుండీలను పగులకొట్టి చోరీలకు పాల్పడ్డారు. సీతారాముని తోటలోగల రాయాలయం, విరాట్‌నగర్ కాలనీలో ఉన్న బ్రహ్మంగారి దేవస్థానం, పాత చెరువు వద్ద ఉన్న వినాయకుడు దేవస్థానంలో హుండీలను పగులగొట్టి నగదును అపహరించారు.

వారం వారం రోజుల క్రితం అయ్యప్పనగర్‌లో ఓ ఇంటి తాళాలు పగులకొట్టి రూ.5 లక్షలు దోచుకెళ్లారు. స్టేట్ బ్యాంక్ సర్వీస్ పాయింట్‌లో ఉంచిన రూ.2 లక్షల నగదును అపహరించినట్టు బాధితులు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదులు చేశారు. అలాగే, పదిరోజుల క్రితం కొరియర్ సర్వీస్‌కు చెందిన వస్తువులను కూడా చోరీకి గురైనట్లు నిర్వాహకులు ఫిర్యాదు చేశారు. వరుసగా పట్టణంలో దొంగతనాలు జరుగుతుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

చెల్లని చెక్కు కేసులో ఉపాధ్యాయుడికి జైలు

కనిగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): చెల్లని చెక్కు కేసులో ప్రభుత్వ ఉపాధ్యాయుడికి రూ.10 లక్షల పరిహారంతో పాటు ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తూ కనిగిరి జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు న్యాయాధికారి కె.భరత్ చంద్ర శుక్రవారం తీర్పు ఇచ్చారు. కోర్టు వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం.. వెలిగండ్ల మండలం గుడిపాటిపల్లి గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు పలుకూర శ్యామూల్ విజయానందం కనిగిరి పట్టణానికి చెందిన మూలె శ్రీను వద్ద రూ.6 లక్షలు అప్పుగా తీసుకున్నాడు. దానితాలూకు వడ్డీతో సహా రూ.10 లక్షలు కావటంతో ఆమేర చెక్కు ఇచ్చారు. ఆ చెక్కులను బ్యాంకులో వేయగా బౌన్స్ అయ్యాయి. ఈక్రమంలో నాలుగేళ్ళ క్రితం కేసు వేయగా విచారణ జరిగింది. నేరం రుజువు కావటంతో శుక్రవారం ఉపాధ్యాయుడికి కనిగిరి కోర్టు న్యాయాధికారి శిక్షను ఖరారు చేస్తూ తీర్పు ఇచ్చారు. దీంతో నిందితుడిని జైలుకు తరలించారు.

అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే చర్యలు

పీసీపల్లి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం నిర్ణయించిన ధరలకంటే అదనంగా ఎరువులు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారి కె.ప్రకాశ రావు పేర్కొన్నారు. శుక్రవారం పీసీపల్లిలో ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. నిల్వ ఉన్న ఎరువులను పరిశీలించారు. స్టాకు రిజిస్టర్, లైసెన్స్, రశీదు బుక్‌లను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు విక్రయిస్తే లైసెన్స్‌ను రద్దుచేస్తామని హెచ్చరించారు. నకిలీ పురుగు మందులను విక్రయిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మనోహర్ పాల్గొన్నారు.

జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు

పీసీపల్లి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగ సందర్భంగా కోడి పందేలు, పేకాట వంటి జూదాలు నిర్వహిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్సై జి.కోటయ్య హెచ్చరించారు. గతంలో కేసులు నమోదైనవారిని శుక్రవారం స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కుటుంబసభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలన్నారు. జూదాలు నిర్వహించినా, కోడి పందేలు, పేకాటలో పాల్గొన్నా కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకుంటామన్నారు. ఎక్కడైనా నిర్వహిస్తుంటే 9121102213కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఎస్సై కోటయ్య తెలిపారు.

మత్తు పదార్థాల తయారీ కేంద్రంపై పోలీసుల దాడి

ముండ్లమూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఉమామహేశ్వర అగ్రహారం సమీపంలో ఒక షెడ్డులో మత్తు పదార్థాలు(కల్లు, సారాలో కలిపి) తయారు చేస్తున్నట్టు తెలంగాణ రాష్ట్రం మిర్యాలగూడెం ఎక్సైజ్ పోలీసులకు సమాచారం అందడంతో శుక్రవారం దాడి చేశారు. తయారీ కేంద్రంలో మత్తు పదార్థాలకు వాడే పలు వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు సమాచారం. పల్నాడు జిల్లా వినుకొండ సమీపంలోని కంచర్ల గ్రామానికి చెందిన ఇద్దరు పది రోజుల క్రితం ఇక్కడ ఒక షెడ్డులో నివశిస్తూ గుట్టుచప్పుడు కాకుండా పలు పదార్థాల్లో వాడే మత్తును తయారు చేస్తున్నారు. మూడు రోజుల క్రితం మిర్యాలగూడెంలో ఒకరు పట్టుబడగా ఎక్సైజ్ పోలీసులు విచారణలో వివరాలు తెలపడంతో ఈకేంద్రంపై దాడి చేశారు. అర కిలో మత్తుపదార్థంతో పాటు మిషన్‌లు, కొన్ని కెమికల్స్ స్వాధీనం చేసుకున్నట్టు తెలిసింది. వారిద్దరిని అదుపులోకి తీసుకొని తీసుకెళ్లినట్టు సమాచారం. ఈవిషయమై దర్శి ఎక్సైజ్ సీఐ శ్రీనివాసరావును వివరణ కోరగా తనకు పూర్తి సమాచారం లేదని తెలిపారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాం

దర్శి, జనవరి 10(ఆంధ్రజ్యోతి): పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు టీడీపీ కూటమి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శుక్రవారం సాయంత్రం స్థానిక ఆర్‌అండ్‌బీ బంగ్లా ఆవరణలో మెప్మా, హోం ట్రయాంగిల్ ఆధ్వర్యంలో సర్వీస్ ప్రొవైడర్స్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యతో సంబంధం లేకుండా యువతలో నైపుణ్యాన్ని పెంపొందించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చి వారి ఆర్థిక పరిస్థితులను మెరుగుపర్చటం జరుగుతుందన్నారు. అందుకోసం ఈ సంస్థలు సంయుక్తంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తాయన్నారు. యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, మెప్మా జిల్లా టెక్నికల్ అధికారి సంతోష్, దర్శి సిటీ మిషన్ మేనేజర్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
5
ప్రకాశం
శనివారం 11 జనవరి 2025

ముక్కోటి ఆశలతో..

ఆలయాల్లో ఉత్తర ద్వారదర్శనం

ముక్కోటి ఏకాదశి పండుగను జిల్లావ్యాప్తంగా ప్రజలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామునే ఆలయాల్లో ప్రత్యేక వాహనంపై ఉత్తర ద్వారంలో ఉంచిన ఉత్సవమూర్తులను భక్తులు దర్శించుకున్నారు. ఒంగోలు నగరంలోని ప్రముఖ దేవాలయాలైన స్థానిక కేశవ స్వామి పేట ప్రసన్న చెన్నకేశవ స్వామి దేవస్థానం, శ్రీగిరి వేంకటేశ్వర స్వామి దేవస్థానం, మార్కాపురంలోని చెన్నకేశవాలయంలో స్వామివార్లను దర్శించుకున్నారు.

- ఒంగోలు (కల్చరల్)



ఒంగోలులోని శ్రీగిరి ఆలయంలో బారులు తీరిన భక్తులు



మార్కాపురం చెన్నకేశవాలయంలో ఉత్సవమూర్తులు

మార్కాపురం చెన్నకేశవాలయంలో బారులు తీరిన భక్తులు

జగనన్న కాలనీలు.. ఇక ఎన్టీఆర్ నగర్‌లు

- పేరు మార్చిన రాష్ట్రప్రభుత్వం
- విడుదలైన ఉత్తర్వులు

ఒంగోలు నగరం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు.. పేదలందరికీ ఇళ్లు అనే కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటుచేసిన జగనన్న కాలనీల పేరును ప్రస్తుత కూటమి ప్రభుత్వం మార్చేసింది. పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్ పేరుతో ఇక ఈ కాలనీలను పిలవనున్నారు. ఈ మేరకు రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ జీవో నంబర్ 1ని శుక్రవారం విడుదల చేసింది. గత ప్రభుత్వం పేదలందరికీ ఇళ్లు పేరుతో అనేక గ్రామాల్లో జగనన్న కాలనీలను ఏర్పాటు చేసింది. ఆ కాలనీలు నిర్మించేందుకు సేకరించిన భూముల విలువలను అమాంతం పెంచేసి స్థానిక వైసీపీ నేతలు జేబులు నింపుకొన్నట్లు నాడు ఆరోపణలు వెల్లువెత్తాయి.

పూర్తికాని పక్కా గృహ నిర్మాణాలు

జగనన్న కాలనీల్లో మౌలిక సౌకర్యాల కల్పన పేరుతో కోట్లాది రూపాయలను దుర్వినియోగం చేశారు. ఎంతో ఆర్భాటంగా ఏర్పాటుచేసినా జిల్లాలో ఎక్కడా కాలనీల్లో పక్కా గృహాల నిర్మాణాలు పూర్తికాలేదు. ఆయా స్థలాలు నిర్మాణాలకు పనికిరాకుండా పోవటంతో లబ్ధిదారులు ఇళ్లను నిర్మించుకునేందుకు ముందుకు రాలేదు. దీనికితోడు వైసీపీ ప్రభుత్వం పక్కాగృహాల నిర్మాణానికి ఇస్తున్న యూనిట్ విలువ రూ.1.50లక్షలే ఉండటంతో చాలావరకు వదిలేశారు. దీంతో నేడు అనేక గ్రామాల్లో జగనన్న కాలనీలు చిల్లచెట్లతో నిండిపోయి ఉన్నాయి. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరాక యూనిట్ విలువను పెంచుతామంటూ ప్రకటించింది. ఫలితంగా పేదల్లో సొంత గూడు నిర్మించుకోవాలన్న ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం జగనన్న కాలనీల పేరును తొలగిస్తూ పీఎంఏవై-ఎన్టీఆర్ నగర్‌లుగా పేరు మార్చుతూ ఉత్తర్వులు ఇచ్చింది. జిల్లాలో 500లకుపైగా ఉన్న జగనన్న కాలనీలను ఇక ఎన్టీఆర్ నగర్‌లుగా పిలవనున్నారు.

ఏకేయూకు రూ.4.39కోట్లు

సంతనూతలపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మండలంలోని పేర్నమిట్ట కొండపై నూతనంగా నిర్మిస్తున్న ఆంధ్రకేసరి యూనివర్సిటీకి నిధులు మంజూరయ్యాయి. ఏకేయూకు కేటాయించిన స్థలంలో 60 మంది విద్యార్థుల వసతి గృహసముదాయాన్ని నిర్మించేందుకు శుక్రవారం రూ.4.39కోట్లను కలెక్టర్ తమీమ్ అన్సారియా మంజూరు చేయించారు. ఈ నిధులను జిల్లా ఖనిజాభివృద్ధి సంస్థ నుంచి అందజేయనున్నట్లు ఆ శాఖ అధికారి తెలిపారు. జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆమోదంతో ఈ నిధుల మంజూరుకు మార్గం సుగమమైందని తెలిపారు.

ఒంగోలు గిత్త తీవీనే వేరు


- దేశ ఖ్యాతి పెంపులో దానికదే సాటి
- గుండ్లకమ్మ చెంతనే ఈ పశువుల పుట్టుక
- చదలవాడ క్షేత్రం ద్వారా జాతి వృద్ధి



7



కొత్తపట్నంలో జరిగిన రెవెన్యూ సదస్సులో అర్జీ స్వీకరిస్తున్న కలెక్టర్ అన్సారియా (ఫైల్)



జిల్లాలో భూసంబంధ సమస్యలపై నెలరోజులకుపైగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన రెవెన్యూ సదస్సులు ముగిశాయి. ప్రజలు వేలాదిగా హాజరై తమ సమస్యలపై వినతులను అందజేశారు. మొత్తంగా అర్జీలు వెల్లువెత్తాయి. ఎక్కువగా ఆర్‌వోఆర్‌కు సంబంధించినవి, సర్వే సమస్యలపై అందాయి. అయితే ప్రస్తుతం రెవెన్యూ యంత్రాంగానికి ఆ అర్జీల పరిష్కారం సవాల్‌గా కనిపిస్తోంది. ప్రభుత్వం భూసంబంధ సమస్యల పరిష్కారం ప్రధాన కర్తవ్యంగా ఇప్పటికే ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు.

పరిష్కారం సవాలే!

ముగిసిన రెవెన్యూ సదస్సులు

- సత్వర చర్యలతోనే ప్రజలకు ఉపశమనం
- 945 గ్రామసభలు నిర్వహణ... వినతులు 16,806
- భూక్కులపై పదివేలకుపైనే అర్జీలు
- తర్వాత సర్వే కోసం వచ్చినవే అధికం
- భూ ఆక్రమణలపైనా 203 రాక

ఒంగోలు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో గ్రామస్థాయి రెవెన్యూ సదస్సులు ముగిశాయి. 38 మండలాల్లో 945 గ్రామాలు ఉన్నాయి. గ్రామం యూనిట్‌గా రెవెన్యూ సదస్సులను యంత్రాంగం నిర్వహించింది. గతనెల 6 నుంచి ప్రారంభమైన రెవెన్యూ సదస్సులు ఈనెల 9తో ముగిశాయి. చీమకుర్తి మండలంలోని ఒక గ్రామంలో గురువారం నిర్వహించారు. అలా ఈనెల 9తో సదస్సులు ముగియగా రెవెన్యూ సదస్సుల్లో అధికారులకు వివిధ అంశాలపై ప్రజల నుంచి వినతులు అందాయి.

భూహక్కులపైనే అధికం

అధికారిక సమాచారం ప్రకారం జిల్లాలోని 945 గ్రామాల్లో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో 42,769 మంది ప్రజలు హాజరై 16,806 వనతులు అందజేశారు. అందులో భూహక్కులకు సంబంధించి ప్రధానంగా పాసుపుస్తకాల కోసం, పాసుపుస్తకాలలో పేర్లు సవరణ, ఆన్‌లైన్‌లో పేర్లు నమోదు, పెద్దలు మరణిస్తే ఆ భూములపై వారసులకు హక్కు కల్పన తదితర రికార్డు ఆఫ్ రైట్స్(ఆర్‌వోఆర్) సంబంధించినవి అధికంగా ఉన్నాయి. మొత్తం అధికారులకు అందిన 16,806 అర్జీలలో ఇలాంటివి 10,126 ఉన్నాయి. రెండవ స్థానంలో భూమి కొలతలకు సంబంధించిన అర్జీలు అధికంగా ఉన్నాయి.



మార్కాపురంలో అర్జీ స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్

ఇతర అంశాలపైనా అర్జీలు

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం సదస్సులు నిర్వహించినప్పటికీ పలువర్గాల ప్రజలు ఇతర అంశాలకు సంబంధించిన వినతులు కూడా అధికారులకు ఇచ్చారు. అలా 653 అర్జీలు రాగా వాటిలో రేషన్ కార్డుల కోసం 338, పింఛన్ల కోసం 150 ఉన్నాయి. కాగా ఇంత పెద్ద సంఖ్యలో వినతులు అందిన గ్రామ సదస్సుల్లో నాల్గవవంతు కూడా అధికారులు పరిష్కారం చేయలేకపోయారు. కేవలం 3,543 (21.8శాతం) మాత్రమే పరిష్కారం చేశారు. పలు గ్రామాల్లో భూ రీసర్వే లోపాలతోపాటు అత్యధిక చోట్ల భూ వివాదాలు అధికంగా ఉండటంతో రికార్డుల పరిశీలన, కోర్టు వివాదాలు, సర్వే చేయాల్సిన అవసరం వంటి కారణాలతో అధికారులు సదస్సుల్లో వాటిని పరిష్కరించలేక అర్జీదారులకు రసీదులు ఇచ్చి పంపారు.

సర్వే చేయడం లేదు

చాలా గ్రామాల్లో భూమి హద్దులు చూపాలంటూ రైతులు సంబంధిత కార్యాలయాల్లో అర్జీలు పెట్టుకున్నా సకాలంలో సర్వే నిర్వహించని వైనం ఈ సదస్సుల్లో బయటపడింది. తమ భూమికి కొలతలు వేసి హద్దులు నిర్ధారణ కోరుతూ రెవెన్యూ సదస్సులలో అధికారులకు ప్రజల నుంచి 2,518 వినతులు రాగా జిల్లాలో వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్వహించిన రీసర్వేలో అనేక లోటుపాట్లు చోటుచేసుకున్నాయని, తప్పులతడకలగా సర్వే చేశారని ఆరోపిస్తూ ఆ గ్రామాల్లో రీసర్వే చేసిన భూములను మళ్లీ రీసర్వే చేయాలని కోరుతూ 701 దరఖాస్తులు, ఇళ్లపట్టాలు కోరుతూ 413 రాగా, భూఆక్రమణలపై 219 అర్జీలు, అసైన్‌మెంట్ భూములకు సంబంధించి 943 అర్జీలు వచ్చాయి.

అధికారులతో కలెక్టర్ సమీక్ష

అర్జీల పరిష్కారం ఇప్పుడు రెవెన్యూ శాఖకు సవాల్‌గా మారింది. రెవెన్యూ సంబంధ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ యంత్రాంగం ఆయా అర్జీలపై దృష్టి సారించింది. ఇందులో మండల స్థాయిలో తహసీల్దార్లు అత్యంత కీలకం. గురువారం జిల్లాస్థాయి రెవెన్యూ అధికారులతో కలెక్టర్ ప్రత్యేక సమీక్ష నిర్వహించి దిశానిర్దేశం చేశారు. తదనుగుణంగా యంత్రాంగం చర్యలు చేపట్టి సమస్యలు పరిష్కారం చేయాల్సిన అవసరం ఉంది.

మినీ గోకులాల పండుగ

- ఘనంగా ప్రారంభోత్సవాలు
- మద్దిపాడులో మంత్రి డాక్టర్ స్వామి
- దోర్నాలలో మంత్రి గొట్టిపాటి హాజరు



మద్దిపాడులో మినీ గోకులాన్ని ప్రారంభిస్తున్న మంత్రి డోలా, పక్కన కలెక్టర్ అన్సారియా, ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్

ఒంగోలు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో మినీగోకులాల (పశువుల షెడ్లు) ప్రారంభోత్సవాలు శుక్రవారం పండుగ వాతావరణంలో జరిగాయి. వివిధ ప్రాంతాలలో కీలక ప్రజాప్రతినిధులు ఆ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. పశుపోషకులకు ఊతం ఇచ్చేలా కూటమి ప్రభుత్వం ఉపాధి హామీ పథకం మెటీరియల్ నిధుల ద్వారా మినీ గోకులాల మిగతా 6లో...

గిరిజనుల సమగ్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

చెంచు గిరిజనులతో మంత్రి గొట్టిపాటి ఆత్మీయ సమావేశం



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్

పెద్దదోర్నాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని గిరిజనుల సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్తు శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని మొట్ల మల్లికార్జునపురం గిరిజన గ్రామంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గం ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు అధ్యక్షతన చెంచు గిరిజనులతో శుక్రవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, గిద్దలూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు స్థానిక టీడీపీ నాయకులు, చెంచు గిరిజనులు వారికి ఘన స్వాగతం పలికారు. మొట్ల మల్లికార్జునపురం గ్రామంలోని శ్రీ సిద్ధి మల్లికార్జునస్వామి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశానికి పలు గూడేల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు మిగతా 6లో...

జ్వర ప్రకాశం

- జిల్లాలో పది రోజుల్లో 4వేలకుపైగా నమోదు
- 9 డెంగ్యూ, రెండు మలేరియా కేసులు



ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లాను జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. గత మూడు నెలల నుంచి తీవ్రత పెరుగుతుందే తప్ప తగ్గడం లేదు. ప్రస్తుత వాతావరణం తీవ్ర మంచుతో కూడా ఉండటంతో ప్రజానీకం జలుబు, దగ్గుతోపాటు జ్వరం బారిన పడుతున్నారు. ఇంకొకవైపు డెంగ్యూ, మలేరియా కేసులు నమోదవుతున్నాయి. జిల్లాలో గడిచిన పది రోజుల వ్యవధిలో జిల్లావాప్తంగా నాలుగువేలకుపైగా కేసులు నమోదు అయ్యాయంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రాంతం, ఆ ప్రాంతం అని తేడా మిగతా 6లో...



ఇస్తిమా సమ్మేళనం ఒంగోలులోని ఉత్తర బైపాస్ ఐటీఐ కళాశాల ప్రాంగణంలో గురువారం నుంచి ప్రారంభమైన నిజాముద్దీన్ తబ్లిక్ ఇస్తిమా సమ్మేళనం రెండవ రోజైన శుక్రవారం కూడా జరిగింది. వివిధ జిల్లాల నుంచి ముస్లింలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. 6



ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీశైలంలో జరిగిన పూజలలో పాల్గొన్న మంత్రి రవికుమార్, ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తదితరులు

శ్రీశైలంలో మంత్రి రవికుమార్ పూజలు

అద్దంకి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ముక్కోటి ఏకాదశి పండగ సందర్భంగా విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ శ్రీశైలం దేవస్థానంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో శుక్రవారం పాల్గొన్నారు. గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి మంత్రి రవికుమార్ మల్లికార్జున స్వామి వారిని దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలంతా సంతోషంగా ఉండాలని అకాంక్షించారు.

నేడు మంత్రి పర్యటన వివరాలు

మంత్రి గొట్టిపాటి రవికుమార్ పలు మండలాల్లో శనివారం పర్యటించనున్నారు. ఉదయం 10:30 గంటలకు అద్దంకి మండలం గోవాడ, 11:30కి కలవకూరు, 12 గంటలకు కొరిశపాడు, 12:30 కు అలవలపాడు గ్రామాలలో మంత్రి పర్యటించనున్నారు.



మృతుడి ఫ్లెక్సీతో రోడ్డుపై బైఠాయించిన బంధువులు, దళిత సంఘాల నాయకులు

ఎస్సై విజయ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలి

● మృతుని కుటుంబ సభ్యులు, దళిత సంఘాల నాయకులు

చీరాలటౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : ఏఆర్ ఎస్సై సంపూర్ణరావు మృతికి కారణమైన దొనకొండ ఎస్సై కె.విజయ్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని బంధువులు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈక్రమంలో శుక్రవారం రాత్రి పేరాల రహదారిలో మృతుని చిత్రపటంతో రోడ్డుపై బైఠాయించి ఆందోళనకు దిగారు. దీంతో సీఐలు శేషగిరిరావు, నాగభూషణం, శ్రీనివాసరావు ఆందోళనకారులతో మాట్లాడారు. ఘటనపై పారదర్శకంగా విచారణ జరుగుతుందని, విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో వారు ఆందోళన విరమించారు.

కోట్లు కొల్లగొట్టినా.. చర్యలేవీ..?

● జీడీసీసీ సీఈఓపై రాష్ట్ర సహకార శాఖ తీవ్రఆరోపణలు

(5వ పేజీ తరువాయి)

సీఈఓ ఉద్దేశ పూర్వక జాప్యం ప్రదర్శించినట్లు వెల్లడించింది. చట్టబద్ధమైన విధుల నిర్వహణలో బ్యాంకులోని అన్ని స్థాయిల్లోని అధికారులు విఫలం అయినట్లు నిర్ధారించింది. అక్రమాల ఉప్పు అందినప్పుడే బ్యాంకు ప్రధాన కార్యక్రమంలోని అధికారులు మేల్కొనుంటే ఇంత పెద్ద మోసం జరిగేది కాదని సహకార అధికారులు చెబుతున్నారు.

సీఈఓ మార్పు షురూ !

డీసీసీ వ్యవహారం లో అనేక ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఈఓ కృష్ణవేణిని మార్చేందుకు రంగం సిద్ధం అయ్యింది. ఆమె స్థానంలో కొత్త సీఈఓ ను నియమిస్తున్నట్లు ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. నూతన సీఈఓ ను నియమించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశామని చెప్పారు. ఇప్పటివరకు జరిగిన బ్యాంకు అక్రమాల్లో అన్ని స్థాయిల అధికారుల పాత్ర ఉందని ప్రాథమిక విచారణ లో తేలినట్లు సహకార శాఖ ఉన్నతాధికారి వెల్లడించారు. అందరిపై క్రిమినల్ చర్యలు తీసుకునే విషయంలో ప్రభుత్వం తో సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

120 రోజుల్లో పూర్తి కానున్న విచారణ

రాష్ట్ర సహకార శాఖ జీడీసీసీ అక్రమాలపై సెక్షన్ 51కింద విచారణకు ఆదేశించింది. చట్టబద్ధత కలిగిన ఈ విచారణ ప్రక్రియ 120 రోజుల్లో ముగియాలి. జిల్లా లోని 42 జీడీసీసీ శాఖల్లో జరిగిన అన్ని రకాల లావాదేవీలపై ఈ విచారణ జరుగుతుంది. స్వల్ప, మధ్య తరహా,దీర్ఘకాలిక రుణాల మం జూరు, రికవరీ తది తర అంశాల పై లోతుగా వి చారణ జరుపుతారు. రుణాల మం జూరులో ఏ విధమైన నియమ నిబంధనలు పాటించా రు అన్న దానిపై పరిశీలన చేస్తారు. అవిగాక కేంద్ర కార్యాలయంలో జరిగిన ఉద్యోగ నియామకాలు, బదిలీలు, నకిలీ సర్టిఫికెట్లు తదితర అంశాల పై కూడా విచారణ జరుపుతారు. సెక్షన్ 51 విచారణ పూర్తి అయిన తరువాత తీవ్రమైన చర్యలు చేపట్టే అవకాశం ఉంటుంది.

గోకులం గగ్గోలు

(5వ పేజీ తరువాయి)

నుంచి ఆరు పశువుల యూనిట్ల షెడ్ల నిర్మాణం చేపట్టారు. చెప్పిన విధంగా విడతల వారీగా బిల్లులను చెల్లించకపోతుండటంతో షెడ్ల నిర్మాణాలను పాడి రైతులు చాలావరకు నిలిపివేశారు. షెడ్ల నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారులు బిల్లుల కోసం కళ్లుకాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు.

చెల్లింపులపై స్పష్టత లేదు..

గోకులం షెడ్ల నిర్మాణంలో లబ్ధిదారులకు పిల్లర్, రూఫ్, ఫ్లోరింగ్, ఫినిషింగ్ దశల్లో నాలుగు విడతలుగా బిల్లులు చెల్లించాలి. లబ్ధిదారుడి బ్యాంకు ఖాతాకు ఉపాధి పథకం కింద బిల్లులు జమ చేయాలి. పశువుల షెడ్లకు లబ్ధిదారుడు 10 శాతం చెల్లిస్తే 90 శాతం ప్రభుత్వం నిధులు ఇవ్వాలి. కోళ్ల, గొర్రెలు, మేకలు పెంపకందారులు వాటా ధనం మొత్తం వ్యయంలో 30 శాతం చెల్లిస్తే 70 శాతం ప్రభుత్వం చెల్లించాలి. అయితే నెల రోజులకుపైగా ఉపాధి హామీ పథకం స్లాట్ నుంచి బిల్లులు విడుదల కావడంలేదు. దీంతో లబ్ధిదారులు ఉపాధి కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే బిల్లుల చెల్లింపులపై అధికారుల నుంచి సరైన సమాధానం లేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

2018 నుంచి బిల్లుల పెండింగ్

టీడీపీ హయాంలో 2018లో మినీ గోకులం పథకం కింద రైతులు నిర్మించుకున్న గోకులం షెడ్ల బిల్లులు నేటికీ చెల్లించలేదు. నాలుగు పశువులు ఉంటే రూ.1.5 లక్షలు, ఆరు పశువులకు రూ.1.8 లక్షలను షెడ్ల నిర్మాణాలకు గత టీడీపీ ప్రభుత్వం కేటాయించింది. దీంతో అప్పట్లో పాడి పోషకులు పెద్దఎత్తున షెడ్లను నిర్మించుకున్నారు. అయితే ఎన్నికలు జరిగి 2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో గోకులం షెడ్ల బిల్లులను పక్కనపెట్టేసింది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాలో దాదాపు రూ.50 కోట్లకు పైగా బిల్లుల బకాయిలు ఉన్నట్లు పశు సంవర్ధకశాఖ లెక్కలు తెలియజేస్తున్నాయి. బిల్లులు చెల్లించాలని రైతులు పలుమార్లు ఆందోళన చేసినా వైసీపీ ప్రభుత్వం స్పందించలేదు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టడంతో బిల్లులు చెల్లించి తమకు న్యాయం చేస్తుందని రైతులు గంపెడు ఆశతో ఎదురుచూస్తున్నారు.

మొక్కజొన్నలో కత్తెర పురుగు

● రైతులు అప్రమత్తంగా ఉండాలి
● దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత రమేష్‌బాబు

అద్దంకిటౌన్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్ర వేత డాక్టర్ జి. రమేష్ బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని చిన్నకొత్తపల్లి, కొత్తరెడ్డిపాలెం, శింగరకొండపాలెం గ్రామాలల్లో సాగు చేస్తున్న మొక్కజొన్న పంటను వ్యవసాయ అధికారులు, రైతులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతు కత్తెర పురుగు నివారణ కోసం క్లోరిపైరీపాస్ 50శాతం ఈసీ 500 ఎంఎల్ ఎకరాకు లేదా న్యూవలరాన్ 10శాతం ఈసీ ఎకరాకు 100 ఎంఎల్ మొవ్వులో పడేటట్లు పిచికారీ చేసుకోవాలని తెలిపారు. లేత మొక్కజొన్నలో భాస్వరం లోపం కనిపిస్తున్నదని, దీని నివారణకు 19.19.19 పాకెట్స్ 1 కేజీ ఎకరాకు పిచికారీ చేసుకోవాలన్నారు. భాస్వరం లోపం ఉన్న మొక్కల ఆకులు లేత వంకాయ రంగులో కనిపిస్తాయని, చలి వాతావరణం ఉన్నప్పుడు ఈ లోపం కనిపిస్తుందన్నారు. వారి వెంట డీఆర్‌సీ వ్యవసాయ సహాయ సంచాలకులు రత్నకుమారి, బాపట్ల శాస్త్రవేత ఉషా, అద్దంకి సహాయ వ్యవసాయ సంచాలకులు కె. ధనరాజ్, మండల వ్యవసాయ అధికారి క్రొత్రపాటి వెంకటకృష్ణలు ఉన్నారు.



మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత డాక్టర్ జి. రమేష్‌బాబు, తదితరులు



దైవాలరావూరులో శనగ పంటను పరిశీలిస్తున్న సైంటిస్ట్ డాక్టర్ జి. రమేష్‌బాబు,ఏడీఏ కె.ధనరాజ్‌లు

పంట మార్పిడి అవసరం

మేదరమెట్ల :శనగ పంటలో ఎండు తెగులును పంట మార్పిడేతోనే అరికట్టవచ్చునని కృషి విజ్ఞాన కేంద్రం సైంటిస్ట్ డాక్టర్ జి. రమేష్‌బాబు తెలిపారు. శుక్రవారం మండలంలోని దైవాలరావూరు, బొల్లవరప్పాడు గ్రామాల్లో ఎండు తెగులు సోకిన శనగ పంటను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా రమేష్‌బాబు మాట్లాడుతూ ఎండు తెలుగు సోకిన పంటకు బావిస్టన్ ఎకరానికి 250 గ్రాములు పిచికారీ చేయాలన్నారు. శాఫ్ ఎకరానికి అరకేజి పిచికారీ చేయాలన్నారు. తెలుగు సోకిన మొక్కలను పీకి దూరంగా వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ కె. ధనరాజ్, ఏవో శ్రీనివాసరావు, వీఏవో ప్రత్యూష, రైతులు పాల్గొన్నారు.

శనగ, మొక్కజొన్న పంటల పరిశీలన

మార్టూరు : బొల్లాపల్లి గ్రామంలోని శనగ, మొక్కజొన్న పంటలను బాపట్లలోని ఏరువాక కేంద్రం కో ఆర్డినేటరు ఎం. ఉష, జిల్లా శిక్షణా కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు టి. రత్నకుమారిలు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా శనగ పంటలో వచ్చే తెగుళ్లు, మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణకు రైతులు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అంజిరెడ్డి, విస్తరణ అధికారి మౌలాలి, రైతు సంఘం నాయకులు వీరవల్లి కృష్ణమూర్తి, ఇందుర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగించుకోవాలి



సోపిరాలలో గోకులంను ప్రారంభిస్తున్న సర్పంచ్ ఆత్మారావు, వీరయ్య

చినగంజాం, జనవరి 10(ఆంధ్రజ్యోతి) :పశు పోషకులకు ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలను వినియోగించుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని టీడీపీ మండల అధ్యక్షులు పొద వీరయ్య, చినగంజాం గ్రామ సర్పంచ్ రాయని ఆత్మారావులు అన్నారు. మండలంలోని చినగంజాం గ్రామ పంచాయతీ పరిధిలోని సోపిరాల, పూలవారిపాలెం గ్రామాల్లో ఉపాధిహామీ పథకం నిధులతో నూతనంగా నిర్మించిన గోకులం షెడ్డులను శుక్రవారం వారు ప్రారంభించారు. పాడి పరిశ్రమకు చేయూతను ఇచ్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో ఏ.శ్రీనివాసమూర్తి అన్నారు. కార్యక్రమంలో చినగంజాం గ్రామ ఉప సర్పంచ్ చెరుకూరి రాఘవయ్య, పంచాయతీరాజ్ ఏఈ డి.దాసు, ఏపీవో జె.లక్ష్మీదేవి, టెక్నికల్ అసిస్టెంట్‌లు పి.రాజశేఖర్, ఎస్.సుదర్శన్, ఎల్.ఏ.ప్రసన్న, కే.మారుతి, ఫీల్డ్ అసిస్టెంట్ బడుగు రమేష్, టీడీపీ నాయకులు సయ్యద్ అబ్దుల్ కలాం అజాద్, సందు శ్రీనివాసరావు, ధర్మవరపు ఏసు నారాయణ, నరహరి శ్రీనివాసరావు, ఎం.పద్మావతి, షేక్.జిలాని, గంటా వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నక్కబొక్కలపాడులో గోకులం షెడ్‌ను ప్రారంభిస్తున్న ఎంపీడీవో కుసుమకుమారి

ఇంకొల్లులో ప్రారంభం

ఇంకొల్లు : మండలంలో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులతో నిర్మించిన పశువుల షెడ్లను శుక్రవారం ఎంపీడీవో శ్రీనివాసరావు ప్రారంభించారు. మండలంలోని గంగవరం, సూదివారిపాలెం, ఇడుపులపాడు,నక్కలపాలెం గ్రామాలలో మొత్తం 10 పశువుల షెడ్లను ఈ నిధులతో నిర్మించామని ఏపీఎం రేణుక తెలిపారు. వీటిని పశుపోషకులు సక్రమంగా సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ స్థాయి నాయకులు పేర్ని బాపయ్య, కోట కృష్ణారావు, చక్రవర్తి, కరి వీరాంజనేయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గోకులం షెడ్‌లతో పాడి పరిశ్రమ వృద్ధి

బల్లికురవ : ప్రభుత్వం ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టిన గోకులం షెడ్లతో గ్రామాలలో పాడి పరిశ్రమ వృద్ధి చెందుతుందని ఎంపీడీవో కె. కుసుమకుమారి పేర్కొన్నారు. మండలంలోని నక్కబొక్కలపాడు, బల్లికురవ గ్రామాలలో నూతనంగా నిర్మాణం పూర్తి అయిన గోకులం షెడ్‌లను ఎంపీడీవో ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతు అన్ని గ్రామాలలో రైతులకు ఉపయెగ పడేలా సబ్సిడీపై గోకులం షెడ్లు మంజూరు చేశామని తెలిపారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పలు గ్రామాలలో ఎక్కువ మంది గోకులం షెడ్ల కోసం దరఖాస్తులు చేసి ఉన్నారని వారికి రానున్న రోజుల్లో ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రమాదేవి, సర్పంచ్ దూళిపాళ్ల బుల్లిరామయ్య, ఉపాధి హామీ పథక సిబ్బంది, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నిషేధిత జాబితాలో భూములు రైతులకు చెందేలా చర్యలు

ఎమ్మెల్యే విజయ్‌కుమార్

మద్దిపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): నిషేధ జాబితాలో అన్యాయంగా ఉన్న భూములు రైతులకు చెందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బీ ఎన్.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం కొలచనకోటలో జరిగిన గ్రా మసభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. గ్రామంలో రీసర్వే కార్యక్రమాన్ని రెవెన్యూ అధికారులు ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని, నిషిద్ధ జాబితాలో ఉన్న వివాదాస్పద భూములపై ప్రభుత్వ న్యాయపరమైన సలహా లు తీసుకుని సంబంధిత రైతులకు అన్ని విధాల న్యాయం జరిగేలా చూడా లని చెప్పారు. వైసీపీ హయాంలో భూ యజమానులను ఇబ్బంది పెట్టి జగన్ బొమ్మలతో హద్దురాళ్లు వేశారని, వాటిని నిషిద్ధ జాబితాలో చేర్చారని ఆయన చెప్పారు. ఈ నెల 20వ తేదీ నుంచి ఎంపిక చేసిన గ్రామంలో భూ ములు రీ సర్వే చేస్తారనాన్నరు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మండవ జయంత్‌బాబు ఎంపీటీసీ అద్దేపల్లి దుర్గాభవాని, క్లస్టర్ ఇన్‌చార్జి దే వబత్తిన ప్రసాద్, తహసీల్దార్ సృజనకుమార్, ఆర్ఐ రమణయ్య, బీజేపీ మండల అధ్యక్షుడు రమణారావు, మోపర్తి లాల్ బహదూర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్ఎస్‌పాడు ఎమ్మెల్యే విజయ్‌కుమార్

దేవస్థాన విశ్రాంత భవనం ప్రారంభం

వల్లవరంలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో నిర్మించిన విశ్రాంతి భవనాన్ని ఎమ్మెల్యే బీఎన్.విజయ్‌కువమార్ శుక్రవారం ప్రారంభించా రు. ముక్కోటి ఏకాదశి రోజున ప్రారంభించటం ఆనందంగా ఉందన్నారు. అ నంతరం స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో మండవ జయంత్ బాబు, మార్నేని రాఘవరావు, వరహాలచౌదరి, వడ్డంపూడి శ్రీనివాసరావు, ఎంపీటీసీ వీరాంజనేయులు, మార్నేని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గంధ మహోత్సవం

ఒంగోలు(కల్చరల్), జనవరి 10(ఆంధ్రజ్యోతి): హజరత్ సయ్యద్ గొరె మ స్తాన్ ఆవులియా 46వ గంధ మహోత్సవం శుక్రవారం రాత్రి ఒంగోలులోని మస్తాన్ దర్గా జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ హా జరయ్యారు. స్థానిక గోపాల్‌నగరం 1వ లైనులోని పూరిమిట్ల కృష్ణ ఇంటి నుంచి పూల పల్లకి మీద గంధ మహోత్సవం ఊరేగింపుగా దర్గా వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ గంధ మ హోత్సవంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు. శనివారం సాయంత్రం 6 గంటలకు అఖండ దీపారాధన, రాత్రి 10 గంటలకు మిలాధే షరీఫ్, 12వ తేదీన 8 గంటలకు తహలీల్ ఫాతెహా కార్యక్రమాలు జరుగుతాయని నిర్వా హకుడు పూరిమిట్ల హజరత్‌బాబా తెలిపారు.



పున్నయ్యచౌదరి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నిస్వార్థ నాయకుడు పున్నయ్యచౌదరి

మద్దిపాడు, జనవరి 10(ఆంధ్రజ్యోతి): నిస్వార్థ రాజకీయ నాయకుడు మోపర్తి పున్నయ్యచౌదరి అని వైసీపీ మండలాధ్యక్షుడు మండవ అప్పా రావు పేర్కొన్నారు. శుక్రవారం మద్దిపాడు మండల పరిషత్ కార్యాలయం సమీపంలో మోపర్తి పున్నయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా ని ర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ 30 సంవత్సరాలు మద్దిపాడు సమితి ప్రెసిడెంట్‌గా పున్నయ్యచౌదరి నిస్వార్థ సేవలు అందిం చారన్నారు. సర్పంచుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జి.వీరభద్రాచారి మాట్లాడుతూ బడుగుల జీవనోపాధి కోసం పున్నయ్యచౌదరి ప్రభుత్వ ఉ ద్యోగాలు ఇప్పించారన్నారు. కార్యక్రమంలో మోపర్తి సందీప్, సిద్ధార్థ, డొక్కా కాసిం, గంగిశెట్టి నరసింహారావు, పర్వత

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

ఒంగోలు కలెక్టరేట్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఫార్మాసిస్టుల సమస్యలను పరిష్కరించేందు కు చర్యలు తీసుకుంటానని తెలిపారు. అనంతరం అసోసియేషన్ క్యాలెం డర్‌ను ఆవిష్కరించారు. డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లును అసోసియేషన్ నా యకులు సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జె.రవికిరణ్, కె.రత్నాకర్‌బాబు, పి.సూర్యప్రగతి, వెంకట్రావు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో వెంకటేశ్వర్లు

రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించండి

- డీఎస్పీ ఎండి మొయిన్



చీరాల డీఎస్పీ ఎండి మొయిన్

చీరాలటౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతిని పురస్కరించుకుని వాహనదారుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని, ప్రజలు, వాహన దారులు జాగ్రత్తలు పాటించాలని చీరాల డీఎస్పీ ఎండి మొయిన్ అన్నారు. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని డీఎస్పీ స్పందించారు. ద్విచక్ర వాహనదారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలన్నారు. ఓవర్ టేక్ చేయకుండా పరిమితితోనే వాహనాలు నడపాలన్నారు. అలాగే సెల్‌ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి, త్రిబుల్ రైడింగ్ చేయరాదని హెచ్చరించారు. కారు నడిపేవారు సీటు బెల్టు ధరించాలన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

మేదరమెట్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): సంక్రాంతి పండుగకు స్వగ్రామాలకు వెళ్లే వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని మోటర్ వైహికిల్ ఇన్‌స్పెక్టర్ ప్రసన్న తెలిపారు. శుక్రవారం రాత్రి జాతీయ రహదారిలో తిమ్మనపాలెం వద్ద తరచూ ప్రమాదాలు జరిగే ప్రాంతాలను టోల్ గేట్ మేనేజర్ గిరిబాబు, మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్రవాహనంపై కుటుంబంతో వెళ్లరాదన్నారు. కారు నడిపే వారు ఖచ్చితంగా సీటు బెల్టు ధరించాలని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవ్ చేయరాదని సూచించారు. రాత్రి వేళల్లో మంచు అధికంగా కురుస్తున్నందున తక్కువ వేగంతో వెళ్లాలన్నారు. రోడ్డు మార్జిన్‌లో ఎక్కడా వాహనాలు నిలపరాద అన్నారు. జాతీయ రహదారిపై రోడ్డు దాటే వ్యక్తులు, ద్విచక్రవాహనదారులు వెనుక వచ్చే వాహనాలను గమనించి రోడ్డు దాటాలన్నారు. పండుగలకు కుటుంబాలతో వెళ్లేవారు నిబంధనలు పాటించి గమ్యం చేరాలని ఆమె కోరారు.



నేతన్నల సమస్యలు తెలుసుకుంటున్న కూటమి నాయకులు

సమస్యలు చెప్పుకుందాం.. పరిష్కరించుకుందాం..

● గ్రామనడకలో కూటమి నేతలు

వేటపాలెం(చీరాల), జనవరి 10(ఆంధ్రజ్యోతి) : మన సమస్యలను చెప్పుకుందాం.. పరిష్కరించుకుందాం.. అందుకు ఎమ్మెల్యే కొండయ్య, టీడీపీ చీరాల నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్‌లు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తారని కూటమి నేతలు పేర్కొన్నారు. మండల పరిధిలోని పందిళ్లపల్లిలో శుక్రవారం గ్రామనడక పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులనుంచి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు పి. బాలచంద్ర, ఆర్.కె నాయుడు, పి. శ్రీనివాసరావు, సాయి, లింగమూర్తి, లోకేష్, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.



మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు పూలబొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్యే ఏలూరి, ఆయన తనయుడు దివ్వేష్

మంత్రి జన్మదిన వేడుకల్లో ఏలూరి

పర్చూరు, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : రెవెన్యూ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ జన్మదిన వేడుకల్లో పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఆయన తనయుడు దివ్వేష్ పాల్గొని విజయవాడలోని మంత్రి నివాసంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అనగాని దివ్వేష్‌ను ఆప్యాయంగా పలుకరించి అభిమానం చాటుకున్నారు. ఎమ్మెల్యే ఏలూరితోపాటు, పర్చూరు నియోజకవర్గంలోని పలువురు టీడీపీ నాయకులు అనగానికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



బాధిత యువకుడికి సాయం అందజేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

బాధిత యువకుడికి సాయం

మార్టూరు,జనవరి10 (ఆంధ్రజ్యోతి):స్థానిక గొట్టిపాటి నగర్‌లో నివాసం ఉంటూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పఠాన్ జబ్బార్ అనే యువకుడికి శుక్రవారం హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు 20 వేల రూపాయల నగదుతో పాటు బియ్యాన్ని అందజేశారు. హెల్పింగ్‌హాండ్స్ సంస్థకు చెందిన పఠాన్ ఖాదర్‌వలి,పఠాన్ సలీం, ఎస్‌కెబాషా, రహీం, ఎస్‌కె ఖలేషా, విజయసాయికుమార్ తదితరులు కలిసి సాయం అందించారు.

వృద్ధులకు అన్నదానం

స్థానిక వెంకయ్య ఆశ్రమంలో శుక్రవారం గన్నెపూడి భావన్నారాయణ గాయత్రి దంపతులు తమ కుమార్తె, కుమారుడు జన్మదినం సందర్భంగా వృద్ధులకు అన్నదానం చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

నేడు పోలీసు ఔట్‌పోస్టు ప్రారంభం

ఇంకొల్లు,జనవరి 9,(ఆంధ్రజ్యోతి): ఇంకొల్లు స్తూపం సెంటర్‌లో రోటరీక్లబ్ ఆఫ్ ఇంకొల్లు సెంట్రల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసు ఔట్‌పోస్టును శనివారం ప్రారంభించనున్నారు. ఈ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథులుగా పర్చూ రు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు,రోటరీక్లబ్ 3,150 గవర్నర్ కొత్రగడ్డ శరత్‌చౌదరి, బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి హాజరుకానున్నట్లు రోటరీ ప్రతినిధులు తెలిపారు.

అవీ..ఇవీ



తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు, కార్యకర్తలు

అర్హులైన పేదలకు నివేశన స్థలాలు మంజూరు చేయాలి

● సీపీఐ, ఏఐటీయూసీ డిమాండ్

చీరాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ నివేశన స్థలాలతో పాటు గృహాలు నిర్మించాలని కోరుతూ సీపీఐ, సీఐటీయూ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ముందుగా ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ కార్యాలయం నుంచి పట్టణంలో ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయానికి చేరారు. అక్కడ తమ డిమాండ్లతో కూడిన నినాదాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ అర్జున్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ, సీఐటీయూ బాధ్యులు బత్తుల శామ్యూల్, మేడ వెంకట్రావు, ఏ. బాబూరావు, ప్రకాష్, పైడయ్య, దుర్గాప్రసాద్, శ్రీమన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ కార్యాలయం ఎదుట రిలే దీక్షలలో పాల్గొన్న కార్మికులు

మున్సిపల్ కార్మికుల రిలే దీక్షలు

అద్దంకిటౌన్, జనవరి 10(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులకు సమ్మె కాలంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు తంగిరాల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికులు రి లే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ నాయకులు డి. గంగాధర్ ప్రారంభించారు. మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిశీలించి పరిష్కరించాలని, కార్మికులు ఆందోళన, పోరాటాలకు తమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ విభాగం కార్మికులు పది మంది రి లే దీక్షలు కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆదాం, అద్దంకి మున్సిపల్ వర్కర్స్ కార్యదర్శి జి. బీష్మా , అలివేలమ్మ, ఇంజనీరింగ్ విభాగం నాయకులు శామ్యూలు, వి.జాన్ కె. మారుతి, డి. జాషువా, మార్కు, లక్ష్మీనారాయణ, అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శక్తి ఆరాధన కొలుపు మహోత్సవం

పంగులూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని చందలూరు గ్రామంలో మహాలక్ష్మి అమ్మవారి కొలుపు మహోత్సవం మూడవరోజు శుక్రవారం వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అమ్మవారికి అలంకరణ చేపట్టి గౌరీ దేవత కలశము, మల్లన్న , త్రిశక్తి స్వరూపిణితో గణాచారి గ్రామోత్సవం చేపట్టారు. గ్రామంలోని ప్రజలందరూ క్షేమంగా ఉండాలని, పాడి పంటలతో శోభిల్లాలని కోరుతూ ఉమా మూలమంత్రం జపిస్తూ కళ్లు మూసుకుని పురవీధులలో గ్రామోత్సవం చేస్తూ అమ్మవారిని పుర ప్రవేశం గావించారు. వేదమూర్తివర్యులు చల్లా సత్యనారాణశాస్త్రి, పలువురు వేద పండితులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. గ్రామోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి అభిముఖంగా పూలు, తమలపాకులు సమర్పిస్తూ మొక్కులు తీర్చుకుంటూ భక్తిని చాటారు.

వేలం ప్రకటన

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) అద్దంకి వారి కోర్టు నందు

E.P. No. 28/2017 in O.S.No. 228/2016

Between

సూరాబత్తుని రామకోటేశ్వరరావు ..... డి.హెచ్.ఆర్.

-Vs-

మాలెంపాటి మౌనిక ..... జె.డి.ఆర్.

పై నెంబరు అమలు పిటీషన్ నందు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తులలోని 1/3 వంతు భాగములను పై కోర్టు వారు ది. 31-01-2025న ఉదయం గం॥ 10:30ని॥లకు పై కోర్టు నందు బహిరంగ వేలము జరుపనున్నారు. కావున కావలసిన వారు సదరు కోర్టు వారి షరతులకు లోబడి వేలం పాటను పాడుకొనవచ్చును. **షెడ్యూలు :**

ఐటం నెం.1 : ప్రకాశం జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా), నరసరావుపేట రి.డి., నరసరావుపేట సబ్.డి. సంతమాగులూరు మండలం, తంగేడుమల్లి రెవిన్యూ గ్రామమునందలి తంగేడుమల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని డి.నెం. 266/A రు నందలి య. 1-50 ట్లు భూమికి హద్దులు. **తూర్పు :** డొంక, **పడమర :** మాలెంపాటి వెంకటేశ్వరరావు గారి భూమి, **ఉత్తరం :** ముప్పాళ్ళ శివయ్య గారి భూమి, **దక్షిణం :** మాలెంపాటి శ్రీనివాసరావు గారి భూమి, ఈ హద్దుల మధ్య గల 1/3 వంతు భూమి.

డి.హెచ్.ఆర్. విలువ : రూ. 4,50,000/-
అమీనా గారి విలువ : రూ. 5,00,000/-
మార్కెట్ విలువ : రూ. 7,50,000/-

ఐటం నెం.2 : ప్రకాశం జిల్లా (ప్రస్తుతం బాపట్ల జిల్లా), నరసరావుపేట రి.డి., నరసరావుపేట సబ్.డి. సంతమాగులూరు మండలం, తంగేడుమల్లి రెవిన్యూ గ్రామమునందలి తంగేడుమల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని డి.నెం. 199/LB రు నందలి య. 1-50 ట్లు భూమికి హద్దులు. **తూర్పు :** కాలువ, **పడమర :** ముప్పాళ్ళ అంజయ్య గారి భూమి, **ఉత్తరం :** ముప్పాళ్ళ ఆదినారాయణ గారి భూమి, **దక్షిణం :** మాలెంపాటి కృష్ణారావు గారి భూమి, ఈ హద్దుల మధ్య గల 1/3 వంతు భూమి.

డి.హెచ్.ఆర్. విలువ : రూ. 4,50,000/-
అమీనా గారి విలువ : రూ. 5,00,000/-
మార్కెట్ విలువ : రూ. 7,50,000/-

//శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం//

Date of Sale : 31-01-2025
Further Hearing : 07-02-2025

అనమనమూడి అజయ్ బాబు B.Sc, B.L
డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది.
వినుకొండ - 522647, సెల్ : 94408 63275

St. ANN'S COLLEGE OF PHARMACY

Vetapalem (M), CHIRALA – 523 187, Bapatla District, A.P

Applications are invited for admission into 1st B.pharmacy Spot & Category B seats under Management quota.

UG Courses	B. Pharmacy
Spot Admission Vacancy in 'A' Category	08
Vacancy in 'B' Category	30

Interested Candidates may submit the application in person/online along with copies of certificates on or before 17.01.2025. Admissions shall given as per the guidelines of APSCHE. Further details visit www.sacet.ac.in/sacp.

Sd/- PRINCIPAL

For Details Contact: 9848051026; 9848370999; 9000021179

సీసీ రోడ్ల పర్సంటేజీల్లో తగ్గేదేలే

కొన్నిచోట్ల ముందుగానే వసూళ్లు

ఉన్నతాధికారులకు భాగం

స్థానిక అధికారులకు బిల్లులు వచ్చాక..

ఆందోళన చెందుతున్న టీడీపీ నేతలు

జీఎస్టీ, సీనరేజ్ పోను పనులు జరిగేది

75 శాతం నిధులకే

జమలో ఆలస్యంతో ఆందోళన





బల్లికురవ మండలంలో వేసిన సీసీ రోడ్డు (ఇన్‌సెట్లో) అద్దంకి మండలంలో వేసిన సీసీ రోడ్డు

అద్దంకి/బల్లికురవ, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జాతీయ ఉపాధి హామీ నిధులతో గ్రామాలలో వేస్తున్న సీసీ రోడ్లు పదికాలాల పాటు గుర్తుండేలా నాణ్యతగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పలు సందర్భాలలో అన్నారు. అయితే క్షేత్ర స్థాయిలో అధికారుల తీరుతో నాణ్యతతో పనులు చేస్తే నేతలు అప్పుల పాలు అయ్యే పరిస్థితి నెలకొంటుందని ఆందోళన చెందుతున్నారు. సీసీ రోడ్ల నిర్మాణంలో పనులు చేసిన నేతలకు మిగిలేది పెద్దగా ఉండదనేది బహిరంగ రహస్యం. అయినప్పటికీ అధికారులు మాత్రం తమకు ఇచ్చే పర్సంటేజీల విషయంలో తగ్గేదేలే అన్నట్లుగా వ్యవహరిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ క్రమంలో అద్దంకి నియోజకవర్గంలో సుమారు రూ.20 కోట్ల ఉపాధి నిధులతో సీసీ రోడ్లు, సైడ్ డ్రైన్‌లు తదితర పనులు జరుగుతున్నాయి. ప్రతి గ్రామంలో 10 నుంచి 20లక్షల రూపాయలకు పైగానే నిధులతో అధికారపార్టీ నేతలు పనులు చేస్తున్నారు. ఇప్పటికే కొన్ని పనులు పూర్తయ్యాయి. మరి కొన్ని పనులు జరుగుతున్నాయి. ఆయా పనులకు సంబంధించి అధికారులు ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. రూ.10లక్షల పనులకు సంబంధించి జీఎస్టీ, సీనరేజ్ తదితర పన్నులు పోను రూ.7.20 లక్షలు మాత్రమే పనులు జరుగుతున్నాయి. అందుకు గాను క్షేత్ర స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు సుమారు 7 నుంచి 10 శాతం పర్సెంటేజీ (మామూళ్ల) రూపంలో వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ క్రమంలో ఒక్కో పనికి సంబంధించి రూ.60 వేల నుంచి రూ.70వేలు మామూళ్ల రూపేణా చెల్లించాల్సిన పరిస్థితి నెలకొందని పనులు చేస్తున్న అధికార పార్టీ నేతలు పలువురు వాపోతున్నారు. కొన్ని మండలాలలో అధికారులు పనులు ప్రారంభించే ముందే తమకు ఇవ్వాల్సిన మాముళ్ల తీసుకుంటున్నట్లు తెలుస్తుంది. మరి కొంత మంది మాత్రం ఉన్నతాధికారులకు చెల్లించే మామూళ్ల మాత్రం ముందుగా చెల్లించి, అధికారుల మాముళ్ల మాత్రం బిల్లులు జమ అయిన తరువాత తీసుకుంటున్నట్లు సమాచారం. డివిజన్ స్థాయిలో పనులు పర్యవేక్షణ చేసే అధికారి మాత్రం తాను పదవీ విరమణకు దగ్గరలో ఉన్నానని ముందుగానే మరీ ముక్కు పిండి వసూలు చేస్తున్నట్లు తెలుస్తుంది.

ప్రారంభంలో చేసిన పనులకు సంబంధించి బిల్లులు వెంట వెంటనే జమ కాగా, ప్రస్తుతం నాలుగైదు వారాల నుంచి ఆలస్యం అవుతున్నట్లు నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అసలే సీసీ రోడ్ల నిర్మాణంలో ఖర్చులు పోను మిగిలేది అంతంత మాత్రమే కాగా, అధికారులకు మాముళ్ల రూపేణా ముందుగానే ఇవ్వాల్సిరావడం, బిల్లులు ఆలస్యం అవుతుండడంతో అప్పులు తెచ్చి చేసిన పనులకు వడ్డీలు కూడా రావని పలువురు ఆందోళన చెందుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి ఉపాధి హామీ పనులకు మాముళ్ల గోల నుంచి విముక్తి కల్పించాలని, వెంటనే బిల్లులు జమ అయ్యేలా చర్యలు చేపట్టాలని పలువురు నేతలు కోరుతున్నారు.

భక్తి శ్రద్ధలతో ముక్కోటి ఏకాదశి

● ఆలయాలకు పోటెత్తిన భక్తులు ● విశేషపూజలు



కాకాణిపాలెం రంగనాయకస్వామి దేవాలయం వద్ద బారులు తీరిఉన్న భక్తులు



ప్రత్యేక అలంకరణలో రంగనాయకస్వామి

అద్దంకి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : వైకుంఠ ఏకాదశిని భక్తులు శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పలు దేవాలయాలు భక్తులతో కిట కిటలాడాయి. అద్దంకి పట్టణంలోని కాకాణిపాలెం రంగనాయకస్వామి దేవాలయంలో భక్తులు వేకువ జామునుంచే ఆలయాలలో బారులు తీరారు. అద్దంకి పట్టణంతో పాటు పలు గ్రామాల నుంచి వచ్చిన భక్తులు రంగనాయకస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం రాత్రి కాకాణిపాలెంలోని మండపం వద్ద ముక్కోటి ఏకాదశిని పురస్కరించుకుని ప్రదర్శించిన కోలాటం, బృందావన భజన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సింగరకొండ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం, లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంతో పాటు అద్దంకి పట్టణంలోని మాధవస్వామి దేవాలయం, కన్యకాపరమేశ్వరి దేవాలయం తదితర దేవాలయాలలో ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మేదరమెట్లలోని వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద బారులు తీరిన భక్తులు



చీరాలలో గరుడ వాహనంపై స్వామి ఊరేగింపు

పంగులూరులో

పంగులూరు : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం మండల ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా అవధూతేంద్ర భక్త సమాజం రామనామం జపిస్తూ సప్తాహం చేపట్టారు.

బల్లికురవలో..

బల్లికురవ :మండలంలోని కొణిదెన గ్రామంలో ఉన్న చెన్నకేశవస్వామి దేవాలయంలో అర్చకస్వామి అయినవోలు శోభనాచార్యులు ఆధ్వర్యంలో స్వామి వారిని ఉత్తర ద్వార దర్శనంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గుంటుపల్లి, ముక్తేశ్వరం, సూరేపల్లి, వైదన, కొప్పెరపాడు, చెన్నుపల్లి, అంబడిపూడి, కొమ్మినేనివారిపాలెం గ్రామాల పరిధిలో ఉన్న దేవాలయాలలో హరే రామ సంకీర్తనంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొన్ని గ్రామాలలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

మేదరమెట్లలో

మేదరమెట్ల : వైకుంఠ ఏకాదశి సందర్భంగా మేదరమెట్లలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం వద్ద పెద్ద సంఖ్యలో భక్తులు క్యూలో నిలబడి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు.

చీరాలలో

చీరాలటౌన్ : పట్టణంలోని వీర రాఘవ స్వామి దేవస్థానం ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్వామి ఊరేగింపు జరిగింది. ఉత్తర ద్వార దర్శనం అనంతరం నగరోత్సవం నిర్వహించారు. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భక్తులతో ఆలయాలు కిటకిట

పర్చూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వైష్ణవాలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. వేకువ జామునుంచే పెద్ద ఎత్తున భక్తులు స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మండలంలోని ఉప్పుటూరు గ్రామంలోని పురాతన శ్రీవేంకటేశ్వర ఆలయంలోని స్వామివార్లను పర్చూరు కోర్టు న్యాయాధికారులు శాంతి, ప్రశాంతి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పర్చూరు గంగా పార్వతి, సమేత భీమేశ్వర స్వామివార్ల ఆలయంలో పూజాకార్యక్రమాల అనంతరం స్వామివార్ల గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. అదేవిధంగా శ్రీవేణుగోపాలస్వామివారి ఆలయంలో స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి మహిళా భక్తుల సారథ్యంలో 101 కలశాలతో గ్రామోత్సవం చేపట్టారు. అలాగే మండలంలోని చెరుకూరు గ్రామంలోని శ్రీ త్రివిక్రమ అగస్తేశ్వరస్వామివారి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లకు గ్రామోత్సం నిర్వహించారు.



మార్టూరులో చెన్నకేశవస్వామిని ఉత్తరద్వారం ద్వారా పూజలు చేస్తున్న భక్తులు

మార్టూరులో..

మార్టూరు : ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం స్థానిక చెన్నకేశవస్వామి దేవస్థానంలో స్వామిని ఉత్తరద్వారం ద్వారా భక్తులు దర్శించుకొని పూజలు చేశారు. దేవస్థానం ఆవరణలో ఉన్న ఆంజనేయ స్వామి రాతి ముఖ మండపం వద్ద కూడా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఇసుకదర్శి పాండురంగ స్వామి వారి దేవస్థానంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ద్రోణాదుల గ్రామంలో కోదండ రామస్వామిని భక్తులు ఉత్తర ద్వారం నుంచి దర్శనం చేసుకున్నారు.

యద్దనపూడిలో..

యద్దనపూడి మండలం వింజనంపాడు గ్రామంలో శ్రీసీతారామదేవస్థానంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా సీతారాముల విగ్రహాలను, వినాయకుని గుడిని ప్రత్యేకంగా అలంకరించారు.

చినగంజాంలో

చినగంజాం :మండల పరిధిలోని గ్రామాల్లో ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని భక్తులు భక్తి శ్రద్ధలతో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. వేకువజాము నుంచే వైష్ణాలయాల్లో దేవతామూర్తులను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. పెదగంజాం భూనీల సమేత భావనారాయస్వామి, కడవకుదురు గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న చెన్నకేశవ స్వామి, సీతా లక్ష్మణ హనుమత్ సమేత కోదండరామ స్వామి దేవస్థానం, సంతరావూరు లక్ష్మీ చెన్నకేశవ స్వామి, చినగంజాం భూదేవి శ్రీదేవి సమేత భావనారాయణస్వామి ఆలయాలు, నీలాయపాలెం, రాజుబంగారుపాలెం, మూలగానివారిపాలెం, మున్నంవారిపాలెం, చింతగుంపల్లి, గొనసపూడి తదితర గ్రామాల్లోని ఆలయాల్లో స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను వివిధ రకాల పూలమాలలతో, పట్టు వస్త్రాలతో అలకరించి ఉత్తర ముఖం వైపు ఉంచగా భక్తులు ఉత్తరద్వారం ద్వారా దర్శంచుకుని తరించిపోయారు. పూజలు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.



భావనారాయణస్వామికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు



పర్చూరులో శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు

వైకుంఠ ఏకాదశి పూజల్లో డాక్టర్ మహేంద్రనాథ్

వేటపాలెం(చీరాల) : వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజామును భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి ఆలయాలకు క్యూ కట్టారు. ప్రత్యేకంగా వైష్ణవ ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. వేటపాలెం వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో టీడీపీ నియోజకవర్గ అధికార ప్రతినిధి డాక్టర్ మహేంద్రనాథ్ పాల్గొన్నారు. అర్చకులు ఆయనను శాస్త్రోక్తంగా ఆశీర్వదించారు.



వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల్లో డాక్టర్ మహేంద్రనాథ్



వివరాలు వెల్లడిస్తున్న విద్యుత్ శాఖాధికారులు

విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు

చినగంజాం, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని చీరాల ఎగ్జిక్యూటవ్ ఇంజనీర్ కే.జాన్ థామస్ హెచ్చరించారు. మండల పరిధిలోని గ్రామాల్లో చీరాల విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటవ్ ఇంజనీర్ జాన్‌థామస్, విజిలెన్స్ డిప్యూటీ ఎగ్జిక్యూటవ్ ఇంజనీర్ పీవీఆర్ మల్లిఖార్జున్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖాధికారులు శుక్రవారం దాడులు నిర్వహించారు. ఆ శాఖాధికారులు 32 బృందాలుగా ఏర్పడి 64 మంది సిబ్బందితో వివిధ గ్రామాల్లో విద్యుత్ మీటర్ల నుంచి అక్రమంగా వినియోగం, అదనపు లోడు తదితర వాటిని తనిఖీ చేశారు. విద్యుత్‌ను అక్రమంగా వాడుకుంటున్న 52 మందిపై కేసులు నమోదు చేసి రూ.3,35,000లు అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీరాల, వేటపాలెం, పర్చూరు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటవ్ ఇంజనీర్లు బి.హరిప్రసాద్, జె.శ్రీనివాసులు, ఎం.రమేష్, చినగంజాం ఏఈ పడవల ఘనానారాయణ, అసిస్టెంట్ అకౌంట్స్ అధికారిణి పరిమళ ఫ్లోరెన్స్, చినగంజాం, పలు మండలాల విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



సర్వీస్ ప్రొవైడర్స్ మేళాలో మాట్లాడుతున్న మెప్మా సీఎంఎం కొండయ్య

ఆన్‌లైన్ సేవలతో ఆదాయం

● చీరాలలో సర్వీస్ రిజిస్ట్రేషన్ మేళా
● తొలిరోజు 202 మంది దరఖాస్తులు

చీరాల, జనవరి 10(ఆంధ్రజ్యోతి) : ఆన్‌లైన్ సేవల ద్వారా గృహ సేవకులు(పబ్లింగ్, విద్యుత్, గృహోపకరణాలు తదితరాలకు సంబంధించిన మరమ్మతులు చేసేవారు) యాప్ ద్వారా తమకున్న నైపుణ్యంతో ఉన్న ఊరిలో సేవలు అందిస్తూ ఆదాయం పొందవచ్చని మున్సిపల్ కమిషనర్ అబ్దుల్ రషీద్, మెప్మా సీఎంఎం కొండయ్యలు చెప్పారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మెప్మా విభాగంలో శుక్రవారం నిర్వహించిన సర్వీస్ ప్రొవైడర్స్ రిజిస్ట్రేషన్ మేళా సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా సర్వీస్ ప్రొవైడర్స్ కోసం కల్పించిన అవకాశాలను వివరించారు. తొలిరోజు 202 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కార్యక్రమంలో సీవోలు అరుణకుమారి, సుబ్బారావు, పట్టణ సమాఖ్య అధ్యక్షులు, రీసోర్స్ పర్సన్లు, దరఖాస్తుదారులు పాల్గొన్నారు.

క్రైం సమాచారం

రోడ్డు ప్రమాదంలో టీడీపీ నేత మృతి



సుబ్బయ్య (ఫైల్)

పంగులూరు, మేదరమెట్ల, జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అలవలపాడు గ్రామానికి చెందిన టీడీపీ నేత వజ్జా సుబ్బయ్య (58) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. ద్విచక్ర వాహనంపై శుక్రవారం ఉదయం అద్దంకి వెళ్లి తిరిగి వస్తుండగా 16వ నెంబరు జాతీయ రహదారిపై వెంకటాపురం సమీపంలో చిలకలూరిపేట వైపు వేగంగా వెళుతున్న కృష్ణాజిల్లా విసన్న పేటకు వెళ్తున్న కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో సుబ్బయ్య అక్కడికక్కడే మృతి చెందాడు. సుబ్బయ్యకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మృతుడి కుమారుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మేదరమెట్ల ఎస్ఐ మహమ్మద్ రఫీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీడీపీ నేతల సంతాపం

రోడ్డు ప్రమాదంలో సుబ్బయ్య మరణం పట్ల టీడీపీ నేతలు రావూరి రమేష్, కుక్కపల్లి ఏడుకొండలు సంతాపం తెలిపారు. సమాచారం తెలుసుకున్న మండల నేతలు గుర్రం ఆదిశేఖర్, షేక్ మస్తాన్‌వలి, బోరెడ్డి ఓబుల్‌రెడ్డి, కోమటి ప్రసాద్‌లు మృతదేహాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని వృద్ధుడి మృతి

మేదరమెట్ల, జనవరి 10(ఆంధ్రజ్యోతి): జాతీయ రహదారిలో కొరిశపాడు ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు దాటుతున్న వృద్ధుడిని గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతి చెందాడు.కొరిశపాడు గ్రామానికి చెందిన డి. నారాయణ(65) పొగాకు బ్యారన్‌ల వద్ద పనిచేస్తున్నాడు. శుక్రవారం రోడ్డు దాటుతున్న నారాయణను గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. 108 అంబులెన్స్‌లో ఒంగోలు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు.


మార్టూరులో రెండిళ్లలో చోరీ

● మరో ఇంటిలో సీసీ ఫుటేజీ ధ్వంసం



చిందరవందరగా వేసిన బీరువాలోని దుస్తులు

మార్టూరు,జనవరి10(ఆంధ్రజ్యోతి):గుర్తు తెలియని వ్యక్తులు శుక్రవారం వేకువజామున మార్టూరులోని రామ్‌నగర్‌లో రెండు నివాసగృహాలలో చోరీకి పాల్పడ్డారు. అంతేగాకుండా మరో ఇంటిముందు ఉన్న రెండు సీసీఫుటేజీలను ధ్వంసం చేయడంతో పాటు మరో ఇంటిలో చోరీకి ప్రయత్నించారు. యద్దనపూడి మండలం యనమదల గ్రామ పంచాయతీ కార్యదర్శి రాణి, మార్టూరు విద్యాశాఖలో సీఆర్‌పీగా పనిచేస్తున్న రమేష్ దంపతులు మార్టూరులో రామ్‌నగర్‌లో నివాసం ఉంటున్నారు.వారు గత నాలుగురోజుల నుంచి రమేష్ స్వగ్రామమైన ద్రోణాదుల గ్రామంలో ఉంటున్నారు. అతని ఇంటి తలుపులకు ఉన్న తాళం పగులగొట్టిన అగంతుకుడు ఇంటిలోకి ప్రవేశించి బీరువా తలుపులు తెరచి అందులోని వస్తువులను చిందరవందరగా మంచంపై వేశారు. అంతేగాకుండా వారి ఇంటి ఎదురుగా ఉన్న మరో ఇంటిలో ఎవరూ లేకపోవడంతో తలుపులు తెరిచి దొంగతనానికి పాల్పడ్డాడు. అనంతరం షేక్ షారూక్ అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించగా ఏఎస్ఐ బాషా పోలీసు సిబ్బందితో కలిసి వచ్చి చోరీ జరిగిన ఇళ్లను పరిశీలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేస్తున్నారు.





బిట్రగుంట : కొండబిట్రగుంటలో

కావలి : బృందావనం కాలనీలో..

నెల్లూరు రూరల్ : నృసింహ కొండపై



నెల్లూరు : ఉత్తర ద్వారం నుంచి వెలుపలికి వస్తున్న రంగనాథుడిని దర్శించు కుంటున్న భక్తులు

నెల్లూరు : రంగనాథుడి దర్శనం కోసం బారులు తీరిన భక్తజనం

రాపూరు : పెంచలకోనలో స్వర్ణ గరుడుడిపై కొలువుదీరిన నృసింహుడు

మోక్షప్రదాతా..

మోహన రంగా

ముక్కోటి నాడు మోక్షద్వారం నుంచి శ్రీ రంగనాథుని దర్శించుకోవ దానికి తల్పగిరి క్షేత్రానికి భక్తులు పోటెత్తారు. వణికించే చలిని సైతం లెక్కచేయ కుండా ఉత్తర ద్వార దర్శనం కోసం వేకువజాము నుంచే బారులుతీరారు. వైకుంఠ ద్వారంలో శ్రీవారు దర్శనమివ్వగానే గోవింద నామ స్మరణతో స్తుతించారు. మా కష్టాలు ఈడేర్చి మమ్మేలు స్వామీ..! అంటూ శ్రీమన్నారాయణుడిని వేడుకున్నారు.

- భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి
- ఉత్తర ద్వారంలో శ్రీహరి దర్శనం
- కిటకిటలాడిన ఆలయాలు

వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని శుక్రవారం జిల్లావాసులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వైష్ణవాలయాల్లో ఉత్సవాలు వైభవంగా జరిగాయి. నెల్లూరులోని తల్పగిరి రంగనాథ స్వామి, మూలాపేట వేణుగోపాల స్వామి, పెనుశిల లక్ష్మీనృసింహ స్వామి, వేదగిరి లక్ష్మీనరసింహ స్వామి క్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. బుచ్చి కోదండరామస్వామి ఆలయం, ఆత్మకూ రు అళఘునాథస్వామి ఆలయం, కావలి వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. తల్పగిరి రంగనాథస్వామిని రాష్ట్ర దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామ నారాయణరెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఉదయం నుంచి ఆకాశం మేఘావృతం కావడం, ముక్కోటికి భక్తులను కరుణిస్తూ వరుణదేవుడు చిరుజల్లులు కురిపించడంతో ఆహ్లాదకర వాతావరణంలో భక్తులు దేవదేవుని దర్శించుకున్నారు. పలుచోట్ల వివిధ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

- నెల్లూరు (సాంస్కృతికం, ఆంధ్రజ్యోతి)



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్

'గణతంత్ర'ం ఘనంగా నిర్వహించాలి

- అందుకు పటిష్ట ఏర్పాట్లు చేయండి
- అధికారులకు కలెక్టర్ ఆనంద్ ఆదేశం

నెల్లూరు (కలెక్టరేట్) జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : 76వ గణతంత్ర దినోత్సవాన్ని వేడుకగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ కవాతు మైదానం పరిసరాలను పరిశుభ్రంగా పరిశుభ్రంగా ఉంచడంతో పాటు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తెలిపే శకటాలను అందంగా, విజ్ఞానదాయకంగా తయారు చేసి ప్రదర్శించాలన్నారు. పోలీస్, సాయుధ దళాలు, ఎన్‌సీసీ సంయుక్తంగా కృషి చేసి కవాతు ప్రదర్శనలు ఇవ్వాలని ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకునేవిధంగా నిర్వహించేందుకు విద్యార్థులకు తగిన తర్ఫీదు ఇవ్వాలన్నారు. ఉద్యోగులకు అందించే మెరిట్ సర్టిఫికెట్లకు తగు ప్రతిపా దనలను నిర్ణీత సమయంలోగా పంపాలని ఆదేశిం చారు. ఈ సమావేశంలో కార్పొరేషన్ కమిషనర్ సూర్యతేజ, డీఆర్‌ఓ ఉదయ భాస్కర్‌రావు, ఆర్డీవో అనూష, డీఈవో ఆర్.బాలాజీ రావు, జిల్లా వ్యవసాయాధికారి సత్యవాణి, డీఆర్‌డీఏ, హౌసింగ్, ఏపీఎంఐపీ పీడీలు నాగ రాజకుమారి, వేణుగోపాల్, శ్రీనివాసులు, డీటీసీ చందర్, డీపీవో శ్రీధర్‌రెడ్డి, డీసీఓ గురప్ప, ఇరిగేషన్, ఆర్అండ్‌బీ, ఆర్‌డబ్ల్యూఎస్, ఎస్ఈలు దేశ్‌నాయక్, గంగాధర్, వరప్రసాద్, జిల్లా ఉద్యాన అధికారి సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సిటీ బస్సులు నడుపుతారా!?

అయితే, రండి.. అనుమతులిస్తాం

ఔత్సాహికులకు కలెక్టర్ పిలుపు

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు నగర పరిధిలో ప్రైవేటు సిటీ బస్సులు నడిపేందుకు ఆసక్తిత ఉన్నవారు ముందుకు వస్తే వెంటనే అనుమతులు ఇస్తామని కలెక్టర్ ఓ ఆనంద్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జరిగిన ప్రాంతీయ రవాణా అథారిటీ సమావేశంలో నగర పరిధిలో నడిపేందుకు 30 సిటీ బస్సులకు పర్మిట్లు జారీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంతోపాటు రూరల్ పరిధిలో ఇప్పటికే అనుమతి ఉన్న 7 రూట్లలో, నూతనంగా అనుమతి కోరిన మరో 7 రూట్లలో ప్రైవేటు బస్సులు తిప్పుకునేందుకు వచ్చిన దరఖాస్తులను జిల్లా కమిటీ ఆమోదిస్తూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని అధికారులకు సూచించారు. ఆర్టీసీ కూడా ప్రైవేటుతో పోటీ పడి నగర సర్వీసులు నడపాలని సూచించారు. ప్రభుత్వ, ప్రైవేటు విభాగాలు అంతిమంగా ప్రజలకు సేవ చేసేందుకు పోటీ పడాలని కోరారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ చందర్, ఆర్టీవో సిరి చందన, జిల్లా ప్రజా రవాణా అధికారి మరళీబాబు, ఎంవీఐ బాల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'జల్ జీవన్' పునఃప్రారంభం

- పల్లెల్లో ప్రతి ఇంటికీ కొళాయి కనెక్షన్ లక్ష్యం
- సోమశిల, కండలేరు, రాళ్లపాడు జలాశయాల ద్వారా నీటి కేటాయింపులు
- కొన్ని పనుల రద్దు.. కొత్తవాటికి ప్రతిపాదనలు




సోమశిల జలాశయం

నెల్లూరు (జడ్పీ), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా గ్రామాల్లో ప్రతి ఇంటికి మంచినీరు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన జల్‌జీవన్ పథకం పనులను కూటమి ప్రభుత్వం పునఃప్రారంభిస్తోంది. గత వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి గురైన ఈ పథకాన్ని సంపూర్ణంగా అమలు చేస్తూ సోమశిల, కండలేరు జలాశయాల్లోని నీటిని గ్రామీణ ప్రజలందరికీ అందించేలా ప్రణాళికలను అధికారులు రూపొందిస్తున్నారు. 2022లో జల్‌జీవన్ మిషన్ పనులు జిల్లాలో ప్రారంభమయ్యాయి. ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్ ఇవ్వాలన్న లక్ష్యంతో రూ.598 కోట్లతో 3,060 పనులను అప్పట్లో మంజూరు చేశారు. స్థానికంగా ఉన్న వాటర్‌ట్యాంకులు, నీటి పథకాల నుంచి ప్రతి ఇంటికి కొళాయిలు ఏర్పాటు చేసేలా పైపులైన్ల నిర్మాణం, బోర్లు వంటి పనులను కొంతమేర పూర్తి చేశారు. దాదాపుగా రూ.169 కోట్లతో 1,200 పనులను అప్పట్లో అధికార యంత్రాంగం పూర్తి చేసింది. ఆ తర్వాత వైసీపీ హయంలో పథకం గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. అసలు పథకం ఉందో లేదోనన్న అనుమానం గ్రామీణుల్లోనూ నెలకొంది. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జల్‌జీవన్ పథకంపై ప్రత్యేక దృష్టి సారించింది. ప్రతి ఇంటికి సురక్షిత మంచినీరు అందించాలన్న లక్ష్యంతో పథకం పునఃప్రారంభానికి ఆదేశాలు జారీ చేసింది. గ్రామాల్లో తాగునీటి పథకాలు వేసవిలో అడుగంటిపోయి నీటి ఎద్దడి ఏర్పడే పరిస్థితులు ఉన్నందున జిల్లాలో అందుబాటులో ఉన్న జలాశయాల నుంచి తాగునీటి సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. దీంతో ఆర్‌డబ్ల్యూఎస్

- మిగతా 6లో

పండక్కి ఊరెళుతున్నారా..

ఎల్‌హెచ్‌ఎంఎస్‌తో ఇంటికి రక్ష



దొంగలతో జాగ్రత్త!

- విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో దాచాలి
- అప్రమత్తంగా ఉంటే ఆనందంగా సంక్రాంతి

నెల్లూరు(క్రైం), జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతి తెలుగువారి పెద్ద పండుగ. చదువు, వృత్తి, ఉద్యోగం, వ్యాపారాల కోసం ఎక్కడెక్కడి నుంచో పట్టణాలకు వచ్చి నివసించే వారంతా ఈ పండక్కి సొంతూరు వెళుతుంటారు. ముఖ్యమైన పండుగకుతోడు పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో ఎక్కువ మంది స్వస్థలాలకు, చుట్టాల ఇంటికి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఇప్పటికే కొందరు పల్లెలకు పయనమయ్యారు. అయితే ఏటా ప్రజలు పెద్ద పండుగ సందడిలో ఉండగా దొంగలు చేతివాటం చూపిస్తుంటారు. తాళం వేసిన ఇళ్లను దోచేస్తూ వాళ్లు 'పండగ' చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో సంక్రాంతి పండుగకు ఇంటికి తాళం వేసుకొని సొంత ఊర్లకు వెళ్లే ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్‌తో ప్రయోజనం

ఇళ్లకు తాళాలు వేసుకొని సొంతూర్లకు వెళ్లే ప్రజలు పోలీసుశాఖ ఆధ్వర్యంలో రూపొందించిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) సేవలను సద్వినియోగం చేసుకుంటే దొంగతనాలు అరికట్టవచ్చని పోలీసులు చెబుతున్నారు.

- స్మార్ట్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి.
- ఇన్‌స్టాల్ అయ్యాక అందులో మీ పేరు, వివరాలు పొందుపరచాలి.
- మీ ఇంటి వద్ద నుంచే లాగిన్ కావాలి. లాగిన్ అయిన వెంటనే వన్‌టైమ్ పాస్‌వర్డ్ వస్తుంది. దానిని నమోదు చేశాక యూనిక్ ఐడీ వస్తుంది.
- ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత ఎల్‌హెచ్‌ఎంఎస్‌లో నమోదు పూర్తవుతుంది.



ఆన్‌లైన్‌లో ఎల్‌హెచ్‌ఎమ్ఎస్ దరఖాస్తు చేసుకునే ప్రొఫార్మా

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం



దొంగతనాలను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నాము. పోలీసు సిబ్బంది కూడళ్లలో, అపార్ట్‌మెంట్లు, ఇళ్లకు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు. ఆటోలకు మైక్‌లను ఏర్పాటు చేసి జాగ్రత్తలను తెలియజేస్తున్నాము. పండుగలకు సొంతూర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ సేవలను వినియోగించుకోవాలి.

- జీ కృష్ణకాంత్, ఎస్పీ

ఇలా వినియోగించాలి

ఇంటికి తాళాలు వేసి ఊరు వెళ్లే ప్రజలు ముందుగా ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌లోకి వెళ్లి రిక్వెస్ట్ పోలీసు వాచ్‌ను ఎంపిక చేసుకోవాలి. ఏ తేదీన ఏ సమయానికి ఊరు వెళుతున్నారు, తిరిగి ఎప్పుడు తిరిగి వస్తారు అన్న వివరాలు అందులో పొందుపరచాలి. వెంటనే ఆ సమాచారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు చేరుతుంది. అప్పుడు సిబ్బంది ఆ ఇంటికి వైఫైతో పనిచేసే నిఘా కెమెరాలను అమర్చుతారు. ఆ ఇంట్లో ఎలాంటి కదలికలున్నా కమాండ్ కంట్రోల్ రూమ్‌లో సైరన్ మోగుతుంది. వెంటనే సంబంధిత పోలీసు స్టేషన్, రక్షక్, బ్లూకోట్స్ వాహనాలకు సమాచారం వెళ్తుంది. దీంతో పోలీసులు వెంటనే దొంగలు చొరబడ్డ ఇంటికి చేరుకొని వారిని పట్టుకునే అవకాశం ఉంటుంది.

ఇంటర్ కళాశాలలకు

నేటి నుంచి సెలవులు

నెల్లూరు (విద్య), జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలోని అన్ని జూనియర్ కళాశాలలకు శనివారం నుంచి 19వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించినట్లు ఆర్ఐవో డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా పాటించాలని, నిబంధనలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

● కొత్త కాలేజీలకు..

జిల్లాలో నూతనంగా ప్రైవేట్ జూనియర్ కళాశాలలను ఏర్పాటు చేయదలచుకున్న యాజమాన్యాలు ఈ నెల 31వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని మరో ప్రకటనలో ఆర్ఐఓ కోరారు. గతంలో ఫిబ్రవరి 28వ తేదీ వరకు గడువు ఉండగా, దీనిని జనవరి 31వ తేదీకి మార్పు చేసినట్లు తెలిపారు. రెన్యువల్, అదనపు సెక్షన్స్, కోర్సులు, షిఫ్టింగ్, పేరు, మేనేజ్‌మెంట్, కోర్సుల మార్పు, కాలేజి పునఃప్రారంభం వంటి వాటికి ఫిబ్రవరి 28వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

● నామినల్ రోల్స్ సరిచూసుకోండి!

ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు హాజర వుతున్న విద్యార్థుల నామినల్ రోల్స్‌ను కళాశాలల లాగిన్‌లో ఉంచామని, తప్పులేమైనా ఉంటే ఇంటర్‌బోర్డు కార్యాలయంలో సంప్రదించాలని ఆర్ఐఓ తెలిపారు. మీడియం, ద్వితీయ, భాష, విద్యార్థి, తల్లి ఆధార్ మార్పు, జెండర్ మార్పులను తగిన ఆధారాలతో ఆర్ఐఓను సంప్రదించి సరిచేసుకోవచ్చన్నారు. తప్పులు ఏమైనా ఉంటే సరిదిద్దుకునేలా ప్రిన్సిపాళ్లు చర్యలు తీసుకోవాలని తెలిపారు.

కార్పొరేషన్‌లో సంక్రాంతి సంబరం

నెల్లూరు(సిటీ), జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి ముందస్తు వేడుకలను నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ పాల్గొని భోగి మంటను వెలిగించారు. ఉద్యోగులు రంగవల్లులతో కార్యాలయ ప్రాంగణాన్ని తీర్చిదిద్దారు. కోలాటం ఆడుతూ, గొబ్బి పాటలు పాడుతూ, హరిదాసు వేషధారణలో ఆకట్టుకున్నారు. గంగిరెద్దుల నృత్యాలు, డీజేపాటలతో కార్యాల యంలో సందడి నెలకొంది.


భోగి మంట వెలిగిస్తున్న మేయర్ స్రవంతి, కమిషనర్ సూర్యతేజ, అధికారులు

● ఫ్లెక్సీలను తొలగించండి

నగరంలో అనధికారికంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను తొలగించాలని కమిషనర్ సిటీ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. 7వ డివిజన్‌లో శుక్రవారం ఆయన పర్యటించారు. పారిశుధ్య పనులను తనిఖీ చేశారు. రోడ్ల పై అనధికారికంగా ఉన్న ఫ్లెక్సీలన్నిటినీ తీసేయాలని సూచించారు. సిటీ ప్లానింగ్ సెక్రటరీకి, ఫ్లెక్సీలు తొలగించని సచివాలయ అడ్మిన్లకు షోకాజు నోటీసులు జారీ చేశారు. తాగునీటి ట్యాంకుల్లో నీటి నాణ్యతను పరిశీలించారు.

రంగడి ఆలయ పూర్వవైభవానికి కృషి

● దేవదాయ శాఖ మంత్రి ఆనం

నెల్లూరు (సాంస్కృతికం), జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : నెల్లూరులో ఎంతో ప్రాశస్త్యం గల తల్పగిరి రంగనాథస్వామి ఆలయ పూర్వవైభవానికి కృషి చేస్తానని రాష్ట్ర దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. శుక్రవారం ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆయన రంగనాథస్వామిని ఉత్తర ద్వారం నుంచి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. మంత్రికి ఆలయ వర్గాలు సాదర స్వాగతం పలికాయి. పూజల అనంతరం పండితులు వేద ఆశీర్వచనం అందజేశారు. తర్వాత మంత్రి మాట్లాడుతూ రంగనాథస్వామి ఆలయానికి రకరకాల రంగులు వేశారని, వీటిని తొలగించి గతంలో ఉన్న పురాతన రాతికట్టడంగానే ఉండేలా చర్యలు చేపట్టామని చెప్పారు. మంత్రి నారాయణ, ఎంపీలు వేమిరెడ్డి, మాగుంట శ్రీనివాసులురెడ్డితో చర్చించి ఆలయంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. గర్భాలయం లోనూ కొన్ని పనులు చేయించాలని గుర్తించామన్నారు. ముక్కోటి ఏకాదశి నాడు తమ తల్లిపేరుతో కుటుంబ సభ్యులు ఉభయకర్తలుగా ఉత్సవాల్లో పాల్గొనడం మహదానందంగా ఉందని మంత్రి చెప్పారు. కార్యక్రమంలో దేవదాయ శాఖ జిల్లా సహాయ కమిషనర్ జనార్ధన్‌రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





ఎర్రబస్సు... ఆర్టీసీకి ఒకప్పటి ముద్దుపేరు. అప్పట్లో బస్సులూ అలాగే ఉండేవి. కాలానుగుణంగా రంగులు, రూపం మారినా అదే పరుగు, ఆగని ప్రయాణం. రోజూ లక్షలాది మందిని గమ్యం చేర్చే అందరి రథం. పల్లెల నుంచి పట్టణాల వరకు అన్ని ఊళ్లను పలకరించే సాధనం. నిజాం కోడలి ఔదార్యంతో పురుడు పోసుకుని లక్షలాది మంది ఉద్యోగులకు ఉపాధినిస్తూ ప్రజా రవాణాలో మేటిగా పరిఢవిల్లుతున్న ఆరు చక్రాల ఆయిల్ బండి. కాలానుగుణంగా మారుతున్న టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ ఇప్పటికీ ఆర్టీసీ ప్రజల మన్ననలు పొందుతోంది. జిల్లాలో ఆర్టీసీ సేవలు ప్రారంభమై 67 ఏళ్లు పూర్తయిన సందర్భంగా 'ఆంధ్రజ్యోతి' ప్రత్యేక కథనం..

ప్రగతి చక్రం.. ప్రస్థానం

- 1958లో ఏపీఆర్ ఆర్టీసీగా రూపాంతరం
- 1973లో నెల్లూరు డిపో ఏర్పాటు
- అంచెలంచెలుగా ఎదిగి.. ఇప్పుగా పతనావస్థకు!
- పల్లెల్లో కనిపించని ప్రగతి చక్రాలు
- నేడు ఆర్టీసీ వ్యవస్థాపక దినోత్సవం





సందర్భం

నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట) : దేశ స్వాతంత్ర్యానికి పూర్వం 1932లో నిజాం నవాబుల పాలనలో ప్రజా రవాణా బస్సులు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత ప్రభుత్వ ఏలుబడిలో మరింత వృద్ధి చెంది మహావృక్షంగా ఎదిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ యాక్ట్ 1950 ప్రకారం 1958, జనవరి 11వ తేది ఏర్పడింది. అంటే ఆర్టీసీ బస్సులు రాష్ట్రంలో, మన జిల్లాలో అడుగు పెట్టేందుకు బీజం పడిన రోజు అప్పుడన్నమాట. 1972లో నెల్లూరు జిల్లాలో మొదటిగా సుమారు 50 బస్సులను నడిపారు. 1973లో అధికారికంగా నెల్లూరు డిపోను ప్రకటించి ఒంగోలు కేంద్రంగా జిల్లాలో బస్సులను తిప్పేవారు. మొదట్లో దూర ప్రాంతాలకు మాత్రమే బస్సు సర్వీసులు నడిచేవి. 1987లో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు ప్రైవేటు బస్సుల సర్వీసులను జాతీయం చేయడంతో పల్లెలకూ బస్సుల అడుగులు పడ్డాయి. అప్పటి నుంచి ఆర్టీసీ ప్రస్థానం సాగుతూనే ఉంది. 2020లో వైసీపీ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులు, ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేసింది. అయితే కార్మికులు మొదట్లో తాము ప్రభుత్వ ఉద్యోగులం అయ్యామని ఆనంద పడ్డారు. కానీ ఇప్పుడు తమను ఎందుకు ప్రభుత్వ ఉద్యోగులుగా మార్చారని మథనపడిపోతున్నారు.

● 1987లో ప్రైవేటు బస్సుల జాతీయం

1972 నుంచి జిల్లాలో ఆర్టీసీ బస్సులు నడుస్తున్నా అప్పట్లో ప్రైవేటు బస్సుల ఆధిపత్యం అధికంగా ఉండేది. దీంతో ఆర్టీసీ సంస్థ దూర ప్రాంతాలకు మాత్రమే బస్సులను నడిపేది. 1987, ఫిబ్రవరి 19వ తేదీన అప్పటి ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు రాష్ట్రంలోని ప్రైవేటు బస్సుల సంస్థలను జాతీయం చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అదే సంవత్సరం ఏప్రిల్‌లో పూర్తిగా ప్రైవేటు బస్సుల షెడ్యూల్‌ను జాతీయం చేస్తూ మరో నిర్ణయం తీసు కున్నారు. అప్పటి నుంచి ఆర్టీసీ బస్సులు పల్లె ప్రాంతాలకు వెళ్లడం అధికమైంది. అయితే జిల్లాలో అప్పట్లోనూ ఉదయగిరి ప్రాంతానికి చెందిన పెద్దరెడ్డిపల్లి, పామూరు ప్రాంతానికి చెందిన కంచాలదిన్నె ప్రాంతాలకు మాత్రం ప్రైవేటు బస్సులు నడిచేవి.

● 1994లో నెల్లూరు రీజియన్ ప్రారంభం

జిల్లాలో 1972 నుంచి డిపోలు ఆవిర్భావం జరుగుతున్నా అప్పుడు ఒంగోలు కేంద్రంగానే ఆర్టీసీ బస్సుల ఆపరేటింగ్ జరిగేది. 1994లో నెల్లూరు రీజియన్‌ను ఏర్పాటు చేసి రీజియన్‌కు మేనేజర్‌ను నియమించారు. రీజియన్ మొదటి ఆర్ఎంగా 1994, మే 23వ తేదీన ఎంవీ. నాగవేం దర్‌రావు బాధ్యతలు చేపట్టా రు. ఇప్పటివరకు 18 మంది ఆర్ఎంలుగా విధులు నిర్వహించారు. ప్రస్తుతం 19వ జిల్లా ప్రజారవాణా అధికారిగా ఎం మురళీ బాబు కొనసాగుతున్నారు.

● ఇప్పటి పరిస్థితులు

2020, జనవరి 1వ తేదీ నుంచి ఆర్టీసీలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా ప్రకటించారు. జిల్లాల విభజన తర్వాత నెల్లూరు రీజియన్‌కు ఏడు డిపోలు మిగిలాయి. గూడూరు, సూళ్ళూరుపేట, వాకాడు, వెంకటగిరి డిపోలు తిరుపతి జిల్లాకు కేటాయించగా, కందుకూరు డిపోను నెల్లూరుకు కేటాయించారు. రీజియన్‌లో ప్రస్తుతం 2500 మందికిపైగా కార్మికులు, 630 బస్సులు, 600 సర్వీసులు నడుస్తున్నాయి. రోజుకు 1.5 లక్షల మంది ప్రయాణిస్తుండగా, రూ.80 లక్షల నుంచి రూ.1 కోటి వరకు రాబడి రీజియన్‌కు అందుతోంది.

పల్లెలకు తగ్గిన ఆదరణ

2000 సంవత్సరం ముందు ఆర్టీసీ బస్సులు అంటే పల్లె ప్రాంతాల్లో ప్రజలు ఎంతో ఆదరణ చూపేవారు. పల్లెలకు వెళ్లే బస్సులు వంద శాతం కంటే ఎక్కువ ఆక్యుపెన్సీతో ప్రతి ట్రిప్పు నడిచేవి. అయితే, 2000 సంవత్సరం నుంచి పల్లె ప్రాంతాలకు వెళ్లే ఆర్టీసీ బస్సుల సంఖ్య గణనీయంగా తగ్గుతూ వచ్చింది. ఆటోల సంఖ్య పెరగడం, ప్రైవేటు వాహనాలు రావడంతో ప్రజలు త్వరిత గతిన ప్రయాణం చేందుకు మక్కువ చూపారు. బస్సుల మెయిన్ టెన్స్‌కు కూడా డబ్బులు రావడం లేదని భావించిన అధికారులు బస్సుల ట్రిప్పులను తగ్గించుకుంటూ వచ్చి తర్వాత అనేక పల్లెలకు పూర్తిగా బస్సులను రద్దు చేశారు.

డిపోల ఏర్పాటు ఇలా

డిపో	సంవత్సరం
నెల్లూరు-1	1973
కావలి	1978
ఆత్మకూరు	1983
గూడూరు	1985
నెల్లూరు-2	1987
వెంకటగిరి	1987
రాపూరు	1988
వాకాడు	1994
ఉదయగిరి	1994
సూళ్లూరుపేట	1999

● 2009 నుంచి టిమ్ మిషన్లు

ఆర్టీసీ ఆరంభం నుంచి సాధారణ టికెట్లను చేతితో చించి పంచ్ చేసి కండక్టర్లు ప్రయాణికులకు అందజేసేవారు. మారుతున్న టెక్నాలజీ ఆధారంగా కండక్టర్లకు టిమ్ మిషన్లు అందించాలని కార్మిక యూనియన్లు ఆర్టీసీ యాజమాన్యంను కోరాయి. అప్పటికే కర్ణాటకలో టిమ్ మిషన్లు వినియోగంలో ఉండటంతో అధికారులు, యూనియన్ నాయకులు కమిటీగా వెళ్లి పర్యవేక్షించారు. వారిచ్చిన నివేదిక ప్రకారం 2009 నుంచి నెల్లూరు రీజియన్‌లోని ఆర్టీసీ బస్సుల్లో టిమ్ మిషన్లు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం మరింత టెక్నాలజీ కలిగిన ఎంటీఎస్ మిషన్లు బస్సుల్లో ఉన్నాయి. ఇటీవల ఆర్టీసీ సంస్థ మరో అడుగు ముందుకు వేసి టిమ్ మిషన్ల ద్వారా ఆన్‌లైన్ పేమెంట్లను అందుబాటులోకి తెచ్చింది.

'జల్ జీవన్' పునఃప్రారంభం

(5వ పేజీ తరువాయి)

అధికారులు పథకం పునఃప్రారంభానికి చర్యలు చేపడుతున్నారు. సోమశిల జలాశయం నుంచి 23 మండలాలు, కండలేరు జలాశయం నుంచి 8 మండలాలు, రాళ్లపాడు జలాశయం నుంచి 5 మండలాలకు తాగునీరు సరఫరా చేసేలా ప్రణాళికలు రూపొందించారు. ఇందుకోసం అవసరమైన మంచినీటిని జలాశయాల్లో కేటాయించాలని నివేదికలు తయారు చేసి కలెక్టర్‌కు పంపారు. సోమశిలలో 1.12 టీఎంసీ, కండలేరులో 0.48 టీఎంసీ కేటాయింపునకు దాదాపు ఆమోదముద్ర లభించింది. జలాశయాల నీటిని స్థానికంగా ఉన్న ఓ ప్రాంతానికి తరలించి అక్కడ నుంచి ఆయా మండలాల్లోని గ్రామాలకు ట్యాంకుల ద్వారా ఇళ్లకు సరఫరా చేసేలా చర్యలు చేపడుతున్నారు.

● 1,706 పనుల అప్పగింత

గత ప్రభుత్వంలో పూర్తిగా నిలిపివేసిన పనుల్లో అధిక భాగం రద్దు చేసి వాటిని గ్రిడ్‌కు అప్పగిస్తున్నారు. మొత్తం 3,060 పనుల్లో 1,859 పెండింగ్‌లో ఉండగా వాటిలో 153 పనులు మాత్రమే మరలా ప్రారంభించేందుకు అవకాశం ఉందని అధికారులు లెక్క తేల్చి మిగిలిన 1,706 పనులను గ్రిడ్‌కు అప్పగించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం మార్పు, చేర్పులతో పథకం అమలుకు శ్రీకారం చుట్టడంతో అందుకనుగుణంగా కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

ఓపీలకే పరిమితం

- సుదీర్ఘ సెలవులో గైనకాలజిస్టు
- నిరుపయోగంగా ఆపరేషన్ థియేటర్
- 6నెలలుగా ఒక్క ఆపరేషన్ జరగని వైనం
- ఉలవపాడు ఆస్పత్రిలో ఇదీ దుస్థితి


ఉలవపాడు సామాజిక ఆరోగ్య కేంద్రం


నిరుపయోగంగా ఉన్న పురిటి బిడ్డల వార్మర్ బాక్స్‌లు

ఉలవపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఆరోగ్య కేంద్రంలో గైనిక్, జనరల్ సర్జన్, జనరల్ మెడిసిన్ (ఎండీ), చిన్నపిల్లల వైద్య నిపుణులు, దంత వైద్యులు, ఫిజియోథెరపిస్టు వైద్యులు ఉన్నారు. ఆధునిక సదుపాయాలు ఉన్న ల్యాబ్, డిజిటల్ ఎక్స్‌రే ప్లాంట్, పుట్టిన బిడ్డలకు వెచ్చదం ఇచ్చే వార్మర్ బాక్స్‌లు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఉన్నాయి. ఇన్ని ఉన్నా ఇక్కడ కేవలం ఓపీ సేవలు కింద జ్వరాలు, బీపీ, షుగర్లు సంబంధించిన సేవలు మాత్రమే అందుతున్నాయి. ఆసుపత్రిలో కాన్పులు, సీజేరియన్, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయడం లేదు. మత్తు డాక్టర్, చిన్నపిల్లల వైద్య నిపుణులు ఉన్నా పెద్దగా ప్రయోజనం లేకపోవడంతో ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య తగ్గుముఖం పట్టింది.

దీర్ఘకాలిక సెలవుల్లో వైద్యులు

గతేడాది ఏప్రిల్‌లో వచ్చిన గైనకాలజిస్టు సుస్మిత కొన్ని అనివార్య కారణాలతో 6నెలలకే దీర్ఘకాలిక సెలవుల్లో వెళ్లారు. ఆమె తిరిగి వస్తారనే నమ్మకం లేకపోవడంతో మరో గైనికాలజిస్టుని నియమించాలని ప్రజలు కోరుతున్నారు. అదే బాటలో మాస్టర్ ఆఫ్ డ్రగ్స్ వైద్య నిపుణులు (ఎండీ) డాక్టర్ సౌందర్య 2 నెలలు సెలవులపై వెళ్లారు. అదేవిధంగా ఈ ఏడాది జనవరిలో విధుల్లో చేరిన జనరల్ సర్జన్ వైద్యులు దినేష్ ఉన్నత విద్య కోసం వెళ్లారు. దంతవైద్యులు అస్వాన్ బేగం విధులు నిర్వహిస్తున్నారు.


మధ్యాహ్నం డ్యూటీ డాక్టర్ కోసం ఎదురు చూస్తున్న రోగులు

సెలవులు పెట్టినా పూర్తి జీతం....


విధులకు సెలవులు పెట్టి వెళ్లిన గైనకాలజిస్టు సుస్మిత 6 నెలలు, జనరల్ మెడిసిన్ వైద్యులు సౌందర్య 2నెలలు పూర్తిస్థాయిలో జీతం అందుతున్నాయి. వారు విధులకు రాక.. ఇతర వైద్యులను పోస్టుల్లో చేరనీయక చివరికి.. ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని విమర్శలు ఉన్నాయి.

నిరుపేద గర్భిణులకు అవస్థలే..

ప్రతి గ్రామంలోని నిరుపేద కుటుంబాల్లోని మహిళలకు గర్భం దాల్చితే ఉలవపాడు సీహెచ్‌సీకే వస్తారు. సంబంధిత వైద్యులు లేకపోవడంతో కాన్పుల సమయంలో నర్సులు, వైద్య సిబ్బంది కందుకూరు, ఒంగోలు, కావలి ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. రాత్రివేళ ఎమర్జెన్సీ కాన్పులు, ఇతర అత్యవసర చికిత్స కోసం వస్తే వైద్య సిబ్బంది నిర్మోహమాటంగా 108 పిలుస్తాం ఒంగోలు రిమ్స్‌కు వెళ్లండని డ్యూటీ నర్సులు చేతులు దులుపుకుంటున్నారు.

నేడు వడ్డెర ఓబన్న జయంతి

నెల్లూరు (హరనాధపురం), జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతి వేడుకలను శనివారం ఉదయం 10.30గంటలకు కలెక్టరేట్ తిక్కన భవన్‌లో నిర్వహిస్తున్నామని జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి వెంకట లక్ష్మమ్మ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కలెక్టర్ ఆనంద్ జ్యోతిప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. వడ్డెర కుల ప్రజలు, ప్రజాప్రతి నిధులు పాల్గొనాలని కోరారు.



మాట్లాడుతున్న రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్

● జయప్రదం చేయండి

కలెక్టరేట్‌లో జరిగే ఓబన్న జయంతి సభను జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ వడ్డెర వృత్తిదారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ గుంజి దయాకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని సీఐటీయూ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభు త్వం ఈ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రకటించడం హర్షదాయకమన్నారు. వడ్డెరలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చిన కూట మి ప్రభుత్వం వడ్డెర కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి రూ.1500 కోట్లు కేటాయించాలని కోరారు. ఈ సమావేశంలో సింహ గిరి, ఓసీసీఐ జిల్లా అధ్యక్షుడు చంద్రగిరి రమణయ్య, నాయకులు బెల్లంకొండ బాల వెంకటేశ్వర్లు, తిరుపాలు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

8 గంటల పనివిధానం అమలు చేయాలి

● సీఐటీయూ కేంద్ర కమిటీ సభ్యుడు నరేంద్ర

నెల్లూరు (వైద్యం), జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : కార్మికులకు 8 గంటల పని విధానం తప్పనిసరిగా అమలు చేయాలని సీఐటీయూ కేంద్ర కమిటీ సభ్యుడు నరేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం సాయంత్రం నెల్లూరులోని డాక్టర్ జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో కార్మిక విధానాలపై సదస్సు జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్నాయని విమర్శించారు. సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విపరీతమైన విద్యుత్ చార్జీల భారం మోపుతోందని, వెంటనే ఆ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, రెహనా బేగం, మోహన్‌రావు, పెంచలనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీఐటీయూ కేంద్ర కమిటీ సభ్యుడు నరేంద్ర

విద్యుత్ శాఖలో ముగ్గుల పోటీ

నెల్లూరు (జడ్పీ), జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : సంక్రాంతి పండుగ సందర్భంగా నగరంలోని విద్యుత్ భవన్‌లో శుక్రారం మహిళా ఉద్యోగులకు ముగ్గుల పోటీ నిర్వహించారు. విజేతలకు ఎస్‌ఈ విజయన్ బహుమతులు అందజేశారు. తెలుగు జాతి సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుతూ విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రతి ఏడాది ముగ్గుల పోటీలు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. పోటీలో ఎక్కువ సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొనడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ దివ్య రెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు బాలచంద్ర, శ్రీధర్, పరంధామయ్య, సోమశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రచయితల సంఘం ఆధ్వర్యంలో...

నెల్లూరు (సాంస్కృతికం,ఆంధ్రజ్యోతి) : మాగుంట లేఅవుట్‌లోని ఓ పాఠశాలలో నవ్యాంధ్ర రచయిత్రుల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు జరిగాయి. భోగి మంట వేసి, కృష్ణుడికి ప్రసాదాలు నివేదించి, కోలాటంతో సందడి చేశారు. కవితలు, పద్యాలు వినిపించారు. సంఘం అధ్యక్షురాలు సుభద్రాదేవి, పాతూరి అన్నపూర్ణ, అరుణ, నజ్మ, సుందరి, హర్షవర్ధిని, ప్రసన్నలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

● సాంఘిక సంక్షేమ శాఖ డీడీ శోభారాణి

నెల్లూరు (హరనాధపురం), జనవరి 10 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులు ఇష్టంగా చదవాలని సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కే శోభారాణి సూచించారు. శుక్రవారం నెల్లూరులోని డీకే కళాశాలలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇంటర్ విద్యార్థులకు ప్రేరణ తరగతులు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇష్టంగా విద్యను అభ్యసిస్తే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐవో శ్రీనివాసులు, కళా శాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమణరావు, సైకాలజిస్టు సీహెచ్ రమేష్‌బాబు, వీ నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

16 లోపు సబ్సిడీ రుణాలకు
దరఖాస్తు చేసుకోండి



సంగం: వివరాలు వెల్లడిస్తున్న ఎంపీడీవో షాలెట్

సంగం, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఇతర కార్పొరేషన్లలో ఆర్థికంగా వెనుకబడిన వారు సబ్సిడీ రుణాలకు ఈనెల 16వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం ఆమె స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ మండలానికి 44 రుణాలు మంజూరయ్యాయని,ఆసక్తి కలిగినవారు ఏపీ ఓబీ ఎంఎంఎస్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

●కలిగిరి: అర్హత కలిగిన లబ్ధిదారులు ప్రభుత్వ రాయితీపై అందించే కార్పొరేషన్ రుణాలకు ఈ నెల 16లోపు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీఓ ప్రత్యూష పేర్కొన్నారు. కార్పొషన్‌ల వారీగా బీసీ-30, ఈబీసీ-2, కమ్మ-2, రెడ్డి-3, ఆర్యవైశ్య-1, బ్రాహ్మణ-1, కాపు (చంద్రన్న స్వయం ఉపాధి కింద) -4 వంతున యూనిట్లు మంజూరు అయినట్లు చెప్పారు. అర్హత కలిగిన లబ్ధిదారులు ఆధార్, రేషన్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణపత్రాలు, పుట్టిన తేదీ ధ్రువీకరణపత్రం, పాస్ ఫొటోలు ఉన్న దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు ఎంపీడీఓ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

●బిట్రగుంట: మండలంలోని బీసీ, ఈడబ్ల్యూఎస్, కాపు, కమ్మ బ్రాహ్మణ కులస్థులు కార్పొరేషన్ల రుణాలకు దరఖాస్తు చేసుకోవచ్చని ఎంపీడీవో సుబ్రమణ్యం శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కులధ్రువీకరణ, రేషన్‌కార్డు, ఆధార్, బ్యాంక్ పాస్‌పుస్తకంతో పాటు పాస్‌పోర్టు పొటోలతో ఏపీవో బీఎంఎంఎస్ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

●ఉలవపాడు : బీసీ కార్పొరేషన్, ఇతర కార్పొరేషన్ల (ఎస్సీ ఎస్టీ తప్ప) ద్వారా సబ్సిడీ బ్యాంక్ రుణాలు పొందేందుకు ఈ నెల 16లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో ఎస్.విజయ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వ నమోదు

కలిగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మండల కన్వీనర్ బిజ్జం కృష్ణారెడ్డితో పాటు అయ్యప రెడ్డిపాలెం పొన్నగంటి శ్రీనివాసరావు, క్రాకుటూరు మలినేని శ్రీనివాసులునాయుడు, పోలంపాడు క్లస్టర్ ఇన్‌చార్జ్ కల్లూరి చంద్రమౌళి, కమ్మవారిపాలెం మేదరమెట్ల శ్రీనివాస్‌లు శుక్రవారం రూ.1లక్ష వంతున రుసుం చెల్లించి ఉదయగిరి శాసనసభ్యుడు కాకర్ల సురేష్ సమక్షంలో టీడీపీ జీవితకాల సభ్యత్వం తీసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బీవీ రామారావు, చీమల తాతయ్య, బానం నరసింహనాయుడు, గన్నమనేని శ్రీనివాసులు ఉన్నారు.

కాలనీ అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం

● ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



పబ్లిక్ కొళాయిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని సుందరయ్య నగర్ కాలనీకి నూతనంగా నిర్మించిన తాగునీటి పైప్ లైను, పబ్లిక్ కుళాయిలను శుక్రవారం సాయంత్రం ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రారంభించారు. గత ఎన్నికల సమయంలో కాలనీవాసులు ఇచ్చిన హామీని నెరవేర్చుతున్నట్లు తెలిపారు. కాలనీలో అన్నిమౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానన్నారు. ప్రతిఇంటికి తాగునీటి కుళాయి కనెక్షన్లు ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడారు. అంతకుముందు కాలనీవాసులు ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అనూష, డీఈ గణపతి, టీడీపీ నాయకులు దామా మల్లేశ్వరరావు, అహ్మద్‌బాషా, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధు, షేక్ మున్నా, ఫిరోజ్, రూబీ, సలాం, ముచ్చు శ్రీను, గడ్డం మాలకొండయ్య, చుండూరి శ్రీను పాల్గొన్నారు.

రొటేరియన్ దినేష్‌కు జీవిత పోషక (ప్యాట్రన్) సభ్యత్వం



రెడ్‌క్రాస్ జీవిత పోషక (ప్యాట్రన్) సభ్యత్వం స్వీకరిస్తున్న రొటేరియన్ దినేష్

కావలి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక రోటరీక్లబ్ మాజీ అధ్యక్షులు చెన్నంశెట్టి దినేష్ రూ.25వేలు చెల్లించి రెడ్‌క్రాస్ జీవిత పోషక (ప్యాట్రన్) సభ్యత్వాన్ని శుక్రవారం ఆర్డీవో, రెడ్‌క్రాస్ అధ్యక్షులు సన్నీ వంశీక్రిష్ణ చేతులమీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ రక్తకేంద్రం కన్వీనర్ డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. దినేష్ విద్యార్థిగా ఉన్నపుడు తమిళనాడు రాష్ట్ర కిక్ బాక్సింగ్ ఛాంపియన్‌గా గెలుపొందారని, రోటరీక్లబ్ అధ్యక్షుడిగా ఉన్నపుడు కావలిలో డయాలిసిస్ సెంటర్ ఏర్పాటు చేయాలని ప్రయత్నించారని గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడారు. పట్టణంలో వివిధరంగాల ప్రముఖులు, దాతలను జీవితపోషక సభ్యులుగా చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా రెడ్‌క్రాస్ ప్రతినిధులు ఆర్డీవోను సత్కరించి ముక్కోటి ఏకాదశి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ ప్రతినిధులు రవిప్రకాష్, హరినారపరెడ్డి, కలికి శ్రీహరిరెడ్డి, బీఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

విట్స్ అధ్యాపకుడు షేక్ రిజ్వాన్‌కు డాక్టరేట్



కావలి టౌన్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): విట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఈసీఈ అధ్యాపకుడు షేక్ రిజ్వాన్‌కు చెన్నై ఎస్ఆర్ఎమ్ యూనివర్శిటీ వారు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన రీసెర్చ్ స్కాలర్ రిజ్వాన్ డిజైన్ అండ్ ఇంప్లిమెంటేషన్ ఆఫ్ కాంపాక్ట్ ప్లేనార్ యాంటినాస్ ఫర్ రెటినల్ ప్రాస్థసీస్ అండ్ బోన్ హీలింగ్ అప్లికేషన్స్ అంశంపై చేసిన పరిశోధనకు ఈ డాక్టరేట్‌ను ఇచ్చినట్లు రిజ్వాన్ తెలిపారు. విట్స్ కళాశాల ఛైర్మన్ దొడ్ల విద్యాధర్‌కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ శేషయ్య, హెచ్‌వోడి డాక్టర్ స్రవంతి అధ్యాపకులు రిజ్వాన్‌ను అభినందించారు.

పశువైద్యాధికారి చెన్నకేశవులుకు పదోన్నతి

కందుకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మాచవరం పశువైద్యాధికారి చెన్నకేశవులు పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పదోన్నతి పొందారు. ఆయన్ను తూర్పుగోదావరి జిల్లా చింతూరు పశుసంవర్ధకశాఖ ఏడీగా నియమిస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా చెన్నకేశవులును పశువైద్యాధికారులు, సిబ్బంది అభినందించారు.

కాపు జేఏసీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా సాయిచంద్

కందుకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): కాపు జేఏసీ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడిగా సాకిరి సాయిచంద్‌నాయుడును నియమించారు. తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన జేఏసీ ఛైర్మన్ అమ్మ శ్రీనివాస్‌నాయుడు సూచనలతో కాపులను సంఘటితం చేసి వారి సంక్షేమం కోసం కృషి చేస్తానని సాయిచంద్‌నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంపునకు ఎన్‌సీసీ విద్యార్థిని ఎంపిక

కందుకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 16న కొండవీడులో ప్రారంభం కానున్న ఆల్ ఇండియా ట్రెక్కింగ్ క్యాంపునకు వివేకా డిగ్రీ కాలేజీ ఎన్‌సీసీ విద్యార్థిని జడ శ్రావ్య ఎంపికైనట్లు విద్యాసంస్థల ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శ్రావ్యను ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు, అధ్యాపకులు అభినందించారు.

ఉత్సాహంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు



భోగిమంట వేసి సంబరాలు జరుపుకుంటున్న విద్యార్థులు

ఆత్మకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మున్సిపాల్టీ పరిధిలోని పలు పాఠశాలల్లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను అంగరంగా వైభవంగా నిర్వహించారు. ప్రగతి ఇంగ్లీషు మీడియం హైస్కూల్, లెర్నింగ్ ట్రీ స్కూల్, ఆంధ్ర ఇంజనీరింగ్ కళాశాల, ఎస్టీ కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు పట్టు పంచెలు, విద్యార్థినులు పట్టు లంగాలు ధరించి అలరించారు. భోగి మంటలు, హరిదాసులు, గొబ్బెమ్మలు, బొమ్మల కొలువు, భోగి పండ్లు వంటివి ఏర్పాటు చేశారు. చిన్నారులు హరిదాసుల వేషాలు, సంక్రాంతి పాటలు, డ్యాన్స్‌లతో అలరించారు. ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు క్రికెట్, కోలాటం తదితర ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల కరస్పాండెంట్‌లు ఎస్ రామ్మోహన్‌రెడ్డి, మేకపాటి శైలజ, డైరెక్టర్ ఎస్ అమరావతి, అంగన్‌వాడీ టీచర్ రమణమ్మ, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● కందుకూరు: స్థానిక బీఆర్ ఆక్స్‌ఫర్డ్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. భోగిమంటలు వేసుకుని సరదాగా నృత్యం చేశారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఛైర్మన్ ఉన్నం భాస్కరరావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, బాలభాస్కర్, బెజవాడ నరేంద్ర పాల్గొన్నారు.



ఆత్మకూరు: పూజలందుకుంటున్న అలఘునాథుడు



ఉదయగిరి: సుద్దబావివీధి సీతారామస్వామి ఆలయంలో పూజలు



సంగంలో ఉత్తర ద్వారంలో దర్శనమిస్తున్న ఆత్మారాముడు

ఉత్తర ద్వార దర్శనం.. సకల పాప హరణం

● వైభవంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు ● స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ● ఆలయాలకు పోటెత్తిన భక్తులు

ఉదయగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): మండలంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని సుద్దబావి, బ్రాహ్మణవీధుల్లో ఉన్న శ్రీసీతారామస్వామి ఆలయాల్లో ఉత్తర ద్వారము ద్వారా స్వామివారిని దర్శించుకునేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఉత్తర ద్వారము ద్వారా స్వామివారిని దర్శించుకుంటే సకల పాపకర్మలు హరించి ఆ దేవదేవుని కరుణా కటాక్షములు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అర్చకులు స్వామివార్లను పూలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

●దుత్తలూరు: మండలంలోని రెడ్లదిన్నె కొండపై ఉన్న శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలు వైభవంగా నిర్వహించారు. అలాగే నర్రవాడ, నందిపాడు, బ్రహ్మేశ్వరం, కొత్తపేట తదితర ప్రాంతాల్లోని ఆలయాలలో ఏకాదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

●ఆత్మకూరు : నియోజకవర్గంలో వైకుంఠ ఏకాదశి పర్వదిన వేడుకలను శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనానికి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. ఆత్మకూరు పట్టణంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం, అలఘనాథస్వామి, కన్యకాపరమేశ్వరి, శివాలయం, పంటవీధిలోని ఆంజనేయస్వామి ఆలయం, హనుమాన్‌జంక్షన్ వద్ద ఉన్న అభయాంజనేయస్వామి ఆలయాల్లో వేకువజాము నుంచే భక్తులు ఉత్తర ద్వార దర్శనానికి బారులు తీరారు. వెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీదేవి భూదేవి సమేత అలఘనాథస్వామి ఆలయాల్లో ఏర్పాటు చేసిన ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● సంగం : వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్నారెడ్డిపాళెంలోని ఆత్మారామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని గరుడ వాహనంపై ఉంచి ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్తర ద్వారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం గ్రామోత్సవం నిర్వహించారు. అదేవిధంగా మక్తాపురం, సిద్దీపురంలోని రామాలయాల్లో వైకుంఠ ఏకాదశి వేడుకలు నిర్వహించారు.

●సీతారామపురం : ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం మండలంలోని ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సీతారామపురం ప్రధాన వీధిలోని వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో శ్రీదేవి భూదేవి సమేత విఠలేశ్వర స్వామిని, పండ్రంగి గ్రామంలోని పాండురంగ విఠలేశ్వరస్వామిని, ప్రాచీన శైవక్షేత్రం సిద్దేశ్వరంలోని ఇష్టకామేశ్వరిదేవిని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

●కలిగిరి: ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని కల్యాణవేంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారు శుక్రవారం ఉత్తరద్వార దర్శనం ద్వారా భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేతంగా గరుడవాహనంపై స్వామివారు ఊరేగుతుండగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

●ఉలవపాడు: స్థానిక వేణుగోపాల స్వామి ఉత్తరద్వార నుంచి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆలయ ఈవో శ్రీనివాస్ స్వామివారిని ప్రత్యేక అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులను దర్శనానికి వదిలారు. తహసీల్దారు లావణ్య స్వామివారిని దర్శించుకొనిపూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

●కొండాపురం: భీమవరప్పాడు రామాలయంలో దేవతా మూర్తుల విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. రాత్రి దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. సాయిపేటలోని ఆంజనేయస్వామి ఆలయంలో వేడుకలు జరిగాయి.

●బిట్రగుంట: కొండబిట్రగుంట బిలకూట క్షేత్రంలోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి గరుడ వాహనంపై ఉత్తర ముఖద్వారం వద్ద భక్తులకు దర్శనమిచ్చారు. అలంకార మండపం నుంచి చేపట్టిన ఆలయ ప్రదక్షిణ అనంతరం ముఖద్వారం వద్ద స్వామివారు, ఉత్తర మండపం వద్ద చిన్న ఉత్సవరులు కొలువుదీరారు. చెంచు లక్ష్మీపురం కోదండరామాయలంలో శ్రీరామచంద్రులు శేష వాహనంపై మహాలక్ష్మీ సమేతంగా మహావిష్ణువు ఉత్తర ముఖ ద్వారం గుండా దర్శనం ఇచ్చారు. ఇబ్రహీంపేట రైల్వే లోకో రామమందిరంలో సీతారాములు గజవాహనంపై మహావిష్ణు, లక్ష్మీదేవి అలంకరణలో పూజలు అందుకున్నారు. ఈ సందర్భంగా కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామిని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, పలువురు టీడీపీ నేతలు దర్శించుకున్నారు. స్థానిక టీడీపీ నేత రావి విజయ్‌కుమార్ యాదవ్, మిత్రబృందం భక్తులకు అన్నదానం చేపట్టారు.

●దగదర్తి (బిట్రగుంట): శ్రీరామాపురం పంచాయతీలోని రామాలయంలో శ్రీరామచంద్రమూర్తి మహావిష్ణువు అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. మొదట సీతారామలక్ష్మణులకు ప్రత్యేక అభిషేక, పూజలుచేసి ప్రత్యేక పుష్పాలంకరణ చేపట్టి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు మెట్టు అమరనాథ్ రెడ్డి, బట్టేపాటి వీరారెడ్డి, స్థానికులు పాల్గొన్నారు.

●కావలి టౌన్: స్థానిక బృందావనం కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయం, పాతూరు విష్ణాలయాల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొని ద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. బృందావనం కాలనీ ఆలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సెట్టింగులు భక్తులను కనువిందు చేసింది. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరామ్ మాల్యాద్రి పర్యవేక్షణలో కార్యక్రమాలు జరగగా కుమార్తె అల్లుడుతో కలిసి ఎమ్మెల్యే కృష్ణారెడ్డి పాల్గొని ఉత్తరద్వార దర్శనం చేసుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విష్ణాలయంలో కూడా ఎమ్మెల్యే పాల్గొని పూజలు నిర్వహించారు.

●జలదంకి: స్థానిక చెన్నకేశవ ఆలయం, బ్రాహ్మణక్రాక వేణుగోపాలస్వామి ఆలయాల్లో తెల్లవారుజామున భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. వేదపండితులు ప్రత్యేక పూజలు చేశారు. రాత్రి గ్రామోత్సవం నిర్వహించారు.

●కందుకూరు: పట్టణంతో పాటు పరిసర గ్రామాలలోను ముక్కోటి సందర్భంగా దేవాలయాలు భక్తులతో కళకళలాడాయి. ముక్కోటి సందర్భంగా దేవతామూర్తుల ద్వారదర్శనం కోసం వేకువజామునుంచే ప్రజలు తలంటుస్నానాలు చేసి నూతన వస్త్రధారణతో బారులుతీరటంతో కోలాహలం నెలకొంది.

పట్టణంలోని స్కంధపురి జనార్దన స్వామి ఆలయంలోని తూర్పురాజగోపుర ద్వార దర్శనం ద్వారా భక్తులు స్వామిని దర్శించుకున్నారు. జనాలు బారులు తీరటంతో క్యూలైన్లు ఏర్పాటు చేశారు. అలాగే రెవెన్యూకాలనీ కోదండరామాలయం, పెద్దబజారు కోదండరామాలయం, పామూరు రోడ్డులోని రామాలయం, ముదిరాజ్‌పాలెం రామాలయంలలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముదిరాజ్‌పాలెంలోని విష్ణుమూర్తి ఉత్సవ విగ్రహాన్ని పుష్పాలంకరణ చేసి సాయంత్రం గ్రామోత్సవం నిర్వహించారు.

●లింగసముద్రం: పెదపవని, చినపవని, లింగసముద్రం, మొగిలిచెర్ల, వీఆర్ కోట గ్రామాల్లోని ఆలయాల్లో భక్తులు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెదపవని వేణుగోపాలస్వామి, లింగసముద్రం ప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయాలు, ఆర్యవైశ్య బజారులోని కోదండరామస్వామి ఆలయంలో భక్తులు పూజలు నిర్వహించారు.



కందుకూరు: స్కంధపురి జనార్దనస్వామి ఆలయంలో బారులుతీరిన భక్తులు



కావలి టౌన్: బృందావనం కాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తదితరులు



జలదంకి: పురవీదుల్లో ఊరేగుతున్న చెన్నకేశవుడు

పేదలకు ఇళ్లస్థలాలు మంజూరు చేయండి

కందుకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పేదలకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బూసి సురేష్‌బాబు డిమాండ్ చేశారు. ఈ విషయంపై శుక్రవారం తహసీల్దారు కార్యాలయంలో డీటీని కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పోకూరి మాలకొండయ్య, ఆనంద్‌మోహన్, నత్తా రామారావు, ఉప్పుటూరి మాధవరావు, బొల్లోజుల బాల బ్రహ్మాచారి పాల్గొన్నారు.

కుట్టు మిషన్ల పంపిణీ

కావలి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): శ్రీసాయి చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో షైనేని రవికుమార్ శుక్రవారం కావలిలోని గోవిందమ్మ, చామంతిలకు కుట్టు మిషన్లు అందజేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బ్యాంక్ ఆప్ ఇండియా సీనియర్ బ్రాంచ్ మేనేజరు నాగరాజుసింగ్, రాంసెంటర్ డైరెక్టర్ కూనం తాతిరెడ్డి, ట్రస్ట్ ప్రతినిధులు అళహరి పద్మావతి, కరిష్మా, రావూరి వెంకట్రావు, బీసీ భవన్ అధ్యక్షుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

దాతల ఔధార్యం

కందుకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక కోవూరు రోడ్డులోని స్వర్ణ స్వయం కృషి దివ్యాంగుల పాఠశాల చిన్నారులకు శుక్రవారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు శుక్రవారం ఐదు మంచాలు అందజేశారు. ఎన్ఆర్ఐ ఇన్నమూరి కన్యకా చైతన్య సౌజన్యంతో ఇన్నమూరి నాగాంబికా ప్రసాదు వీటిని పాఠశాలలో ఉపాధ్యాయులకు అందజేశారు. కార్యక్రమంలో రవ్వా శ్రీనివాసులు పాల్గొన్నారు.

యాచకులకు ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

కందుకూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): ముక్కోటి పర్వదినం సందర్భంగా 1973-34 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థి మిత్రబృందంతో కలిసి పట్టణంలోని యాచకులకు ప్లేట్లు, గ్లాసులు పంపిణీతో పాటు అల్పాహారం అందజేశారు. స్థానిక జనార్దన స్వామి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో విశ్రాంత ఆర్అండ్‌బీ ఈఎస్‌సీ శ్రీరామ రామమూర్తి, పీఆర్ విశ్రాంత డీఈఈ మంచిరాజు మురళి, సందాని బాషా, ముచ్చెలి ఉమామహేశ్వరరావు, ఆర్. బ్రహ్మానందం, ఆకిలి ఉమ పాల్గొన్నారు.

కోడి పందేలు నిర్వహిస్తే క్రిమినల్ కేసులు



అధికారులతో సమీక్షిస్తున్న తహసీల్దారు లక్ష్మీ నారాయణ

అల్లూరు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): సంక్రాంతిని పురస్కరించుకొని మండలంలో ఎవరైనా కోడి పందేలు, బెట్టింగులు నిర్వహిస్తే అలాంటి వారిపై క్రిమినల్ కేసులు తప్పవని తహసీల్దారు లక్ష్మీనారాయణ తెలిపారు. శుక్రవారం స్థానిక కార్యాలయంల మండల ఎంపీడీఓ, పోలీసులు, పశువైద్యశాఖ అధికారులతో సమావేశమై మాట్లాడారు. కలెక్టరు ఆదేశాల మేరకు మండలానికి ఒక కమిటీ వేశారని వీరు ఎక్కడ పందేలు, బెట్టింగులు నిర్వహించినా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. జంతుహింస చేయరాదన్నారు. అందులో భాగంగా పంచాయతీ సెక్రటరీ, వీఆర్వో, పశువైద్య శాఖ అధికారి, కానిస్టేబుళ్లను కమిటీలో సభ్యులుగా ఉంటారని చెప్పారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రజనీకాంత్, డిప్యూటీ తహసీల్దారు ప్రవీణ్‌కుమార్, ఏఎస్ఐ వెంకటేశశ్వర్లు, ఈవోపీఆర్డీ పెంచల వీరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు



ముగ్గులు వేస్తున్న విద్యార్థినులు

ఉదయగిరి, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): స్థానిక రాజ మోహన్‌రెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వివేకానంద జయంతోత్సవాలను పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్ నారాయణస్వామి తెలిపారు. పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేస్తామన్నారు. అనంతరం వివేకానంద జీవిత విశేషాలను విద్యార్థులకు వివరించారు. అలాగే అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థినులు పోటాపోటీగా రంగవల్లికలు వేసి గొబ్బెమ్మలు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరసింహులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

బెల్టు దుకాణంపై ఎక్సైజ్ అధికారుల దాడి

● 11మద్యం సీసాలు స్వాధీనం

కావలి రూరల్, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): నెల్లూరు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్, కావలి ఎక్సైజ్ పోలీసులు శుక్రవారం చలంచర్లలో అక్రమంగా మద్యం అమ్మకాలు సాగిస్తున్న బెల్టు దుకాణంపై దాడులు నిర్వహించారు. అమ్మకాలు చేస్తున్న వేమూరు మాల్యాద్రిని అదుపులోకి తీసుకుని అతని వద్ద నుండి 11మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాసులు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ఉలవపాడు, జనవరి 10 (ఆంధ్రజ్యోతి): విద్యుత్ సబ్‌స్టేషన్ల మరమ్మతులు, విద్యుత్ లైన్ వెంబడి ప్రమాదకర చెట్లను తొలగించేందుకు శనివారం పలు విద్యుత్ సబ్‌స్టేషన్ల్ పరిధిలో విద్యుత్ సరఫరా నిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో మండల ఏఈ శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉలవపాడు, భీమవరం, చాకిచర్ల, రామాయపట్నం, అలగాయపాలెం, కరేడు గ్రామాల్లో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కరెంటు సరఫరా ఉండదని ఈ విషయాన్ని వినియోగదారులు గమనించాలని కోరారు.

రెవెన్యూ సదస్సు అర్జీలను పరిష్కరిస్తాం

● సయ్యద్ ఇక్బాల్, తహసీల్దారు, కందుకూరు



కందుకూరు, జనవరి 9 (ఆంధ్రజ్యోతి): రెన్యూ సదస్సుకు వచ్చిన అర్జీలను పరిశీలించి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తగు చర్యలు తీసు కుంటామని తహసీల్దారు సయ్యద్ ఇక్బాల్ తెలిపారు.

? ఫాదర్‌బంగ్లా స్థలాన్ని పరిశీలించారా.

! బుధవారం ఉదయం 9గంటలకే ఉన్నతాధికారులను పరిశీలించి మధ్యాహ్నంలోగా నివేదికలు పంపా లని సబ్ కలెక్టరు నుంచి ఆదేశాలు అందాయి. ఈ ప్రాంతానికి వెళ్లి పరిశీలన చేయటంతో పాటు అవకాశం రికార్డును అధ్యయనం చేసి ప్రాథమిక నివేదికను సబ్ కలెక్టరుకు అందజేశాం.

? స్థలంలో ఏ సమస్యలు గుర్తించారు.

! ఆ స్థలంలో స్కూల్ నడిచిన భవనాలన్నీ సీజ్‌చేసి ఉన్నాయి. ప్రధాన బంగ్లాలో మాత్రం ఓ కుటుంబం నివసిస్తున్నట్లు గుర్తించాం. వారితో మాట్లాడగా ఈ భవనం మాదే అన్నట్లు మాట్లాడారు. ఆమేరకు రాసి ఇవ్వమని అడగటంతో వారు అందుకు ముందుకు రాలేదు. మాకేమీ సంబంధం లేదు ఎవరిదో అయితే మేము ఉంటున్నాం అన్నట్లు మాట్లాడారు.

? అక్రమంగా నివాసం ఉంటే చర్యలు తీసుకోరా.

! సమగ్ర పరిశీలన అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటాం.

? రెవెన్యూ సదస్సుల అర్జీల పరిస్థితి ఏమిటి

! రెవెన్యూ సదస్సులో వస్తున్న అర్జీలలో అధికశాతం గతంలో వివిధ సందర్భాల్లో వచ్చినవే. ఈ సమస్యలపైనే మళ్లీ ఇస్తున్నారు. వీటిని క్రోడీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.